మాగజైన్ గతి వారంలోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-3-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 55 పేజీలు: 12 వెల: 6.50

## దేశంలో చమురు కొరత లేదు: కేంద్రం
9లో

## ప్రయాణికుడి ఫిర్యాదుతో ఐఆర్‌సిటిసికి 10లక్షల జరిమానా

తెల్లవారకుండానే..

# తెల్లారిన బతుకులు



గురువారం తెల్లవారుజామున మార్కాపురం వద్ద న ప్రమాదానికి గురై దగ్ధమవుతున్న ప్రైవేట్ బస్సు, టిప్పర్

## మార్కాపురం వద్ద ఘోర ప్రమాదం
## టిప్పర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

**మార్కాపురం, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి :**మార్కాపురం జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గురువారం తెల్లవారుఝామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొని చెల రేగిన మంటల్లో 14మంది సజీవ దహనం కాగా, 27 మంది తీవ్రంగా గాయ పడ్డారు. వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల నుండి వింజ మూరుకు బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారంతెల్లవారు జామున 5.45గంటలకు మార్కాపురం సమీపంలోని పలకల క్వారీల >>2

## చిన్నారి సహా 14 మంది సజీవ దహనం

27 మందికి తీవ్ర గాయాలు

- ఉపాధి కూలీలు శ్రీరామనవమి వేడుకలకు తెలంగాణ నుంచి స్వగ్రామాలకు వెళ్తుండగా దుర్ఘటన
- ఘటన ప్రదేశానికి తక్షణమే వెళ్ల సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించిన మంత్రులు అనిత, రాంప్రసాద్ రెడ్డి
- మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షలు పరిహారం ప్రకటించిన సిఎం చంద్రబాబు



ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రులు అనిత, రాంప్రసాద్ రెడ్డి

ఇక అమరావతికి

# చట్టబద్ధత!

- రేపు ప్రత్యేక అసెంబ్లీలో తీర్మానానికి ఆమోదం
- పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే గ్రీన్‌సిగ్నల్ లభించే అవకాశం
- 96 సివిల్ జడ్జిల కోర్టులు ఏర్పాటు
- గురురాఘవేంద్ర ప్రాజెక్టులో 7 లిఫ్ట్ పథకాలు
- వివిధ సంస్థల భూకేటాయింపులకు కేబినెట్ ఆమోదం



గురువారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిఎం చంద్రబాబు,డిసిఎం పవన్ కల్యాణ్,మంత్రులు అచ్చెన్న, నారాయణ, రవీంద్ర, లోకేష్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంపద సృష్టిస్తూ ఆదాయాన్ని వృద్ధి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.?రాష్ట్ర ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోందని, కేంద్రం నుంచి వచ్చే సాయం అప్పులకు వడ్డీలు కట్టేందుకే సరిపోతోందని ఈ సందర్భంగా మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇంతటి క్లిష్టపరిస్థితుల్లోనూ మెరుగైన సంక్షేమం అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్ని ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నామని చెప్పారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధానిగా అమరావతి చట్టబద్దత సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్నారన్నారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం రాజధానికి అనుకూలంగా తీర్పు ఇస్తే రైతులు వాళ్ల వెళ్లే సమ యంలో పూలు చల్లి వీడ్కోలు పలికారని గుర్తుచేశారు,సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించి అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. అమరావతికి చట్టబద్ధమైన హోదా కల్పించేందుకు ఉద్దేశించిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని కోసం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్5ను సవరించి, కొత్త రాజధానిగా అమరావతిఖి పేరును అధికారికంగా చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28న జరగనున్న ప్రత్యేక శాసనసభ సమావేశంలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమో దం తెలుపనున్నారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై మంత్రివర్గం తీర్మానం చేసింది. ఏపీ పునర్విభజన చట్టం >>2



**టెహ్రాన్, టెల్‌అవీవ్, వాషింగ్టన్, మార్చి 26:** మధ్యప్రాచ్యంలో నాలుగు వారాలుగా కొనసాగుతున్నయుద్ధం ఇప్పటికీ చల్లారేపరిస్థితులు కనిపించడంలేదు. గురువారం కూడా ఇరాన్‌పై ఇజ్రాయెల్, ఇజ్రా యెల్‌పై ఇరాన్ దాడులు కొనసాగాయి. ఇరాన్ మరోసారి గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లపై దాడులకుయత్నించింది. పనిలోపనిగా ఆదేశాల్లోని ఎయిర్‌పోర్టులు, కీలక స్థావరాలపైనా క్షిపణులు, డ్రోన్లతోమోతమోగించింది. ఇదిలా ఉంటే ట్రంప్ ఇప్పటికీ తన వైఖరిలో మార్పు కనిపించడంలేదని, అదే నియంతృత్వ ధోరణిలో కొనసాగుతున్నారని ఇరాన్ ఆరోపించింది. 15 డిమాండ్లతోకూడిన పత్రాన్ని పాకిస్తాన్ ద్వారా ఇరాన్‌కు చేరివేసినప్పటికీ వాటిలో ఏ ఒక్కటీ కూడా ఆమోదయోగ్యంగా లేదని, వాటిని అంగీకరించేపరిస్థితి లేదని ఇరాన్ తెగేసి చెప్పింది. మొత్తం అమెరికా స్థావరాలన్నిం టినీ ఎత్తివేయాలని, భవిష్యత్తులో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులుచేయకూడదని, ప్రస్తుత యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరి హారం చెల్లించాలన్న డిమాండ్‌లు ఆమోదిస్తేనే యుద్ధం ఆగుతుందని ఇరాన్ తెగేసి చెప్పింది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ ఇరాన్‌లోని మరిన్ని నగరాలపై దాడులుచేసింది. ఇరాన్‌కు ఉన్న కీలకమైన ఇంధన వ్యవ స్థలే టార్గెట్‌గా దాడిచేసింది. అదే విధంగా >>2

# ఇజ్రాయెల్ చేతిలో ఇరాన్ నేవీ చీఫ్ హతం

- రష్యానుంచి వస్తున్న చమురు ట్యాంకర్‌పై క్షిపణి దాడి
- అబుదాబిపై ఇరాన్ క్షిపణులతో దాడులు
- ఇద్దరు భారతీయులు మృతి
- ఖర్గ్ ద్వీపంలో మందుపాతరలు అమర్చిన ఇరాన్
- మళ్లీ ముదురుతున్న వార్



## విశాఖ పోర్టుకు ఎల్పీజీ నౌకలు

రాకపోకలు కొనసాగుతున్నాయన్న అధికారులు

**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త :**విశాఖపట్నం పోర్టుకు ఎల్పీజీ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్) రవాణా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయి. దేశీయ, అంతర్జాతీయ పోర్టుల నుంచి ఎల్పీజీ సరుకు తీసుకుని పలువురు నౌకలు విశాఖ చేరుకోనున్నట్లు పోర్టు అధి కారులు వెల్లడించారు. ఈ నెల 27న బీడబ్ల్యూ బిర్చ్ అనే ఎల్పీజీ నౌక 24 వేల మెట్రిక్ టన్నుల (టీఎంఎటి)గ్యాస్‌తో విశాఖపట్నంపోర్టుకు చేరుకోనుంది. ఈ నౌక >>2






## పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపు

మంత్రి పార్థసారథి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపు నకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.ఏపీ సమాచార,పౌర సంబంధాల ప్రచార విభాగంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలవరం నిర్వాసి తులను గత ప్రభుత్వం మోసం చేసిందని వివరించారు.అయితే తమ ప్రభుత్వ నిర్వా సితులకు ఎకరాకు ఇచ్చే పరిహారం రూ.12 లక్షలకు పెంచినట్లు మంత్రి పార్థసారథి తెలి పారు. పోలవరం నిర్వాసితుల పరిహారానికి రూ.565 కోట్లు అవసరమని మంత్రి తెలిపారు. పట్టణాల్లో పీఎన్‌జీల సంఖ్య పెంచేలా చర్యలు చేపట్టామని మంత్రి పార్థసారథి తెలిపారు. పట్టణాల్లో 9 లక్షల పీఎన్‌జీ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. పీఎన్‌జీ తీసుకుంటే ఉచిత గ్యాస్ రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు. రాజధానిలో అగ్నిప్రమాదాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అమరావతిలో అగ్నిప్రమాదాలు ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. అమరా వతిలో 2014లో అరటి తోటలు తగుల బెట్టా రని, ఇటీవల భూగర్భ పైపులు అగ్నికి దగ్ధమ య్యాయని మంత్రి తెలిపారు. అమ రావతి విధ్వంసం కోరే వారే పైపులు >>2

ఉగ్రలింక్‌లు..

# మరొకరి అరెస్టు

ఏడుగురిని కోర్టులో హాజరు పరచనున్న పోలీసులు

**విజయవాడ,మార్చి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఇండి యాను ఇస్లామిక్ రాజ్యంగా మార్చాలనే దురు ద్దేశంతో కార్యకలపాలు సాగించిన దేశద్రోహల మూలాలను విజయవాడ పోలీసు చేధిస్తుంది. ఇప్పటికే ఈ కేసులో మొత్తం 13 మందిని నింది తులుగా చేర్చారు. వీరిలో ఢిల్లీకి చెందిన లక్కీ అహ్మద్, రాజస్థాన్ జోథ్‌పూర్‌కు చెందిన జిషాన్, ముంబయికి చెందిన షేక్ ఫయాజ్ రెహ్మాన్, పూణెకు చెందిన షారూక్ ఖాన్, పశ్చిమ బంగాల్ బంకురాకు చెందిన మిర్ అషిఫ్ అలీ, బిహార్ ఔరంగాబాద్‌కు చెందిన అజ్మనుల్లా ఖాన్, దర్భంగకు చెందిన షాద్మాన్ దిల్‌కష్‌ను ఆయా రాష్ట్రాలకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ట్రా న్సిట్ వారెంట్‌పై వారందర్నీ విజయవాడకు తీసు కొస్తున్నారు. వారందరినీ కోర్టులో హాజరు పరిచే అవకాశముందంటున్నారు.ఇప్పటికే అయిదుగురిని పోలీసులు అరెస్ట్ చేసి,కోర్డు ఆదేశాలతో రిమాం డ్‌కు పంపారు. ఇక ఈ కేసులో తవ్వేకొద్ది భయాందోళనలకు గురిచేసే నిజాలు బయటపడు తున్నాయి. భారతదేశాన్ని ఇస్లామిక్ రాజ్యంగా మార్చడమే లక్ష్యంగా విజయవాడకు చెందిన మహమ్మద్ రహమతుల్లా షరీఫ్‌ను విదేశీ హ్యాండ్లర్లు ప్రేరేపించినట్లు కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దర్యాప్తులో తేల్చింది. విదేశీ హ్యాండర్ల మార్గదర్శకాల మేరకే రహమతుల్లా షరీఫ్ మిర్జా సొహైల్ బేగ్, మహమ్మద్ దానిష్‌లతో కలిసి యువతను జిహాద్ దిశగా సిద్ధం చేసినట్లు సీఐ సెల్ గుర్తించింది. వీరంతా సామాజిక మాధ్య మాల ద్వారా ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు నిర్ధారించింది. పేలుడు పదార్థాలను ఎలా తయారు చేయాలో ఇంటర్నెట్ ద్వారా తెలు సుకొని ఆ దిశగా సిద్ధమవుతున్నట్లు గుర్తించింది. సామాజిక మాధ్యమాల ద్వార ఉగ్రవాద భావ జాలాన్ని వ్యాప్తి చేస్తున్న విజయవాడ, హైద రాబాద్,కర్ణాటక సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందినవారిని అరెస్టు >>2

## పట్టణాల్లో ఇంటింటికీ పైప్డ్ గ్యాస్

నెల రోజుల్లో లక్ష కనెక్షన్లే లక్ష్యం

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**సచివాలయం,మార్చి 26,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సామాన్యుడిపై ఆర్థిక భారం తగ్గించి, సురక్షి తమైన నిరంతర ఇంధన సరఫరాయే ధ్యేయంగా ముఖ్యమంత్రినాయకత్వంలోని కూట మి ప్రభుత్వం నిర్ణయాలు తీసు కుం దని,కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు >>2

ong-5_ong-5.qxd 3/26/2026 11:18 PM Page 1



ప్రకాశం



వార్త
తెలుగు జాతీయ దినపత్రిక

## మార్కాపురం బస్సు ప్రమాదం..
# నాలుగు కుటుంబాల్లో నాలుగు విషాద గాథలు

**కనిగిరి, ప్రభాతవార్త**

మార్కాపురం మండలం రాయవరం సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం కనిగిరి ప్రాంతాన్ని శోకసంద్రంలో ముంచేసింది. ఈ ప్రమాదంలో ఒక్కో కుటుంబానికి ఒక్కో విషాదగాథ మిగిలి, మొత్తం నాలుగు కుటుంబాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అమాయకుల ప్రాణాలను బలి తీసుకున్న ఈ ఘటన ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది.

**కొడుకు ప్రాణాలు కాపాడి తానే మంటల్లో బలి..**



కనిగిరి మండలం మండాదివారిపల్లికి చెందిన ఉప్పు రమాదేవి (45) తన కుమారుడు మనోహర్‌తో కలిసి బస్సులో ప్రయాణిస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మంటలు చెలరేగిన వేళ పరిస్థితి విషమించడంతో తన కుమారుడిని కాపాడాలని నిర్ణయించిన ఆమె, మనోహర్‌ను బస్సు కిటికీ నుంచి బయటకు నెట్టి ప్రాణాలు కాపాడింది. అయితే తాను మాత్రం బయటపడలేక మంటల్లో చిక్కుకుని సజీవదహనమైంది. తల్లి కళ్లెదుటే మంటల్లో కాలిపోతుండటాన్ని చూసిన మనోహర్ తీవ్రంగా విలపించగా, గాయాలతో ప్రస్తుతం ఒంగోలులో చికిత్స పొందుతున్నాడు. మృతురాలికి భర్త ఉప్పు మాల్యాద్రి, కుమారుడు మనోహర్, ఇద్దరు కుమార్తెలు ఉండగా కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

**ఐదు నెలల గర్భవతి సహా అమ్మమ్మ-మనవరాలు మృతి..**



కనిగిరి మండలం చల్లగిరగల గ్రామానికి చెందిన తమ్మిశెట్టి పిచ్చమ్మ (65), ఆమె మనవరాలు రుక్మిణి (22) ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. రుక్మిణి ఐదు నెలల గర్భవతి కావడం ఈ ఘటనను మరింత విషాదంగా మార్చింది. మంటలు వ్యాపించిన వేళ మనవడు తిరుపాలు కిటికీ నుంచి దూకి గాయాలతో బయటపడ్డాడు. అయితే పిచ్చమ్మ, రుక్మిణి మాత్రం బయటపడలేక మంటల్లో చిక్కుకుని సజీవదహనమయ్యారు. గర్భంలోని శిశువుతో కలిసి మూడు ప్రాణాలు ఒక్కసారిగా కరిగిపోవడం స్థానికులను కలచివేసింది. ప్రస్తుతం తిరుపాలు ఒంగోలులో చికిత్స పొందుతున్నాడు. ఈ కుటుంబంలో పిచ్చమ్మ, మనవరాలు రుక్మిణి మృతిచెందగా, తిరుపాలు గాయాలతో చికిత్స పొందుతున్న పరిస్థితి కుటుంబాన్ని తీవ్రదుఃఖంలో ముంచేసింది.

**బస్సు ఎక్కిన 10 నిమిషాల్లోనే సజీవదహనం..**



కనిగిరికి చెందిన బండారు పద్మ ఉపాధి కోసం తెలంగాణలోని ఆర్మూర్ ప్రాంతంలో నివసిస్తోంది. పండుగ సందర్భంగా స్వగ్రామానికి వస్తూ మార్కాపురంలో బస్సు ఎక్కిన కొద్ది నిమిషాల్లోనే ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకున్న ఆమె బయటపడలేక సజీవదహనమైంది. మృతురాలికి భర్త వెంకట్రావు, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న పద్మను కోల్పోవడంతో భర్తతో పాటు ఇద్దరు చిన్నపిల్లలు అనాథలయ్యారు.

**శ్రీరామనవమి పండుగకు వస్తూ.. ప్రాణాలు కోల్పోయిన రామయ్య..**

పునుగోడు గ్రామానికి చెందిన దేవాండ్ల రామయ్య (50) ఉపాధి కోసం తెలంగాణలోని వడ్రంగి ప్రాంతంలో ఉంటూ, ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించేందుకు స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో బస్సు ప్రమాదానికి గురై మంటల్లో చిక్కుకుని బయటపడలేక సజీవదహనమయ్యారు. పండుగ కోసం వస్తూ ప్రాణాలు కోల్పోవడం గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి అండగా ఉన్న రామయ్య మృతి ఆ కుటుంబాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది.

**మంటల్లో తల్లి-కూతుళ్ల ప్రాణ పోరాటం.. గాయాలతో బయటపడ్డ వైనం..**

కనిగిరి మున్సిపాలిటీ పాత కూచిపూడిపల్లికి చెందిన బత్తుల లక్ష్మీకుమారి, ఆమె కుమార్తె మోనిక ఈ ప్రమాదంలో గాయపడ్డారు. మంటలు వ్యాపించిన సమయంలో తల్లి-కూతుళ్లు ఒకరినొకరు కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నాలు హృదయ విదారకంగా మారాయి. ఈ ఘటనలో లక్ష్మీకుమారి తీవ్ర గాయాలపాలయ్యగా, మోనిక స్వల్ప గాయాలతో బయటపడింది. వీరిని ఒంగోలుకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ కుటుంబంలో తల్లి తీవ్రంగా గాయపడటం, కూతురు గాయాలతో బయటపడటం కుటుంబ సభ్యులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఘోర ప్రమాదం నాలుగు కుటుంబాలను దెబ్బతీసి, కనిగిరి ప్రాంతాన్ని శోకసంద్రంలో ముంచేసింది. పండుగ కోసం స్వగ్రామాలకు వస్తున్న అమాయకుల ప్రాణాలుమంటల్లో కలిసిపోవడం ప్రాంతమంతటా విషాదాన్ని నింపింది.

## మార్కాపురం బస్సు ప్రమాదం.. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఉగ్ర

- సహాయక చర్యల్లో ముందుండి బాధితులకు అండ

**కనిగిరి, మార్చి 26, ప్రభాతవార్త**



మార్కాపురం మండలం రాయవరం సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమదంపై కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వెంటనే స్పందించి సహాయక చర్యల్లో ముందుండి బాధితులకు అండగా నిలిచారు. ఘటన సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆలస్యం లేకుండా సమీప ఆసుపత్రులకు తరలించేలా చర్యలు తీసుకున్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా వైదయ సిబ్బందిని అప్రమత్తం చేసి, అవసరమైన చికిత్సలో ఎలాంటి లోటు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న పలువురు మృతి చెందడం బాధాకరమని, ముఖ్యంగా వలస కూలీలుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే కనిగిరి ప్రాంత ప్రజలు ఇందులో ఉండటం మరింత విచారకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ బస్సు ప్రమాద సంఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు చేస్తున్నారని తెలిపారు. బాధితులకు తక్షణ సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రమాదంలో ఉన్న వారి వివరాలను గుర్తించేందుకు కనిగిరి ప్రాంత ప్రజలు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. గాయపడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందేలా పార్టీ నాయకులకు దిశానిర్ధేశం చేశారు. అలాగే ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలకు నివాళులర్పించి, బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని హామీఇచ్చారు. గాయపడిన వారిని, మృతుల కుటుంబాలను క్షేత్ర స్థాయిలో కలుసుకుని పరామర్శించాలని పార్టీ శ్రేణులకు ఆదేశాలు జారీచేశారు. ప్రభుత్వం తరుపున క్షత గాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందజేస్తామని తెలిపారు. ఘటనపై వెంటనే స్పందించి సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
- బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1లక్ష పరిహారం అందజేత
- వైకాపా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

**మార్కాపురం టౌన్, మార్చి 25, ప్రభాతవార్త**





మార్కాపురం వద్ద గురువారం తెల్లవారుఝామున జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వైకాపా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాదం సంఘటన తెలుసుకున్న వెంటనే ఆయన మార్కాపురం చేరుకుని ప్రమాద ఘటనా స్థలాన్ని సందర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శిం చారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. మృతులకు సంతాపం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. కర్నూలులో, మార్కాపురంలో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. ఈ ప్రమాదాల్లో గాయపడి కోలుకోలేని కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయన్నారు. మార్కాపురం వైద్యశాలలో సరియైన సౌకర్యాలు లేకపోవడంతో 20 మందికి పైగా క్షతగాత్రులను ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు. అదే మార్కాపురంలో మెడికల్ కళాశాల ఉంటే ఇటువంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. దూరదృష్టితోనే మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మెడికల్ కళాశాలలను పెద్దఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని పట్టించుకోలేద న్నారు. మార్కాపురం వైద్యశాల లో అన్ని సౌకర్యాలు ఉంటే క్షతగాత్రులను తరలించే పరిస్థితి ఉండేది కాదని ఆయన స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20లక్షల చొప్పున పరిహారం అందజేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. గాయపడిన వారికి కూడా మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు ప్రభుత్వం సహాయమందించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, మైనార్టీ నాయకులు షంషేర్ అలీబేగ్ పాల్గొన్నారు.

## ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కలెక్టర్, ఎంపీ మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లా రాయవరం గ్రామం వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్‌తో, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డితో ఫోన్‌లో మాట్లాడి ప్రమాద ఘటన గురించి చర్చించారు. ప్రమాద ఘటనలో 13 మంది చనిపోవడం చాలా బాధాకరమని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైదయం అందించాలని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ఇటువంటివి పునరావృతం కాకుండా రవాణా శాఖ వారు తగిన చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మార్కాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

- ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీ...
- 14 మంది సజీవ దహనం...27 మందికి తీవ్ర గాయాలు
- తెలంగాణా నుంచి స్వగ్రామాలకు వస్తూ దుర్ఘటన...
- గాఢ నిద్రలోనే అభాగ్యులు మృత్యు ఒడిలోకి...



**మార్కాపురం, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి**



మార్కాపురం జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గురువారం తెల్లవారుఝామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొని చెలరేగిన మంటల్లో 14 మంది సజీవ దహనం కాగా, 27 మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల నుండి వింజమూరుకు బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారం తెల్లవారుఝామున 5.45గంటలకు మార్కాపురం సమీపంలోని పలకల క్వారీల వద్దకు వెళ్ళేసరికి ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను బస్సు ఢీకొట్టింది. ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను తప్పించే ప్రయత్నంలో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కంకర లోడుతో వస్తున్న టిప్పర్ ఆయిల్ ట్యాంక్‌ను బస్సు ముందు భాగం ఢీకొట్టడంతో ట్యాంకర్ పగిలి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. ట్యాంకర్ పగిలిన క్షణాల్లోనే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటంతో కొంత మంది గాయాలతో తప్పించుకోగా 14 మంది సజీవ దహనమయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి ఉపాధి కోసం వలస వెళ్ళిన ప్రకాశం, నెల్లూరు, మార్కాపురం జిల్లాలకు చెందిన ఉపాధి కూలీలు శ్రీరామనవమి వేడుకలకు స్వగ్రామాలకు బయలుదేరారు. జగిత్యాలలో బుధవారం రాత్రి 8గంటల సమయంలో బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారం తెల్లవారుఝామున ప్రమాదానికి గురయ్యింది. మరికొన్ని గంటల్లో గమ్యస్థానాలకు చేరుకోనున్న ఈ ఉపాధి కూలీలను మృత్యువు కబలించింది. తాము ప్రయాణిస్తున్న ట్రావెల్ బస్సులో సుక్షితంగా చేరుకుని శ్రీరామనవమి పండుగను జరుపుకుంటామని ఆనందకేలియాలలో వున్న తమ పాలిటి మృత్యు శకటమని భావించలేకపోయారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాల్సిన శ్రీరామనవమి వేడుకలు ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపాయి. తమవారి కోసం ఎదురుచూసిన కుటుంబ సభ్యులకు వారు తిరిగిరాని లోకాలకు వెళ్ళడాన్ని జీర్ణించుకోలేక అల్లాడి పోతున్నారు. కొద్ది క్షణాల్లో ఇంటికి చేరుకునే అభాగ్యులు గాఢ నిద్రలోనే మృత్యు ఒడిలోకి చేరారు. అభమూ శుభమూ తెలియని 6 నెలల చిన్నారితో పాటు మరో 13 మంది సజీవ దహనం కాగా 27 మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో కొనకనమిట్ల మండలం, పెద్దారికట్ల గ్రామానికి చెందిన అంబటి అనిల్, కనిగిరికి చెందిన బండారు పద్మ, ఉదయగిరి మండలం, దాసరిపల్లెకు చెందిన ముత్తంగా వెంకటేశ్వర్లు, కనిగిరి చెందిన తమ్మిశెట్టి పిచ్చమ్మ, తమ్మిశెట్టి రుక్మిణి, లింగారెడ్డిపల్లెకు చెందిన ఉప్పు రమాదేవి, వెలిగండ్లకు చెందిన పొదిలి మహేంద్ర, పొదిలికి చెందిన ప్రభావతి, కత్తి జయరాములు, ఆత్మకూరు చిన్న, దేవేంద్ర రామయ్య, చైత్ర, జ్యోతిలు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే మృతదేహాలు ఈ ప్రమాదంలో గుర్తు పట్టలేని విధంగా కాలిపోయాయి. క్షతగాత్రులు తెలిపిన వివరాల మేరకు అధికారులు మృతులను గుర్తించినట్లు తెలిపారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ ప్రమాదానికి గురైన మృతుల కుటుంబ సభ్యులకు, క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించారు. మార్కాపురం డిఎస్పీ నాగరాజు నేతృత్వంలో సిఐ సుబ్బారావు, ఎస్సైలు, సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. రాష్ట్ర మంత్రులు అనిత, రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఐజి హరీష్ కుమార్ గుప్తా, కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, వై.పాలెం టిడిపి ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు వైద్యశాలను సందర్శించి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు.



# బాధిత కుటుంబాలను ఆదుకుంటాం..

- బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశాలు...
- ప్రభుత్వం క్షతగాత్రులకు మెరుగైన వైద్యం...
- మంత్రులు వంగలపూడి అనిత, రామ్‌ప్రసాద్‌రెడ్డి

**మార్కాపురం, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి :**





మార్కాపురం జిల్లా, రాయవరం పలకల క్వారీల వద్ద జరిగిన దుర్ఘటనలో సజీవ దహనమైన బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, బస్సు ప్రమాద ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టంచేశారు. గురువారం తెల్లవారుఝామున పలకల క్వారీల వద్ద హరికృష్ణ ట్రావెల్స్ బస్సు ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొన్న ప్రమాదంలో 14 మంది సజీవ దహనం కాగా, 27 మంది గాయాలకు గురై చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమాచారంతో మంత్రులు అనిత, రామ్‌ప్రసాద్‌రెడ్డిలు మార్కాపురానికి చేరుకుని ప్రమాద ఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో పరామర్శించి ప్రమాద ఘటనపై బాధితులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం విలేకరులతో మంత్రి అనిత మాట్లాడుతూ ఈ ప్రమాదం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించడమైందన్నారు. మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రవాణాశాఖా మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బస్సు ప్రమాదాలపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామన్నారు. ఈ ప్రమాదం జరగడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ప్రత్యేక నిఘా పెడతామని, త్వరలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చట్టాలు తీసుకువస్తామన్నారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకోవడం జరుగుతుందన్నారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు పూర్తిగా కోలుకుని ఇంటికి వెళ్ళేవరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో డిఐజి హరీష్ గుప్తా, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, మార్కాపురం, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, వై.పాలెం టిడిపి ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు, రవాణాశాఖ అధికారి

# హృదయ విదారక ఈ దుర్ఘటనలో ఎందరో అభాగ్యులు..

- అగ్నికీలల్లో ఆహాకారాలు...
గాఢనిద్రలోనే కబలించిన మృత్యువు
- కొడుకును బైటికి నెట్టేసి తల్లి సజీవ దహనం...
- భర్తను కాపాడి అగ్నికి ఆహుతైన భార్య
- భార్యను రక్షించి మృత్యు ఒడిలోకి భర్త, కూతురు

**మార్కాపురం, మార్చి 25, ప్రభాతవార్త :**







మరికొన్ని గంటల్లో గమ్యస్థానాలకు చేరుకుంటామని భావించిన ఆ అభాగ్యులు గాఢ నిద్రలోనే మృత్యు ఒడికి చేరారు. శ్రీరామనవమి వేడుకలకు స్వగ్రామానికి వెళ్తూ మార్కాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆహుతైన అభాగ్యుల కుటుంబాల హృదయ విదారక సంఘటన అందరిని కలచివేస్తోంది. అగ్నికి ఆహుతవుతున్నామన్న క్షణాల్లో తనవారిని కాపాడాలనే ఆతృతతో కొందరు, ప్రాణాలతో బయట పడాలని పరుగులు తీసిన కొందరు, తాము సజీవ దహనమైనా, తమ బంధాలు చెదిరిపోకుండా సాక్ష్యాలుగా నిలవాలని మృత్యు ఒడికి చేరుతున్న క్షణాల్లో కూడా ఆ అభాగ్యులు వ్యవహరించిన సంఘటన కుటుంబ సభ్యులనే కాకుండా సంఘటనా తీరును తెలుసుకున్న వారిని కూడా హృదయం కలిచివేస్తుంది. 41 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వారి పాలిట మృత్యు శకటంగా మారింది. ఉపాధి పనులతో సంపాదించుకున్న డబ్బుతో కొత్త బట్టలు కొనుక్కుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని భావించిన ఆ అభాగ్యులు తీరని లోకాలకు చేరి కుటుంబ సభ్యులను దుఃఖసాగరంలో ముంచేశారు. మార్కాపురం బస్టాండులో కనిగిరికి బయలుదేరిన పద్మ 10 నిమిషాల్లోనే జరిగిన దుర్ఘటనలో సజీవ దహనమైంది. ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్రంలోని ఆర్మూకు వెళ్ళింది. పండుగ వేళ మార్కాపురం వచ్చి, తిరిగి మార్కాపురం నుంచి బయలుదేరిన కొద్ది నిమిషాల్లోనే జరిగిన రోడ్డు ప్రమాదంలో అగ్నికి ఆహుతైంది. అప్పుడే నిద్రలో నుండి తేరుకున్న భర్త ప్రమాదం జరిగిందని గమనించిన పద్మ భర్తను నెట్టేసి తాను ఆహుతైంది. మరో వ్యక్తి తన భార్యను ప్రమాదం నుంచి కాపాడి తిరిగి లోపలికి వెళ్ళి సజీవ దహనమయ్యాడు. రుక్మిణి అనే మహిళ కొడుకు తిరుపాలును కాపాడి రుక్మిని మరియు ఆమె అమ్మమ్మ ఇద్దరు అగ్నికి ఆహుతయ్యారు. మంటల్లో కొడుకు చనిపోతాడని భావించిన రుక్మిణి కొడుకు ప్రాణాలు కాపాడి గర్భవతిగా వున్న ఆమె అగ్నికి ఆహుతై కుటుంబ సభ్యులను విచారంలో ముంచేసింది. మరో వ్యక్తి భార్యను కాపాడి తాను, తన కూతురు మాత్రం దుర్ఘటనలో చనిపోయినట్లు తెలిసింది. ఓ వ్యక్తి ప్రమాదంలో కాలు విరిగిపోయినా లెక్కచేయక ఊపిరి బిగబట్టి అద్దాలు పగులగొట్టుకుని ప్రాణాలతో బయట పడ్డాడు. ఓ వ్యక్తి అక్కడ వున్న ఇనుప రాడ్డుతో అద్దాలు పగులగొట్టి పలువురిని కాపాడినట్లు సమాచారం. అయితే తెల్లవారుఝాము కావడంతో గాఢ నిద్రలో వుండటంతో ఎక్కువ ప్రమాదం జరిగింది. మృతుల గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎవరిని ఓదార్చలేని పరిస్థితి. తనవారిని పోగొట్టుకుని గుండెలు పగిలేలా కన్నీరు మున్నీరవుతున్న బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ఏదిఏమైనా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు జరుపుకోవాలని భావించి వచ్చిన ఉపాధి కూలీలకు ఈ ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది.

**సిఐ తెగువ పట్ల పలువురి ప్రశంసలు...**

రాయవరం వద్ద రోడ్డు ప్రమాదం జరిగిందన్న సమాచారంతో హుటాహుటిన వెళ్ళిన మార్కాపురం సిఐ సుబ్బారావు మంటలను సైతం లెక్క చేయక పలువురిని కాపాడిన తీరు పట్ల పలువురు అభినందించారు. మంటలు ఒకవైపు ఎగిసిపడుతున్నా లెక్కచేయకుండా ప్రయాణికులను కాపాడే ప్రయత్నం చేశారు. క్షతగాత్రులను సత్వరమే వైద్యశాలకు తరలించేలా చొరవ చూపారు. ఈ దుర్ఘటనలో సిఐ చొరవ పట్ల సర్వత్రా ప్రశంసలు పొందుతున్నారు. దుర్ఘటన జరిగిన క్షణాల్లోనే అక్కడికి చేరుకోవడం, బాధితులను వైద్యశాలకు తరలించడం చకచకా జరగడం వలన కొంత వరకు మృతుల సంఖ్య తగ్గిందని పలువురు భావిస్తున్నారు.

6_6.qxd 3/26/2026 11:50 PM Page 1



## పన్ను చెల్లించటం బాధ్యతగా గుర్తించాలి - సీఈఓ చిరంజీవి



బల్లికురవ, మార్చి 26, ప్రభాతవార్త
సకాలంలో పన్ను చెల్లించటం ద్వారా గ్రామాల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించగలుగుతారని గ్రానైట్ ఫ్యాక్టరీ నిర్వాహకులకు సీఈఓ చిరంజీవి సూచించారు. గురువారం మండలంలోని ఉప్పుమాగులూరు పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను వసూళ్ల కార్యక్రమాలపై ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. స్థానిక జీపీ గ్రానైట్ ఫ్యాక్టరీ నిర్వాహకులతో రూ.20,000 స్వర్ణ పంచాయతీ పోర్టల్లో జమ చేశారు. అదేవిధంగా మండల పరిధిలో నూరు శాతం పన్ను వసూళ్ల లక్ష్యంగా సిబ్బంది పని చేసే విధంగా శ్రద్ధ చూపాలని ఎంపీడీవో కుసుమకుమారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, ఏవో పాండురంగారావు, సిబ్బంది ఉన్నారు.

## ప్రజలకు తెలియకుండా ప్రజాభిప్రాయ సేకరణ

### - కాలుష్య నియంత్రణ మండలి అధికారుల మజాకానా

### - మధ్య దళారులదే అంతా మాయ





బల్లికురవ, మార్చి 26, ప్రభాతవార్త
నూతన గ్రానైట్ గనుల ఏర్పాటు, విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం పర్యావరణ అనుమతుల కోసం చట్టబద్ధమైన ప్రక్రియ.. కాలుష్య నియంత్రణ మండలి ఒంగోలు ప్రాంతీయ కార్యాలయం పరిధిలో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సేకరణకు ముందుగానే సమీప బఫర్ జోన్ పరిధిలోని గ్రామాల ప్రజలందరికి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం గురించి తెలిసే విధంగా మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తారు. ఈ బఫర్ జోన్ పరిధిలో మండల కేంద్రమైన బల్లికురవ, కొండయపాలెం, చెన్నుపల్లి, కొనిదేన, ఉప్పు మాగులూరు, వేమవరం,కొప్పెరపాలెం, మల్లాయ పాలెం గ్రామాలు ఉన్నాయి. మండలంలోని కొనిదెన రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 999..3డి, 3బి, 9963 బి పరిధిలో 5.466 హెక్టార్లలో గ్రావెల్, సాధారణ మట్టి, రోడ్డు మెటల్, 47,999 క్యూబిక్ మీటర్లు, కలర్ గ్రానైట్ 11, 999 క్యూబిక్ మీటర్లు వెలికి తీసేందుకు, డీఎం గ్రానైట్ క్వారీ ఆధ్వర్యంలో గురువారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మల్లాయపాలెం, వేమవరం గ్రామాలకు చెందిన వ్యాపారస్తులకు, దళారులకు, తప్ప ఈ కార్యక్రమం ఏర్పాటు గురించి పత్రికల వారికి సైతం సమాచారం ఇవ్వలేదంటే కాలుష్య నియంత్రణ మండలి అధికారులను, స్థానిక అధికారులను, నియంత్రించడంలో మధ్య దళారుల ప్రమేయం ఎంతగా పని చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గతంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాల్లో అది చేస్తాం, ఇది చూస్తాం అన్న యాజమాన్యాల హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదు. నిబంధన పాటిస్తున్న గ్రానైట్ గనులను వేళ్ళ మీద లెక్క పెట్టవచ్చు. తమ వెంట సామాజిక కార్యకర్తలను తెచ్చుకోవడం, వారితో ఉపన్యాసాలు ఇప్పించుకోవడం, తాము ముందుగానే ఎంచుకున్న వారితో మాట్లాడించడం, ఇది ప్రతిసారి జరిగే తంతు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో గనుల నిర్వాహకులు ఎప్పుడు కనీస నిబంధనలు పాటించరు. స్థానికులకు ఉపాధి కల్పించడంలోనూ అదే తీరు. సగానికి పైగా పరాయి రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులే పని చేస్తుంటారు. ప్రాధాన్యత క్రమమైన విధులలో ఆయా గ్రానైట్ క్వారీల మేనేజర్ల బంధు ప్రీతి సింహ భాగంలో ఉంటుంది. ఈ కారణంగా పొరుగు ప్రాంతాల నుండి వచ్చిన వారు తమ వారిని నియమించుకుంటారు. ఒక దినపత్రికలో ప్రకటన ఇచ్చి చేతులు దులుపుకుంటారు. ఈ మొక్కుబడి కార్యక్రమానికి అధికారులు హాజరవుతూ తమ వంతు చేయూతనిస్తుంటారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో అద్దంకి ఆర్డీవో జాన్సన్ ,తహసీల్దార్ రవినాయక్, పర్యావరణశాఖ అధికారులు,గ్రానైట్ ఫ్యాక్టరీలవ్యాపారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## మంత్రి గొట్టిపాటి చొరవతో దేవాలయాలకు మహర్ధశ

### - గృహ వినియోగదారులకు ఊరట

### - ఒక కిలోమీటర్ వరకు ఉచితంగా విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

### - మండలంలోని 7 దేవాలయాలకు 11.20 లక్షలతో విద్యుత్ సౌకర్యం



బల్లికురవ, మార్చి 26, ప్రభాతవార్త
రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో మండలంలోని దేవాలయాలకు మహర్ధశ పట్టింది. విద్యుత్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియలో సామాన్యులకు భారీ ఊరట లభించింది. గృహ, వాణిజ్య, పరిశ్రమల, అవసరాల కోసం కొత్తగా విద్యుత్ కనెక్షన్ తీసుకునే వినియోగదారులు, ఒక కిలో మీటర్ దూరం వరకు నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు కోసం ఎటువంటి డిపాజిట్ చెల్లించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇందుకు అయ్యే భారీ వ్యయాన్ని వినియోగదారులే భరించాల్సి వచ్చేది, కానీ ఇప్పుడు మంత్రి చొరవతో కేవలం లోడ్‌కు సంబంధించిన నామమాత్రపు డిపాజిట్లు చెల్లిస్తే సరిపోతుంది.

**మండలంలో లబ్ది పొందిన ఆధ్యాత్మిక క్షేత్రాలు :**
ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి ప్రత్యేక శ్రద్దతో మండలంలోని 7 ప్రముఖ దేవాలయాలకు సుమారు రూ.11.20 లక్షల వ్యయంతో నూతన విద్యుత్ సౌకర్యం కల్పించారు. గంగపాలెంలోని అంకమ్మతల్లి దేవాలయానికి రూ.1.20లక్షల వ్యయంతో ఒక ట్రాన్స్‌ఫార్మర్,50 మీటర్ల కొత్త లైన్ ఏర్పాటు చేయబడింది.ఉప్పు మాగులూరులోని రామలింగేశ్వర స్వామి దేవాలయానికి రూ.2.50 లక్షల వ్యయంతో ఒక ట్రాన్స్‌ఫార్మర్,850 మీటర్ల కొత్తలైన్ ఏర్పాటు చేయబడింది. చెన్నుపల్లిలోని శివాలయానికి రూ.1.20 లక్షల వ్యయంతో ఒక ట్రాన్స్‌ఫార్మర్, 50 మీటర్ల కొత్త లైన్ ఏర్పాటు చేయబడింది.నూరేపల్లిలోని అంకమ్మ తల్లి దేవాలయానికి రూ.1.30లక్షల వ్యయంతో ఒక ట్రాన్స్‌ఫార్మర్, 120 మీటర్ల కొత్త లైన్ ఏర్పాటు చేయబడింది.సోమవరపాడులోని నిదానంపాటి అమ్మవారి దేవాలయానికి రూ.1.80 లక్షల వ్యయంతో 900 మీటర్ల మేర కొత్త లైన్ ఏర్పాటు చేయబడింది.నక్కబొక్కలపాడులోని గంగమ్మతల్లి దేవాలయానికి రూ.1.50 లక్షల వ్యయంతో ఒక ట్రాన్స్‌ఫార్మర్, 300 మీటర్ల కొత్త లైన్ ఏర్పాటు చేయబడింది. కొప్పెరపాలెంలోని వెంకటేశ్వస్వామి దేవాలయానికి రూ.1.70 లక్షల వ్యయంతో 800 మీటర్ల కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది.

**సామాన్యులకు అండగా ప్రభుత్వం :**
మంత్రి నిర్ణయం ముఖ్యంగా చిన్న, మధ్య తరగతి ప్రజలకు, నూతన పరిశ్రమలు స్థాపించే యువతకు గొప్ప వరమని స్థానికులు కొనియాడుతున్నారు. కిలో మీటర్ పరిధిలో విద్యుత్ మౌలిక సదుపాయాల ఖర్చును ప్రభుత్వమే భరిస్తుండడంతో మారుమూల ప్రాంతాలకు సైతం విద్యుత్ వెలుగులు అందుతున్నాయి. ప్రజోపయోగ నిర్ణయాలు తీసుకుంటూ విద్యుత్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు మండల ప్రజానీకం, భక్తులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎస్‌పురం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు జానపాటి రాజా తీవ్ర దిగ్భ్రాంతి



సీఎస్‌పురం, మార్చి 26, ప్రభాతవార్త
మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై సీఎస్‌పురం మండల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు జానపాటి రాజా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్- ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

### బస్సు ప్రమాద ఘటనపై యర్రగొండపాలెం

## శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి



యర్రగొండపాలెం, మార్చి 26, ప్రభాతవార్త
బస్సులో 14 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడం మనుసును తీవ్రంగా కలిచివేసిందని మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన 14 మందికి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో వైఎస్సార్‌సీపీ తరుపున ఒక్కొక్కరికి లక్ష రూపాయలు నష్టపరిహారాన్ని మా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు.

## ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన బింకం నాగేంద్ర



లింగసముద్రం, మార్చి 26, ప్రభాతవార్త
శ్రీ సీతారాముల దివ్య కళ్యాణాన్ని స్మరించుకుంటూ జరుపుకునే శ్రీరామనవమి పండుగ సందర్భంగా లింగసముద్రం గ్రామ ప్రజలందరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన లింగసముద్రం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు బింకం నాగేంద్ర ఆయన మాట్లాడుతూ ధర్మం, న్యాయం, అంకితభావంతో పని చేసే నాయకత్వం.. ఇవన్నీ శ్రీరాముని జీవితం మనకు నేర్పిన గొప్ప సందేశాలని, ప్రతి ఒక్కరి జీవితంలో ధర్మం నిలవాలి, ప్రతి ఇంట్లో ఆనందం వెలగాలి, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి ఇదే మన సంకల్పం కావాలి. శ్రీరాముని ఆదర్శాలు మనకు మార్గదర్శకం కావాలి. సీతా సమేత కోదండరాముడి కరుణా కటాక్షాలు మీ అందరిపై ఉండాలని, పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## వెలిగండ్ల మండలానికి చెందిన ముగ్గురిలో ఒకరు మృతి




వెలిగండ్ల ,మార్చి 26, ప్రభాతవార్త
వెలిగండ్ల మండలం చోడవరం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గురువారం ఉదయం మార్కాపురం బస్సు ప్రమాదంలో జరిగిన ఘటనలో ఇద్దరు ప్రాణాలతో బయటపడగా ఒకరు మృతి చెందిన సంఘటన జరిగింది. కుమ్మరికుంట అబ్రహం, రామచంద్రపు ప్రవీణ్ బస్సులో మంటలు చెలరేగడంతో కిటికిలోనుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. మృతుడు పొదిలి మహేంద్ర జగిత్యాలలో బస్సు ఎక్కాడు. అప్పర్ బెర్త్‌లో ఉన్న కారణంగా బస్సులో నుంచి దిగలేక ప్రాణాలు కోల్పోయాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడు పొదిలి మహేంద్ర జగిత్యాలలో బేల్దారి పని చేసుకుంటూ జీవనం సాగించే వడు. శుక్రవారం జరిగే శ్రీరామనవమి పండుగకు స్వగ్రామమైన చోడవరంకు బయలుదేరి వస్తుండగా ఈ ఘటన జరిగింది. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు తెలంగాణాలో బేల్దారి పని చేసుకుంటూ ఉండేవారు. ఈ ముగ్గురిలో ఇద్దరు ప్రాణాలు కాపాడుకొని మార్కాపురం వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఒకరు మృతి చెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. భార్య మహేశ్వరి భర్త చనిపోవడంతో ఈ పిల్లలను తీసుకొని ఎలా బతికేదని కన్నీరుమున్నీరవడం చూపరులను కంటతడి పెట్టించింది.

## డాక్టర్ రంగారావుకు ఘన నివాళి



పామూరు, మార్చి 26, ప్రభాతవార్త
పామూరు గ్రామంలో శ్రీ నారాయణ స్వామి హాస్పిటల్ అధినేత పూర్వ ఆర్ఎస్ఎస్ సభ్యులు, పామూరు శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్ వ్యవస్థాపకులు, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు, ప్రథమ నెల్లూరు జయ భారత్ హాస్పిటల్ సూపర్ నెట్ డాక్టర్ రామినేని రంగారావు పెద్దకర్మ సందర్భంగా డాక్టర్ తిరివిధి చెన్నకృష్ణ అధ్యక్షతన సంతాప సభలో టీడీపీ యర్రగొండపాలె నాయకులు డాక్టర్ రవిచంద్ర, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు రామదండు, ఎంవీ కృష్ణయ్య, నెల్లూరు జయభారత్ హాస్పిటల్ మేనేజర్ గురు ప్రసాద్, బీజేపీ సీనియర్ నాయకులు కొండిశెట్టి వెంకట రమణయ్య, టీడీపీ నాయకులు అడుసుమల్లి ప్రభాకర్, వరద ఓబులేసు, సూరిబాబు, శ్రేగు కృష్ణయ్య, గల్లా చెన్నయ్య, ఎస్ఎం రాయుడు, వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ రంగారావు తో ఉన్న లక్ష సంబంధాలు గురించి తెలియజేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, డాక్టర్ కోటపాటి చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ కొట్టే సురేష్, డాక్టర్ ఎగ్బాల్, డాక్టర్ వెంకట్, డాక్టర్ కే.వెంకటేశ్వర్లు, సాహితీ మిత్ర మండలి సభ్యులు, యోగ వాకింగ్ సభ్యులు, సానుభూతి పరులు, అభిమానులు పాల్గొని వారి వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.

## బస్సు ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన గంగసాని



పామూరు, మార్చి 26, ప్రభాతవార్త
మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్- ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## ట్రావెల్ బస్సుల కండిషన్‌పై అధికారుల నిర్లక్ష్యం

### - ఫిట్నెస్ లేకుండా రోడ్లపై పరుగులు - ఆపై రోడ్డు ప్రమాదాలు



పెద్దదోర్నాల, మార్చి 26, ప్రభాతవార్త
ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న ట్రావెల్ బస్సుల పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది. పలు ప్రాంతాల్లో ఫిట్నెస్ సర్టిఫికేట్ లేకుండా నిబంధనలు పాటించకుండా ట్రావెల్ బస్సులు రోడ్లపై తిరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పసుపు స్టీరింగ్ పని చేయడం లేదని, యర్రగొండపాలెం టోల్ ప్లాజా వద్ద మరమ్మత్తులు చేసుకున్నారని అనుకుంటున్నారు. అంటే ఆ బస్సుకు ఫిట్నెస్ ఉందో లేదో దేవుడికే తెలియాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి కమర్షియల్ వాహనం తప్పనిసరిగా ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందాలి. ఇందుకోసం వాహనాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించి బ్రేకులు, స్టీరింగ్, లైట్లు, సస్పెన్షన్ వంటి అంశాలను పరీక్షించి తర్వాతే సర్టిఫికేట్ ఇవ్వాలి. అంతే కాకుండా ట్రావెల్ బస్సుల వంటి వాహనాలకు ప్రతి సంవత్సరం ఫిట్నెస్ సర్టిఫికేట్ రెన్యువల్ తప్పనిసరి. వాస్తవ పరిస్థితి ఎలా ఉందో రోడ్డు ట్రాన్స్‌ఫోర్ట్ ఆ శాఖ అధికారులకే తెలియాలి. దేశ వ్యాప్తంగా వేలాది వాహనాలు గడువు ముగిసిన ఫిట్నెస్ సర్టిఫికేట్లతోనే నడుస్తున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఆందోళనకర విషయం ఏమిటంటే, ట్రావెల్ బస్సుల ప్రమాదాలు పెరుగుతున్నాయి. బెంగుళూరు, కర్నూల్, ఈస్ట్ గోదావరి ఎర్రన్న గూడెం ఇంకా పలు చోట్ల అగ్ని ప్రమాదాలు జరిగి తీవ్రంగా ప్రాణ నష్టం జరిగి మంటల్లో కాలిపోయాయి. సాంకేతిక కారణాలు, భద్రతా ప్రమాణాల ఉల్లంఘటనలు ప్రమాదాలకు ప్రధాన కారణంగా గుర్తించబడ్డాయి. కొన్ని చోట్ల ఫిట్నెస్ సర్టిఫికేట్ లేకుండా నడుస్తున్న బస్సులను ఆర్టీవో శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న సంఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. నిబంధనల ప్రకారం ఫిట్నెస్ సర్టిఫికేట్ లేకుండా వాహనం నడపడం చట్ట విరుద్ధం. అటువంటి వాహనాలపై జరిమానాలు, రిజిస్ట్రేషన్ రద్దు వంటి చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉంది. అయినప్పటికీ అమలు లోపం కారణంగా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో మసీమాడి బొగ్గులవుతున్నాయి. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం, రవాణా శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పెద్ద యాచవరంలో ఆత్మ శిక్షణా కార్యక్రమం



మార్కాపురం, మార్చి 26, ప్రభాతవార్త
మార్కాపురం మండలం పెద్ద యాచవరం గ్రామంలో ఆత్మ (ఏటిఎంఏ) ఆధ్వర్యంలో మట్టి పరీక్షల ఉపయోగాలు, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపై ఆర్‌పిఎల్ ఆధారిత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మట్టి పరీక్షల ద్వారా నేల సారం, ఆమ్లత్వం, పోషకాల స్థాయిని తెలుసుకొని పంటలకు సరైన ఎరువుల వినియోగంతో అధిక దిగుబడి సాధించవచ్చని వివరించారు. మట్టి పరీక్షల ద్వారా ఎరువుల ఖర్చు తగ్గించుకోవడం, నేల సారం కాపాడుకోవడం, పర్యావరణ కాలుష్యం తగ్గించడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అలాగే సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా పంట మార్పిడి, సేంద్రియ, పచ్చి జీవ ఎరువుల వినియోగం, సూక్ష్మపోషకాల వినియోగం, నేల-నీటి సంరక్షణ పద్దతులను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి కె బుజ్జిబాయి, ఆత్మ దివ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

### మాజీ గిరిజన చైర్మన్ వైసీపీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షుడి రాక ఎస్టీ నాయకులతో సమావేశం



యర్రగొండపాలెం, మార్చి 26, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ విభాగపు అధ్యక్షులు గుండా సురేంద్ర, యర్రగొండపాలెం రాక సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంలో యర్రగొండపాలెం మండలం ఎస్టీ సంఘం, వైసీపీ ఎస్టీ విభాగపు నాయకులు పాల్గొని స్వాగతం పలికారు. అనంతరం యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసాలారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో ఎస్టీ నాయకులతో సమావేశమైన ఆయన ఎస్టీలలో పార్టీని బలోపేతం జరిపే పరిస్థితులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్టీ విభాగపు జిల్లా నాయకులు రాములు నాయక్, యర్రగొండపాలెం మెజర్ సర్పంచ్ అరుణాబాయిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



సింగరాయకొండ ,మార్చి 26 ,ప్రభాతవార్త
సింగరాయకొండ పట్టణంలోని షిరిడి సాయి మందిరంలో గురువారం శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం షిరిడి సాయి మందిరాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. పుష్పాలతో షిరిడి సాయినాధుని అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం శ్రీ సీతారామ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. సాయంత్రం గంధ మహోత్సవ కార్యక్రమాన్ని శోభ యాత్రగా గంధాన్ని తీసుకొని సాయి మందిరంలోని సాయి బాబాకు గంధముతో అభిషేకం చేశారు.అనంతరం గంధాన్ని భక్తులకు అందజేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా మందిర్ ట్రస్టి కొల్లూరు సత్యనారాయణ భక్తులకు ఆధ్యాత్మిక సందేశం ఇచ్చారు.

### కొండేపి ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



సింగరాయకొండ, మార్చి 26,ప్రభాతవార్త
కొండపి నియోజకవర్గ ప్రజలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు, వైఎస్సార్ అభిమానులకు, జగనన్న అభిమానులకు మాజీ మంత్రి, కొండేపి నియోజకవర్గం ఇంచార్జి ఆదిమూలపు సురేష్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ధర్మం, న్యాయం, సత్యానికి ప్రతీకగా నిలిచిన శ్రీరాముని ఆశీస్సులతో ప్రతి ఇంట సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందభరితంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాము.ఈ శ్రీరామనవమి పర్వదినం మీ జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు తీసుకురావాలని, ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.

## కోర్టులో చలివేంద్రం ప్రారంభం



సింగరాయకొండ, మార్చి 26, ప్రభాతవార్త
వేసవి దృష్ట్యా కోర్టుకు వచ్చే న్యాయవాదులు, వ్యాజ్యదారులు, ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు సింగరాయకొండ కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని న్యాయమూర్తి డా.వి.లీలాశ్యాంసుందరి ప్రారంభించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ వేసవిలో కోర్టుకు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం మంచి సేవా కార్యక్రమమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, సెక్రటరీ బక్కమంతల వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు కొల్లూరి వెంకట నరసింహారావు, రాయి రమేష్, రాఘవేంద్ర, శ్రీనివాసులు, పంతగాని వెంకటేశ్వర్లు, రియాజ్, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘోర విషాదం

### - రాయవరం బస్సు అగ్ని ప్రమాదంలో 14 మంది మృతి



మార్కాపురం, మార్చి 26,ప్రభాతవార్త
మార్కాపురం మండలం రాయవరం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం జిల్లాను విషాదంలో ముంచెత్తింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కంకర లోడుతో వస్తున్న టిప్పర్ లారీని ఢీకొనడంతో బస్సులో భారీ అగ్ని ప్రమాదం సంభవించి పలువురు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో అధికారికంగా 13 మందికి పైగా మరణించినట్లు వెల్లడించగా, స్థానిక సమాచారం ప్రకారం మృతుల సంఖ్య 14కు చేరింది. మరికొంత మంది తీవ్రంగా గాయపడగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

**ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి :**
రమాదేవి - లింగారెడ్డి పల్లి, కనిగిరి, అంబటి అనిల్ - పెదరికట్ల, కేకే మిర్లామయ్య - పునుగోడు, కనిగిరిబండారు పద్మ - కనిగిరి, వెంకటేష్ - దాసరపల్లి, ఉదయగిరి పిచ్చమ్మ - చల్లగిరగల, కనిగిరి, రుక్మిణి - చల్లగిరగల, కనిగిరి, లియో (5 నెలల బాలుడు) - పెదరికట్ల, కేకే మిహ్లారికృష్ణ (డ్రైవర్) - కనిగిరి, జయ రామయ్య - బుచ్చిమహేంద్ర - చోడవరం, వెలిగండ్ల, నర్సింగ్ క్షేత్ర - తూర్పు యర్రబల్లి, వరికుంటపాడు, నర్సింగ్ ప్రభావతి - తూర్పు యర్రబల్లి, వరికుంటపాడు, ఆత్మకూరి చిన్నయ్య - కనిగిరి, చిన్నారి సహా మహిళలు, డ్రైవర్ కూడా ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకంగా మారింది. ప్రమాదం తీవ్రత కారణంగా చాలామంది గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించగా, ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోంది.

## రాయవరం బస్సు ప్రమాదం మృతులకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి

### - యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలని డిమాండ్

### - హరికృష్ణ ట్రావెల్స్‌పై కఠిన చర్యలు కోరిన సిపిఎం నేత రమాదేవి



మార్కాపురం, మార్చి 26,ప్రభాతవార్త
మార్కాపురం జిల్లా, మార్కాపురం మండలం రాయవరం సమీపంలో జరిగిన ఘోర ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు ధూళిపాళ్ల రమాదేవి డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన ప్రతి ఒక్కరికీ వెంటనే రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రమాదేవి, మృతుల కుటుంబాలకు సిపిఎం తరఫున ప్రగాఢ సంతాపం తెలిపారు. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు సాంకేతిక లోపాలతో ఉన్నప్పటికీ దాన్ని సుదూర ప్రయాణానికి వినియోగించడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని ఆమె మండిపడ్డారు. ప్రయాణ ప్రారంభంలోనే బస్సులో సెన్సార్లు పనిచేయకపోవడంతో ప్రయాణికులను మరో ఏసీ బస్సులో జగిత్యాల నుంచి తరలించినట్లు, తరువాత ఇందల్వాయి వద్ద తిరిగి వారిని దించి లోపాలున్న బస్సులోనే ప్రయాణం కొనసాగించారని బాధితులు తెలిపిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు.

## చిన్నిసేవాసంస్థ సేవా కార్యక్రమాల సాంగ్‌ను విడుదల చేసిన స్పందన విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి

రాచర్ల, మార్చి 26, ప్రభాతవార్త
రాచర్ల మండలంలోని రాచర్ల స్పందన విద్యాసంస్థల్లో చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో గత 12సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాల సాంగ్‌ను మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి సిద్దం చేసిన పాటను స్పందన విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి చేస్తున్న సేవా కార్యక్రమాలను మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి చాలా చక్కగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలను పాటల రూపంలో రాయడం అభినందనీయం అని తెలిపారు. ఈ సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో గత 12సంవత్సరాలుగా దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నాము అన్నారు.దాతల కృతజ్ఞతలు తెలియజేశారు. మేము చేస్తున్న సేవాకార్యక్రమాలను సాంగ్ రాసి పంపిన మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



7_7.qxd 3/26/2026 11:52 PM Page 1



# మండలానికి కొత్త హెల్త్ క్లినిక్‌లు మంజూరు



**రాచర్ల ,మార్చి 26, ప్రభాతవార్త**

ఒక కోటి 44 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో మండలానికి నాలుగు కొత్త విలేజ్ హెల్త్ క్లినిక్‌లు మంజూరయ్యాయని మండల ఎంపీడీవో ఎస్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలందించాలని దృఢ సంకల్పంతో ఈ క్లినిక్ భవనాల మంజూరుకు ప్రత్యేక కృషి చేశారన్నారు. గుడిమెట్ట, అనంపల్లి, జేపీ చెరువు, చిన్నగానిపల్లి గ్రామాలకు క్లినిక్‌లు మంజూరయ్యాయని ఒక్కొక్క బిల్డింగ్ నిర్మాణానికి రూ.36 లక్షలు చొప్పున మంజూరయ్యాయని తెలిపారు. గతంలో ఆరవీటి కోట, చోళవీడు, రాచర్ల, కాల్వపల్లి గ్రామాలకు బిల్డింగ్ భవనాలు మంజూరు కాగా వాటిలో ఒక్క ఆరవీటి కోట బిల్డింగ్ భవనం మాత్రమే అన్ని హంగులతో పూర్తయి పనిచేస్తుందని, చోళవీడు క్లినిక్ పూర్తి అయిన ఇంకా కొంత పని ఉందని అయినా కూడా అలాగే సేవలు అందిస్తున్నారని తెలిపారు. రాచర్ల కాల్వపల్లి బిల్డింగ్ నిర్మాణాల విషయంలో కూడా అసంపూర్తిగానే ఉన్నాయని, ప్రస్తుతం నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రాచర్ల హెల్త్ క్లినిక్ కు పది లక్షలు మంజులయ్యని వాటితో అసంపూర్తి పనులన్నీ పూర్తి చేసి త్వరలో ఉపయోగంలోకి తీసుకు రావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కాల్వపల్లి విషయంలో కూడా నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇకపోతే యడవల్లి, సత్యవోలు గ్రామాలకు సంబంధించి బిల్డింగ్ భవనాల నిర్మాణాల మంజూరుకు ప్రతిపాదనలు పంపామని అవి కూడా త్వరలో మంజూరు అవుతాయన్నారు.

## బస్సు ప్రమాద బాధితులకు అండగా వైయస్ఆర్‌సీపీ నేతలు



**మార్కాపురం, మార్చి 26,ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13మంది సజీవ దహనం కావడంతో పాటు,మరో 10మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడిన ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. కంకర లోడుతో వస్తున్న టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. విషయం తెలియగానే వైయస్ఆర్‌సీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందించాలని వైద్యులకు సూచిస్తూ, బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

## బస్సు ప్రమాద దుర్ఘటన పట్ల మాజీ సిఎం జగన్ ప్రగాఢ సానుభూతి

**ఒంగోలు, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి**

మార్కాపురం జిల్లా, రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద దుర్ఘటన పట్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 14 మంది సజీవ దహనం కావడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని జగన్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలందించడంతో పాటు అన్నివిధాలా సహాయం అందించాలన్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయడంలో నిర్లక్ష్యంగా ఉండరాదని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# వస్త్రాం నాయక్ చిరస్మరణీయుడు



**కురిచేడు, మార్చి 26, ప్రభాతవార్త**

కురిచేడు మండల ఎంఈఓగా పని చేస్తూ ఇటీవల మృతి చెందిన ఆర్.వస్త్రాం నాయక్ చిరస్మరణీయుడు అని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కురిచేడు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో దివంగత ఎంఈఓ సంస్మరణ సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి కురిచేడు ఎంపీడీవో సత్యవరప్రసాద్ అధ్యక్షత వహించారు. తొలుత దివంగత ఎంఈఓ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం పలువురు మాట్లాడారు. కురిచేడు ఎంఈఓ-2సీహెచ్ సుబ్బారావు మాట్లాడుతూ వస్త్రాం నాయక్ మండలంలో సుదీర్ఘకాలం పని చేసిన, అందరితో కలుపుగోలుగా ఉంటూ టీచర్లందరితో సమన్వయంతో ముందుకు సాగారని, మండలంలోని అన్ని పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. త్రిపురాంతకం ఎంఈఓ మల్లిఖార్జుననాయక్, దొనకొండ ఎంఈఓ సాంబశివరావులు మాట్లాడుతూ ఎంఈఓగా సహచరుడిగా ఆయన మరిచిపోలేనివాడని, వారి అకాలమరణం అందరిని కలచివేసిందని, వారు ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. మండలంలోని యూటీఎఫ్, ఏపీటీఎఫ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, ప్రైవేటు విద్యాసంస్థల అధిపతులు, పలువురు ఉపాధ్యాయులు, వస్త్రాం నాయక్ సేవల గురించి, వారి మంచితనాన్ని గూర్చి వారితో తమ అనుభవాలను పంచుకుని వారి కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓకు అభినందనలు



**కురిచేడు, మార్చి 26, ప్రభాతవార్త**

కురిచేడు మండలానికి నూతన ఎంఈఓగా పామిశెట్టి చిన్న కోటయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ నేపథ్యంలో మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థల అధిపతులు వారిని కలిసి దుశ్శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. మండలంలోని పలువురు ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర స్కూల్ కరస్పాండెంట్ ఏ.రామారావు, తిరుమల స్కూల్ కరస్పాండెంట్ కేవీ రత్నాచారి, సెయింట్ జోసఫ్ స్కూల్ కరస్పాండెంట్ మనోజ్, ఎలిప్సా యిడ్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద దుర్ఘటన పట్ల కలెక్టర్,

## పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు దిగ్భ్రాంతి

**మార్కాపురం టౌన్, మార్చి 25, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా, రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద దుర్ఘటన పట్ల జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, వై.పాలెం టిడిపి ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న సంఘటనలో 14 మంది సజీవ దహనం కావడం పట్ల వారు విచారం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందిస్తుందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రమాదం తనను తీవ్రంగా కలిచివేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించేందకు కృషి చేస్తున్నామన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి జిల్లా కలెక్టర్ రాజాబాబుతో ప్రత్యేక సమావేశమై సహాయక చర్యలు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నరు. మంత్రి బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. వలస వెళ్ళి వస్తున్న కూలీలను మృత్యువు కబలించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. మాజీ మంత్రులు సిద్దా రాఘవరావు, బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు కూడా ప్రమాద దుర్ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఎంఈఓ-2కు వీడ్కోలు, సన్మానం



**కురిచేడు, మార్చి 26, ప్రభాతవార్త**

మండలంలో ప్రస్తుతం ఎంఈఓ-2 గా పని చేస్తున్న సీహెచ్ సుబ్బారావు ఈ నెల 31న పదవీ విరమణ కానున్నారు.ఈ నేపథ్యంలో గురువారం నాడు ఎమ్మార్సీ సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో నూతన ఎంఈఓ పామిశెట్టి చిన్న కోటయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుబ్బయ్య, సీఆర్పీలు కోటేశ్వరరావు, అకౌంటెంట్ శ్రీను, ఏపీటీఎఫ్ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**- ఎంపీ మాగుంట, మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, మాజీ మంత్రులు బాలినేని, శిద్దా**



**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లా ప్రజలకు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి, శిద్దా రాఘవరావులు వేర్వేరు ప్రకటనలో శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంత నవరాత్రుల చివరి రోజైన చైత్ర శుద్ధ నవమి నాడు శ్రీరామనవమి పండుగను దేశ ప్రజలందరూ భక్తి శ్రద్దలతో జరుపుకుంటారు. ధర్మ సంస్థాపనార్ధం శ్రీ మహావిష్ణువు ఏడవ అవతారంగా శ్రీరామునిగా జన్మించిన రోజే శ్రీరామనవమి దేవతలను బాధలు పెట్టిన రావణాదులను సంహరించడం కోసమే కాక, మానవులకు మంచిగా తెలియజేయుటకు శ్రీరామునిగా జన్మించాడు. శ్రీరాముని ఉత్తమ గుణగణాలు మనందరికి ఆదర్శనీయం. అనుసరణీయం. కనుక సీతారామచంద్రులను ఆదర్శంగా తీసుకొని జీవించాలని, ఈ పండుగను భక్తిశ్రద్దలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ ప్రకాశం జిల్లా ప్రజలకు శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

# పెట్రోల్ బంక్ తనిఖీ

**ఉలవపాడు, మార్చ్ 26, ప్రభాతవార్త**

సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం ఉలవపాడు లోని శ్రీరామచంద్ర పెట్రోల్ బంక్ ను కందుకూరు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ ఎస్ విజయభాస్కర్ తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ లను మరియు పెట్రోలు, డీజిల్ నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉలవపాడు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ మంత్రి బాలినేని

**ఒంగోలు, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, జనసేన నాయకులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం బాలినేని విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బస్సులో 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడం మనసును తీవ్రంగా కలిచి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందిస్తున్నారన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్ధిస్తున్నానన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# బస్సు ప్రమాద ఘటనపై మంత్రి స్వామి దిగ్భ్రాంతి

**ఒంగోలు, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లాలో బస్సు ప్రమాద ఘటనపై మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై కలెక్టర్, ఎస్పీతో మాట్లాడారు. సహాయ కార్యక్రమాలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. బస్సులో 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడం మనుసును తీవ్రంగా కలిసివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్ధిస్తున్నానన్నారు.

## గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి - గ్రంథాలయ చైర్మన్

**కొండపి, ప్రభాతవార్త**

గ్రంథాలయాల్లో చదువుకొని ఎందరో మేధావులు అయ్యారని ఆ ఆ బాటలో ప్రతి ఒక్క పాటకుడు గ్రంథాలయాలను అత్యంత ప్రతిభా గల మేధావులుగా తయారు కావాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుచిత్ర వీరయ్య చౌదరి సూచించారు. గురువారం కొండపిలోని గ్రంథాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తక బాండగారాన్ని ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రంథాలయంలో మరుగుదొడ్లు లేనందువలన పాటలు ఇబ్బందులు పడుతున్నట్టు ఆమె దృష్టికి తీసుకువచ్చారు స్పందించిన చైర్మన్ గ్రంథాలయం కి మరుగుదొడ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని ఆమె పాఠకులకు హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కి త్వరలో అందించనున్నట్లు ఆమె తెలిపారు, కంటినజెంట్ వర్క్ జీతాలు పెంచాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకుడు సత్యనారాయణ నిర్వహణ గ్రంథాలయ నిర్వహణ తీరును పరిశీలి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె పాఠకులతో మాట్లాడి గ్రంథాలయానికి కావాల్సిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## పంగులూరును మోడల్ మండలంగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషితోనే సాధ్యం

**జె.పంగులూరు మార్చ్ 26 ప్రభాతవార్త**

అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనిచేసి పంగులూరు ను మోడల్ మండలంగా తీర్చిదిద్దేలా సమిష్టి కృషి తోనే సాధ్యమవుతుందని మండల పరిషత్ ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశము గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి మాట్లాడుతూ ప్రస్తుతం మండలములో జరుగుతున్న ఇంటి పన్ను వసూలు, సర్వేలకు సహకరించాలని, వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయితీలలో చలివేంద్రములు ఏర్పాటు తప్పనిసరిగా చేయాలన్నారు. ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతన్న మీకోసం సర్వే పూర్తయినదని, రైతులకు సంబంధించిన యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని, పంట వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని, సొసైటీల ద్వారా శనగలను ..5,570 మద్దతు ధరకు రైతులు కొనుగోలు చేస్తున్నారన్నారు. పి.హెచ్. సీ డాక్టర్ శివ చెన్నయ్య మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను 74 మందికి అందించినట్లు తెలియజేశారు. వడదెబ్బ తలగకుండా నివారణ చర్యలు చేపడుతున్నామన్నారు. విద్యుత్ ఏఈ ఆంజనేయులు మాట్లాడుతూ సోలార్ ఏర్పాటుకు పీఎం సూర్యగర్ పదకాకాని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఎం.ఈ.ఓ. గోగుల. వీరాంజనేయులు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల నిర్వాహణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. మొక్కల పెంపకం గురించి అటవీశాఖ వారు, పట్టాదారు పాసుపుస్తకంలో తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని రెవిన్యూ శాఖ వారు, మహిళలకు శ్రీనిధి ద్వారా ..12 కోట్లు శాంక్షన్ అయినాయని వెలుగుశాఖ వారు, మండలములో కొత్తగా 2 ఆధార్ సెంటర్లకు అనుమతి ఇచ్చారు. ఒక్కో సెంటర్‌కు సుమారు ..2 లక్షల ఖర్చు అవుతుందని ఎస్ జి ఎస్ డబ్ల్యూ శాఖ వారు తమ శాఖల ప్రోగ్రెస్ రిపోర్టును వివరించారు. ఏప్రిల్ 2.2026 తో మండల పరిధిలోని సర్పంచుల పదవీకాలం ముగియనున్నందు నపలువురు సర్పంచు లఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి సభ్యులు రాయిని ప్రమీల, ఎంపీడీవో స్వరూప రాణి, యం.పి.టి.సి.సభ్యులు, సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటని కలిసిన నాయకులు



**దర్శి, మార్చి 26, ప్రభాతవార్త**

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంటశ్రీనివాసులు రెడ్డిని ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన దర్శి టీడీపీ నాయకులు. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అంబటి వెంకటేశ్వర్లురెడ్డి, కొండవీటి సుబ్బారావు, అంబటి గోవిందురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గుండ్లకమ్మ ప్రాజెక్టు, రెవెన్యూ సమస్యలపై జేసీ కల్పనాకుమారిని కలిసి చర్చించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్



**సంతనూతలపాడు, మార్చి 26, ప్రభాతవార్త**

ఒంగోలులోని ప్రకాశం భవనం నందు గురువారం నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని పలు రంగాల అభ్యున్నతిపై సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కలిసి చర్చించారు. ముఖ్యంగా సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని మద్దిపాడు మండలం గుండ్లకమ్మ ప్రాజెక్టు పునరావాస కేంద్రాల అభివృద్ధి, నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి చర్చించారు.

### పాడి పశువుల్లో ఆధునిక యాజమాన్య పద్ధతులపై పాడి రైతులకు ప్రత్యేక శిక్షణ



**సంతనూతలపాడు, మార్చి 26, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం ఎండ్లూరు రైతు భరోసా కేంద్రంలో గురువారం నాడు ఆత్మా వారి సౌజన్యంతో పశుసంవర్ధక వారి ఆధ్వర్యంలో పాడి పశువుల్లో ఆధునిక యాజమాన్య పద్ధతులపై పాడి రైతులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఎన్.వెంకటేశ్వరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. పడ్డ దూడలు మాత్రమే పుట్టే సెక్స్ సోర్టెడ్ సెమన్(ఎస్ఎస్ఎస్) పై రైతులకు వివరించారు. ఆత్మ పీడీ ఎస్ రత్న మంజుల మరొక ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆర్గానిక్ ఫామింగ్ పై రైతులకు తెలియజేశారు. ఆత్మ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు అందించే శిక్షణా కార్యక్రమాలపై వివరించారు. పాడి పశువుల్లో పోషణ వివిధవ్యాధులకు సంబంధించి వ్యాక్సిన్ తదితర కార్యక్రమాలపై ఒంగోలు డివిజన్ పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు ఎస్.జయ చంద్ర, చీమకుర్తి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరెడ్డిలు ఈ సందర్భంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డివిజన్ వెటర్నరీ వైద్యులు ఎం.స్వాతి కృష్ణ, పేర్నమిట్ట పశు సంవర్ధకశాఖ పశువైద్యాధికారి డాక్టర్ పి.చిరంజీవి, ఆత్మా బిటీఎం కృష్ణ, పశువైద్యశాఖ ప్రతినిధులు శైలజ, ప్రసన్న లక్ష్మీ, ప్రభావతి, ఎండ్లూరు గ్రామ టీడీపీ నాయకులు కరిచేటి సురేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# మార్కాపురం బస్సు సంఘటనపై బుర్రా దిగ్భ్రాంతి

**- బాధితులను తక్షణమే ఆదుకోవాలి**



**కందుకూరు మార్చి 26, ప్రభాతవార్త**

మార్కాపురం రాయవరం సమీపాన గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13మంది సజీవదహనం అయ్యారు.అనేక మంది క్షతగాత్రులయ్యారు.ఈ సంఘటనపై కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇన్‌చార్జీ మరియు కనిగిరి మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సంఘటన అత్యంత విషాదకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగడసానుభూతి తెలిపారు.వారిఆత్మకుశాంతి కలగాలన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు.బాధితులను ఆదుకోవాలన్నారు.మృతులకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు.రాష్ట్రంలో ఇటీవల ప్రైవేట్ ట్రావెల్స్ నియంత్రణ కోల్పోయినట్లు ఆయన ఆరోపించారు.తరచూ ప్రమాదాలు జరగడం అనేక మంది మృత్యువాతపడడం దారుణమన్నారు.వీటిపై ప్రభుత్వం గట్టి నిఘా ఉంచాలని బుర్రా కోరారు.తాజా సంఘటనలో బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన అన్నారు. తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బుర్రా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

### స్టీరింగ్ స్టక్ అవడమే కారణమా...!



స్టీరింగ్ స్టక్ అవడంతో ప్రమాదం నెలకొన్నట్లు సమాచారం.బస్సు కండీషన్ సరిగా లేదని ప్రయాణికులు ముందుగానే డ్రైవర్‌తో చెప్పినట్లు సమాచారం. దీంతో యర్రగొండపాలెం వద్ద బస్సు ఆపి తాత్కాలిక మరమ్మతులు చేసినట్లు పలువురు తెలిపారు.అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు అధికారుల విచారణలో బస్సు డ్రైవర్ ద్వారా తెలిసినట్లు సమాచారం.చందూ ట్రావెల్స్‌కి చెందిన బస్సు తెలంగాణలోని జగిత్యా నుంచి నెల్లూరు జిల్లా వింజమూరు వెళ్లడానికి గురువారం ఉదయం బయలు దేరింది.సుమారు 40 మందికిపైగా ప్రయాణికులు బస్సులో ఉన్నారు. మార్గమద్యంలో రాయవరం సమీపాన క్వారీల వద్ద బస్సు-టిప్పర్‌లు ఢీకొన్నాయి.మంటలు చెలరేగాయి. బస్సు,టిప్పర్ క్షణాల్లోనే దగ్ధమయ్యాయి.13మంది సజీవదహనమయ్యారు.అనేక మంది క్షతగాత్రులయ్యారు.మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

# రామరాజ్యం ఆదర్శం - ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు మార్చి 26, ప్రభాతవార్త**

శ్రీరాముని రాజ్యం ఆదర్శం కావాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.ధర్మం,న్యాయం, అంకిత భావంతో పనిచేసే నాయకత్వ తదితర అంశాలు ,శ్రీరాముని జీవితం నేర్పిన గొప్ప సందేశాలని ఆయన వివరించారు.ప్రతి ఒక్కరి జీవితంలో ధర్మం నిలవాలి. ప్రతి ఇంట్లో ఆనందం వెలగాలని,. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని,శ్రీరాముని ఆదర్శాలు మనకు మార్గదర్శకం కావాలని, ఇదే మన సంకల్పం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. సీతా సమేత కోదండరాముడి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. పండగ సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మహీధర్‌రెడ్డి



**కందుకూరు మార్చి 26, ప్రభాతవార్త**

శ్రీరామనవమి పండగను ప్రజంతా సుఖశాంతులు,అష్టైశ్వార్యాలతో జరుపుకోవాలని మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రజలకు సూచించారు.శ్రీరామనవమి పండగ సందర్భంగా ఆయన గురువారం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగులోగిళ్లలో శ్రీరామనవమి పండగ విశిష్టత,ఆవశ్యకతను ఆయన అభివర్ణించారు.

## మార్కాపురం బస్సుఘటనలో కందుకూరు వాసులు మృతి

**- సంతాపం తెలిపిన ఇంటూరి నాగేశ్వరరావు**

**- అన్ని విదాల ఆదుకుంటామని భరోసా**



**కందుకూరు మార్చి 26, ప్రభాతవార్త**

మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద జరిగిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో కందుకూరు నియోజకవర్గంకు చెందిన బండారు పద్మ (30)సజీవదహనమైంది.అదే గ్రామానికి చెందిన బత్తుల మణెమ్మ (30), బండారు రోహిన్,(10), గుడ్లూరు మండలం వెంకంపేటకు చెందిన తుపాకులు రత్తమ్మలుకు తీవ్ర గాయాలైనాయి.మణెమ్మ కుడి చెయ్యి విరగింది.కిడ్నీకి తీవ్ర గాయమవడంతో మెరుగైన చికిత్సనిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. రోహిన్,రత్తమ్మలు మార్కాపురం ఏరియా వైద్యశాలలో చికిత్సపొందుతున్నారు.దీంతో మృతుల కుటుంబసభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.సమాచారం అందుకున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బాదితుల కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరసా కల్పించారు.

### వివరాల్లోకి వెళితే..

బండారు పద్మ కనిగిరి పట్టణానికి చెందిన బండారు పద్మను వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం గ్రామానికి చెందిన వెంకటరామయ్యతో వివాహం జరిగింది. వీరికి 12ఏళ్లలోపు కుమారడు కుమార్తెలు ఉన్నారు.బతుకు దెరువునిమిత్తం వీరి కుటుంబం తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లా నిర్మల్ సమీపంలో బేల్దారి పనులుతో జీవనం సాగిస్తున్నారు.ఈ నేపధ్యంలో ఈమె తన బావ కుమారుడు బండారు రోహన్ (10) మరియు అదే గ్రామానికి చెందిన బత్తుల మణెమ్మ (30)లు శ్రీరామనవమి పండగ నిమిత్తం అంకభూపాలపురం రామాలయంకు డబ్బులు చెల్లించు నిమిత్తం స్వగ్రామానికి బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి కనిగిరికి బస్సులో బయలుదేరినట్లు క్షతగాత్రులు వద్ద గల అంకభూపాలపురం నివాసి మృతురాలు పద్మ బందువు సీతారామయ్య తెలిపారు.బస్సు ప్రమాదానికి గురై మంటలుచెలరేగడంతో మణెమ్మ రోహన్‌ను కిటికీలోనుంచి బయటకు విసిరేసింది. తరువాత ఆమె కూడా ప్రమాదం నుంచి తప్పించుకుని బయటపడింది.బండారు పద్మ మాత్రం మంటల్లో చిక్కుకొని సజీవ దహనమైందని సీతారామయ్య తెలిపారు.మృతురాలు పద్మకు భర్త వెంకటరామయ్యతో పాటు 12 ఏళ్లలోపు కుమారుడు,కుమార్తె ఉన్నారు.రోహన్‌కు తల,చెవులు, ముక్కు,కాలుకు స్వల్ప గాయాలయ్యాయి. మార్కాపురంలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే మృతుని బందుమిత్రులు మార్కాపురం చేరుకున్నారు.

**గుడ్లూరు పోలమ్మకు గాయాలు :**

అలాగే గుడ్లూరు మండలం వెంకంపేట గ్రామానికి చెందిన తుపాకుల పోలయ్య బార్య రత్తమ్మ దుత్తలూరు వెళ్లేందుకు ఇదే బస్సులో బయలుదేరింది. అయితే ఆమె స్వల్ప గాయాలతో బయటపడింది.

**ఎమ్మెల్యే ఇంటూరి భరోసా :**

ఈ సమాచారం బందువులు ద్వారా తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బత్తుల పద్మ అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలు పద్మ భర్తతో ఫోన్లో మాట్లాడారు.అలాగే రోహన్ తల్లిదండ్రులు,మణెమ్మ,రత్తమ్మ కుటుంబ సభ్యులతో సైతం ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముగ్గురి ఆరోగ్యం మెరుగుపడి ఇంటికి క్షేమంగా తిరిగి వచ్చేవరకు, ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు.

# సచివాలయంకు తాళాలు వేసిన గ్రామస్తులు




**కందుకూరు, మార్చి 26, ప్రభాతవార్త**

కందుకూరు మండలంలోని ఓగూరు గ్రామ సచివాలయం సిబ్బంది పనితీరును ఆక్షేపిస్తున్న పలువురు గ్రామస్తులు సచివాలయం తో పాటు రైతు సేవా కేంద్రానికి తాళాలువేసి తమ నిరసన తెలిపారు.ఇక్కడ సిబ్బంది నిత్యం కార్యాలయాల తలుపులు తీసి,ఏదో ఒక నెపంతో గ్రామస్తులకు అందుబాటులో లేకుండా బయట తిరుగుతూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయినా సంబందిత పర్య వేక్షణాధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తు న్నారని వ్యాఖ్యానిస్తున్నారు.ఈ నేపథ్యంలో గ్రామస్తులు ఆగ్రహంతో సచివాలయానికి రైతు సేవా కేంద్రానికి తాళాలు వేసి, తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు ఉదాసీనంతో వ్యవహరించడం వల్లే సచివాలయం రైతు సేవ కేంద్రం ప్రజాసేవకు దూరంగా ఉన్నాయని సిబ్బంది జవాబుదారీ తనానికి తిలోదకాలు ఇచ్చారని, దీనితో ఈ రెండు కార్యాలయాలకు తాళాలు వేసి నిరసన తెలపడం జరిగిందని స్థానికులు చెప్తున్నారు.

**CLASSIFIED**

**ఒరిజినల్ మైనింగ్ పాస్‌లు పోయినవి**

బత్తినేని సుబ్బారావు రాజుగారిపాలెం నివాసిని కపి రాజు గ్రానైట్స్ లైసెన్స్ నెం:యండిఎల్010700 1783, ఎస్పై నెం: 284/2ఎ, దర్శి అగ్రహారం, మార్టూరు మండలం,బాపట్ల జిల్లా, బైక్‌పై మార్టూరు నుండి ఫ్యాక్టరికి వెళ్తుండగా, మా ఫ్యాక్టరికి సంబంధించిన మైనింగ్ పాస్ ఫైలుపోయింది. ఇవి దొరికిన వారు సెల్ నెం:9440324564 తెలుపగలరు.

# మార్కాపురం బస్సు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**- సమగ్ర విచారణకు డిమాండ్**



**కనిగిరి, మార్చి 26, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం ప్రమాద స్థలాన్ని స్వయంగా సందర్శించిన ఆయన, ప్రమాదానికి గల కారణాలను అధికారులతో కలిసి తెలుసుకున్నారు. టిప్పర్, ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఆయన, బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదానికి గల అసలు కారణాలను వెలికితీయడానికి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మార్కాపురం బస్సు ప్రమాదం బాధాకరం

**- డాక్టర్ దద్దాల బాధిత కుటుంబాలకు సానుభూతి**





**కనిగిరి, మార్చి 26, ప్రభాతవార్త**

మార్కాపురం మండలం రాయవరం సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం చాలా బాధాకరమని కనిగిరి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిడాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయ పడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన 14 మందిలో 6 మంది కనిగిరి వాసులు ఉండడం మరింత బాధాకరమని పేర్కొన్నారు. మృతి చెందిన, గాయపడిన వారి కుటుంబాలకు తీరని లోటు ఏర్పడిందని, వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మార్కాపురం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను , గాయపడిన క్షతగాత్రులను పరామర్శించి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున సహాయం ప్రకటించిన జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రభుత్వం వెంటనే తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, మిట్ట రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం ప్రమాదం అత్యంత విషాధకరం

**- పులి శాంతి, ఎస్‌వీ గోవర్ధన్‌రెడ్డి**

**కనిగిరి, మార్చి 26, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో టిప్పర్- ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో 14 మంది సజీవదహనం కావడం, మిగతా ప్రయాణికులు తీవ్రంగా గాయపడడం అత్యంత విషాధకరమని వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, వైసీపీ పార్టీ నాయకులు ఎస్‌వీ గోవర్ధన్‌రెడ్డి గురువారం పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఇటువంటి ఘటనలు రాష్ట్రంలో పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని ప్రమాదాలు నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాద సమయంలో 100, 101, 108 సేవలకు ఫోన్ చేసినా స్పందన లేకపోయిందని బాధితులు చెబుతున్నారని, ఇది ప్రభుత్వ వైఫల్యాన్ని చూపుతోందని విమర్శించారు. గతంలో అత్యవసర సేవలు వేగంగా స్పందించేవని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడం బాధాకరమన్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు మృతుల కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.


# కనిగిరిలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**కనిగిరి, మార్చి 26, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని రామాలయం వీధిలో ఉన్న శ్రీరాముల దేవస్థానం ప్రాంగణంలో శ్రీరామనవమి ఉత్సవాలు గురువారం ఘనంగా, వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని పెండ్లి కొడుకుని, అమ్మవారిని పెళ్లికూతురిగా అలంకరించి సీతారాముల కళ్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారిని సుందరంగా అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై పూల అలంకరణలతో భక్తులకు కనువిందు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ ఏడాది శ్రీరామ భక్త సమాజం కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించి భక్తులకు పసుపు, కుంకుమలను పంపిణీ చేశారు. చెన్నకోమలీదేవి, గోనుగుంట్ల లావణ్య, కొప్పరపు పరమేశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, అనంతరం భక్తులకు అల్పాహారం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు చెన్న వెంకట సుబ్రహ్మణ్యం, కార్యదర్శి జి.మల్లిఖార్జున్, కోశాధికారి ఉప్పాల నరసింహారావు, కార్యనిర్వహక సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయడిన విద్యార్థి అద్దంకి మనోహర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర, దారపనేని



**కనిగిరి, మార్చి 26, ప్రభాతవార్త**

మార్కాపురం మండలం రాయవరం సమీపంలో జరిగిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థి అద్దంకి మనోహర్‌ను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించారు. పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పోతవరం గ్రామానికి చెందిన మనోహర్, హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. శ్రీరామనవమి సందర్భంగా స్వగ్రామానికి వస్తుండగా జరిగిన ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ ఆసుపత్రికి వెళ్లి మనోహర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కనిగిరి శాసనస్యులు, ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఫోన్ ద్వారా మనోహర్‌ను పరామర్శించినట్లు తెలిపారు.అలాగే నాగినేని రమేష్‌బాబు, మిరియం సుబ్బరాయుడు కూడా మనోహర్‌ను పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రయాణికుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రమాదం జరిగిన గంటల తర్వాత కూడా హరికృష్ణ ట్రావెల్స్ యాజమాన్యం స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 13 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో మృతుల కుటుంబాలను పరామర్శించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. హరికృష్ణ ట్రావెల్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు

**- వ్యవస్థలను విధ్వంసం చేశాడు - ఇచ్చిన హామీలను వదిలేసాడు**

**- మంత్రి గొట్టిపాటి ధ్వజం**



**అద్దంకి ,మార్చి 26,ప్రభాతవార్త**

జగన్ తన 5ఏళ్ళ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, వ్యవస్థలను ధ్వసం చేసి, ఆస్తులను కొల్లగోట్టాడని, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించాడు. ఇచ్చిన హామీ ప్రతిదీ మాటతప్పి మడమ తిప్పిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు, వెయ్యి రూపాయలు ఫించన్ పెంచటానికి 5ఏళ్ల తీసుకున్నాడు, ఇసుక దోపిడీకి ప్రాధాన్యం ఇచ్చి ఇరిగేషన్ రంగాన్ని సర్వనాశం చేశాడు, ఆస్తులు కొల్లగొట్టడం, వ్యవస్థల విధ్వంసం తప్ప 5ఏళ్లలో జగన్ చేసిందేమీ లేదని మంత్రి విమర్శించారు. మద్యనిషేద హామీతో అధికారంలోకి వచ్చి కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని దోచుకున్నారు, తల్లికి వందనం పథకాన్ని ఒక బిడ్డకే పరిమితం చేసి మోసం చేశాడు, 5 ఏళ్ళు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన మీరా మమ్మల్ని దూషించేదిఇచ్చిన ప్రతీ హామీని పద్దతి ప్రకారం కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని, కూటమి ప్రభుత్వం సాగర్ చివరి భూములకు నీరివ్వటంతో పాటు గుండ్లకమ్మ ప్రాజెక్టు బాగు చేసిన ఘనత కూడ కూటమి ప్రభుత్వానిదే అని మంత్రి అన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి కృషి

**- నియోజకవర్గానికి జలజీవన్ నిధులు - తాగునీటి పనులకు రూ.38.74 కోట్లు**

**- ప్రజలకు సురక్షిత నీరు అందించడమే లక్ష్యం - ఎమ్మెల్యే ఏలూరి**



**మార్టూరు, మార్చి 26, ప్రభాతవార్త**

ప్రజలకు శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన నిరంతర ప్రయత్నాలకు ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీ రాజ్, గ్రామీణ జలవనరుల శాఖ జీఓఎంఎస్ నెం. 54 ద్వారా పర్చూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి సదుపాయల మెరుగుదలకు రూ.38.74కోట్ల పరిపాలన అనుమతి మంజూరు చేసింది. జల జీవన్ మిషన్ కింద తాగునీరు అందేలా ఈ పనులు చేపట్టనున్నారు. ఈ నిధులతోచిన్నగంజాం, యద్దనపూడి, ఇంకొల్లు,పర్చూరు మండలాల్లోని రాజుబంగారుపాలెం, కటంవారిపాలెం, కొదూరివారి పాలెం, అనంతవరం, సురవరపుపల్లి, యద్దనపూడి, చింతపల్లిపాడు, ఇంకొల్లు, అన్నంబొట్లవారిపాలెం, ఇనగల్లు తన్నీరు వారిపాలెం, పర్చూరు గ్రామాల్లో నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. ఇంకొల్లు గ్రామానికి రూ.9.94 కోట్లు, పర్చూరు గ్రామానికి రూ.10.41 కోట్లు కేటాయించడం విశేషం. గ్రామాల్లో తాగునీఇ కొరత పాత పైపులైన్లు, సరిపడని నిల్వ సదుపాయల సమస్యలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు, మంత్రులతో సమీక్షలు నిర్వహిస్తూ ఈ ప్రతిపాదనలకు ఆమోదం పొందేలా కృషి చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఏలూరి మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సురక్షిత తాగునీరు అందించడమే మా లక్ష్యం అన్నారు. ప్రజల అవసరాలను ప్రభుత్వం ముందుంచి నిరంతరం ప్రయత్నిస్తున్నాం అన్నారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

## మండలాల వారీగా :

చిన్నగంజాం మండలం రాజుబంగారుపాలెం గ్రామానికి చెందిన రూ.4.77 కోట్లు, కాటంవారిపాలెం గ్రామానికి రూ.61.55 లక్షలు, కోదూరువారిపాలెం గ్రామానికి రూ.58.95 లక్షలు, యద్దనపూడి మండలం అనంతవరం గ్రామానికి రూ.1.01 కోట్లు, సురవరపుపల్లి గ్రామానికి రూ.1.10 కోట్లు, యద్దనపూడి గ్రామానికి రూ.2.63 కోట్లు, చింతపల్లిపాడు గ్రామానికి రూ.1.39 కోట్లు, ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామానికి రూ.9.94 కోట్లు, పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెం గ్రామానికి రూ.3.97 కోట్లు, ఇనగల్లు గ్రామానికి రూ.1.46 కోట్లు, తన్నీరువారిపాలెం రూ.81 లక్షలు, పర్చూరు గ్రామానికి రూ.10.40 కోట్లు.

# గంటలో ఇంటికి చేరుకునే లోపే ఘోర బస్సు ప్రమాదం

**- సజీవ దహనమైన తండ్రి కొడుకులు - ఆ కుటుంబంలో విషాద ఛాయలు**





**కొనకనమిట్ల, మార్చి 26, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తూ కుటుంబ సమేతంగా ప్రైవేటు ట్రావెల్ బస్సులో బుధవారం రాత్రి మండలంలోని పెద్దారికట్ల దళిత కాలనీకి చెందిన అంబటి అనిల్(26), ఆరు నెలల కుమారుడు, భార్య సౌజన్యతో కలిసి బయలుదేరారు. గంటలో ఇంటికి చేరుకుంటామనే లోపే 565 జాతీయ రహదారిని మార్కాపురం పలకల క్వారీల సమీపంలో గురువారం తెల్లవారుజామున టిప్పర్ లారీ ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీకొని ఘోర ప్రమాదం జరిగింది. దీంతో బస్సు దగ్ధమై అగ్ని కీలల్లో సజీవదహనమయ్యారు. భార్య ప్రమాదం నుంచి బయటపడిన భర్త అంబటి అనిల్, చిన్నారి బాబు సజీవ దహనం కావడం పట్ల కన్నీరు మున్నీరుగా విలపించడం పలువురిని కంటతడి పెట్టించింది. మార్కాపురం బస్సు ప్రమాద సంఘటన స్థలం వద్ద బంధువుల రోధనలు మిన్నంటాయి. ఆసుపత్రి వద్ద వీరితో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 13 మంది కాలిపోయి బొగ్గుగా మారారు. కుమారుడు పూర్తిగా కాలి గుర్తుపట్టలేని విధంగా బొగ్గు అయ్యారు. కళ్ళ ముందే అగ్నికి ఆహుతి కావటం, భార్య, కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. వీరితో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 13 మంది సజీవదహనమయ్యారు.

# మంగా గ్యాస్ గోడౌన్ తనిఖీ

**- ఆర్‌ఐపై దురుసుగా ప్రవర్తించిన గ్యాస్ సిబ్బంది**




**తాళ్లూరు, మార్చి26, ప్రభాతవార్త**

మండలంలోని తూర్పు గంగవరం లోని మంగా ఇండియన్ గ్యాస్ గోడౌన్ ను గురువారం తహసీల్దార్ బచ్చుల వెంకట రమణారావు తనిఖీ చేశారు. గ్యాస్ కు సంబంధించిన రికార్డు లను పరిశీలించారు. స్టాక్ వివరాలు, డెలివరీ తదితర అంశాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.కాగా ముందు గా వినియోగదారులు పెద్దఎత్తున గోడౌన్ వద్దకు రావడం, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ)సుధీర్ కుమార్ గోడౌన్ వద్దకు వచ్చారు.లోపలకి వెళ్లకుండా సిబ్బంది,అడ్డుకొని దురుసుగా ప్రవర్తించారు.ఆర్ఐను ఐడి కార్డ్ చూపిస్తే లోపలకు వెళ్ళనిస్తామన్నారు. సిబ్బంది ప్రవర్తనతో రెవెన్యూ సిబ్బంది, వినియోగదారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో వీఆర్వో పి. చంద్రశేఖరరావు, సీవో చందు, గ్యాస్ మేనేజర్ ఎస్. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదం పట్ల మంత్రి గొట్టిపాటి దిగ్భ్రాంతి

**- మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం - క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి**

**- అధికారులకు అదేశం**



**అద్దంకి ,మార్చి 26,ప్రభాతవార్త**

మార్కాపురం సమీపంలో జరిగిన బస్సు దగ్ధ ప్రమాద ఘటన పై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్త పరిచారు. ప్రమాద ఘటన పై అధికారులు, స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటికి అధికారులు మంత్రికి సమాచారాన్ని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బస్సులో ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన మంత్రి గొట్టిపాటిమృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని చంద్రశేఖర్



**కనిగిరి, మార్చి 26, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, పార్టీ కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆనందంగా శాంతిసౌభాగ్యాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలని, ప్రతి కుటుంబంసుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, ఐశ్వర్యం నింపాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

# ప్రసన్నాంజనేయస్వామి హుండీ లెక్కింపు



**అద్దంకి , మార్చి 26, ప్రభాతవార్త**

సింగరకొండలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో 41 రోజులు హుండీ ఆదాయము లెక్కింపు జరిగింది. తిరునాళ్ల సందర్భంగా లెక్కింపు కూడా నిర్వహించారు. మొత్తం 24,18,046 పరకామణి ద్వారా స్వామివారి దేవస్థానానికి సమర్పించి నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడు, అమరావతి టెంపుల్ అమరలింగేశ్వర స్వామి దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ రేఖ ఈ కార్యక్రమంలో పరకామణి సందర్భంగా సందర్శించారు. పాలక మండల అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్‌రావు, పాలక మండల సభ్యులు కోనంకి సుబ్బారావు, పద్మజ, ఆకుల కోటేశ్వరమ్మ, ఏల్చూరి వెంకటనారాయణమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుందుర్రు గ్రామంలో పశు వైద్యశిభిరం

**- ప్రారంభించిన ఎఎంసి చైర్మన్**



**సంతమాగులూరు, మార్చి 26,ప్రభాతవార్త**

మండలంలోని కుందుర్రులో గ్రామం లో గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, పొట్టేళ్లు మొదలగు పశువులకు సాధారణ వ్యాధులకు, గర్భకోశ తదితర వ్యాధులకు నివారణకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి(ఎఫ్.ఏ.సి) కె.సూర్యప్రకాష్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖజి.వెంకటరావు విఏఎస్ సంతమగులూరు, డాక్టర్ వి.నాగరాజు,వియల్ ఓ,బి.జమలనాయక్, ఎ హెచ్ ఏలు కె.శ్రీనివాసరావు, ఆర్.బాను నాయక్ , బి.గాలయ్య, ఇతర సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో మంత్రి పర్యటన



**అద్దంకి ,మార్చి 26,ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం జె.పంగులూరు మండలంలోని రామకూరులో ఉదయం 10గంటలకు, కొరిశపాడు మండలంలోని పి.గుడిపాడులో 11గంటలకు, కుర్రావానిపాలెం గ్రామంలో ఉదయం 11.30గంటలకు, పర్యటిస్తారని ఆయా గ్రామాల్లో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని ఆయన క్యాంపు కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# బత్తులవారి పాలెంలో అగ్ని ప్రమాదం

**- 10 వేల రూపాయల వరిగడ్డి దగ్ధం**



**అద్దంకి, మార్చి 26,ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలోని బత్తుల వారిపాలెంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో వై.శ్రీనివాసరావుకు చెందిన రెండు ఎకరాలలోని వరిగడ్డి దగ్ధమైయింది. సమాచారం అందుకున్న అద్దంకి అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అర్పివేశారు. ఈ సంఘటనలో సుమారు 10వేల రూపాయల నష్టం వాటిల్లింది.

# భూ సేకరణకు రైతులు సహకరించాలి - ఎస్.డి.సి

**- కొంగపాడు రైతులతో ప్రత్యేక సమావేశం**

**- నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధం**

**- గిట్టుబాటు ధర ఇవ్వాలని రైతుల వినతి**




**అద్దంకి , మార్చి 26, ప్రభాతవార్త**

కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామమైన మణికేశ్వరం ఎస్సీ సామాజిక వర్గానికి నివాస స్థలాలు కేటాయించేందుకు చేపట్టిన భూ సేకరణ ప్రక్రియపై గురువారం కొంగపాడు రైతులతో స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి కుమారి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణికేశ్వరం ఎస్సీలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఈ భూమిని సేకరిస్తున్నామని, ఇందుకు భూములు ఇచ్చే రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రాజెక్టు పురోగతికి, పేదల సంక్షేమానికి రైతులు సానుకూలంగా స్పందించి సహకరించాలని ఆమె కోరారు.

**ధరపై రైతుల వినతి :**

సమావేశంలో రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ.. ప్రస్తుతం మార్కెట్ ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయని, ప్రభుత్వం నిర్ణయించిన రేటు కంటే బయట విక్రయ ధరలు అధికంగా ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, ప్రస్తుత మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకొని గిట్టుబాటు ధర నిర్ణయించాలని ఎస్.డి.సిని రైతులు కోరారు. దీనిపై ఆమె స్పందిస్తూ.. రైతులు తెలిపిన అభ్యంతరాలను, ధరల వ్యత్యాసాన్ని ఉన్నతాధికారులు, మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, ప్రాజెక్టు సర్వేయర్లు కోటం రాజు,అరుణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అరుణ, రైతులు కొల్లి కోటేశ్వరరావు, హనుమంతరావు, కరి.శీను,గుడిపాటి ఆంజనేయులు,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పొలిటికల్ పార్టీలతో ఆర్డీవో సమావేశం



**చీరాల, మార్చి 26, ప్రభాతవార్త**

చీరాల ఎమ్మార్వో కార్యాలయంలో పొలిటికల్ పార్టీల వారితో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు గురువారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపు మార్పులు, వివిధ అంశాలపై రాజకీయ పార్టీల తోటి మాట్లాడారు. గత సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్లను నియమించమని చెప్పామని, తదుపరి సమావేశంలో ఖచ్చితంగా బీఎల్ఓల లిస్టు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, వేటపాలెం ఎమ్మార్వో గీతా రాణి, వేటపాలెం ఎంపీడీవో రాజేష్, చీరాల మున్సిపల్ కమీషనర్ డేనియల్, తెలుగుదేశం పార్టీ నుండి కీర్తి ప్రసాద్, జనసేన పార్టీ నుండి జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, వేటపాలెం జనసేన మండల అధ్యక్షులు డాక్టర్ ఉగ్గిరాల మార్కండేయులు, వైఎస్సార్‌సీపీ నుండి పట్టణ అధ్యక్షుడు యాతం మేరిబాబు, సీపీఎం పార్టీ నుండి నల్లతోటి బాబురావు, బీఎస్పీ పార్టీ నుండి నేతాజీ భగత్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నుండి షేక్ అలీమ్, ఎంఆర్వో,ఎంపీడీవో, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం



**వేటపాలెం, మార్చి 26, ప్రభాతవార్త**

వేటపాలెం మండలంలోని 216 బైపాస్ రోడ్డు నందు హెల్మెట్ వినియోగంపై చీరాల డీఎస్పీ సూచనల మేరకు వేటపాలెం ఎస్సై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నాడు నిర్వహించారు. వేటపాలెం కటారివారిపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెంజంక్షన్ వద్ద ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ వినియోగం వలన చేకూరు ప్రయోజనాలను వివరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ మన ప్రాణాలకు కవచంగా పని చేస్తుందని, ప్రాణ రక్షణకు హెల్మెట్ తప్పనిసరి అని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలని కోరారు. ప్రజలందరికి హెల్మెట్ పెట్టుకున్న పోలీసులు హెల్మెట్ ఉపయోగాలపై అవగాహన కల్పిస్తూ ప్రాణ రక్షణ తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కి వ్యతిరేకంగా ర్యాలీ



**ముండ్లమూరు, మార్చి 26, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని శంకరాపురం గ్రామంలో డ్రగ్స్ కి వ్యతిరేకంగా పాఠశాల విద్యార్థులు, సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, గ్రామ పెద్దలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, తమ కుటుంబాల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరి, నారాయణస్వామి, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశంలో చమురు కొరతలేదు

## 60 రోజులకు సరిపడా నిల్వలు

### అసత్య ప్రచారంవల్లే ప్రజల్లో ఆందోళన

**న్యూఢిల్లీ, మార్చి 26:** దేశంలో చమురు కొరత లేదని కేంద్రం ప్రకటించింది. 60 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయని, ప్రజల్లో ఆందోళన అవసరం లేదని కేంద్రం తెలిపింది. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీకి ఎలాంటి కొరతా లేదని కేంద్ర పెట్రోలియం, చమురు మంత్రిత్వశాఖ గురువారం వెల్లడించింది. చమురు సరఫరా లేదంటూ జరుగుతున్నది ఉద్దేశపూర్వక ప్రచారమే అని, ఈ ప్రచారం వల్లే వినియోగదారులు ఆందోళనతో ఎక్కువ కొనుగోళ్లకు పాల్పడుతున్నారని తేల్చింది. దేశంలోని అన్ని పెట్రోల్ పంపుల్లో తగినంత చమురు ఉందని, సాధారణంగానే సరఫరా కొనసాగుతోందని కేంద్రం తెలిపింది. ఎక్కడా, ఎలాంటి ఇబ్బంది లేదని, ధరలు కూడా ఎప్పట్లాగే ఉన్నాయని పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వినియోగదారులు పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ కోసం క్యూ కడుతున్న సంగతి తెలిసిందే. పెట్రోల్ సరఫరా లేదని జరుగుతున్న ప్రచారంతో జనాలు బంకుల వ్దద బారులు తీరుతున్నారు. ఈ నేపథ్యంలోనే దేశంలో ఎలాంటి చమురు కొరతా లేదని కేంద్రం తెలిపింది. పెట్రో ఉత్పత్తుల్లో ఇండియా ఐదో స్తానంలో ఉంది. అలాగే, ఆయిల్ రిఫైనరీలో ఇండియా నాలుగో స్థానంలో ఉంది. దేశంలో చమురు తగినంత ఉందని, అలాగే పెట్రో ఉత్పత్తుల్ని 150 దేశాలకు ఎగుమతి చేస్తున్నామని కూడా కేంద్రం తెలిపింది. దేశంలోని ప్రతి రిఫైనరి 100శాతం పని చేస్తోందని, ఇండియాలోని కంపెనీలు 60రోజులకు సరిపడా క్రూడాయిల్ నిల్వలతో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. సరఫరాలో ఎలాంటి లోటూ లేదని, వ్యూహాత్మకనిల్వలతో కలిపి 74రోజులకు సరిపడా చమురు నిల్వలున్నట్లు ప్రకటించింది. 60 రోజులకు సరిపడా నిల్వలుండగా, యుద్ధం ప్రారంభమై 27 రోజులు మాత్రమే అవుతుందని తెలిపింది. ప్రపంచంలో ఎలాంటి పరిణామం ఎదురైనా ప్రతి పౌరుడికి రెండునెలలకు సరిపడా చమురు దేశంలో అందుబాటులో ఉంటుందని చెప్పింది. దేశీయంగా ఎల్పీజీనిల్వలు కూడా తగినంత ఉన్నాయని, ఇక్కడికంపెనీల్లో ఉత్పత్తి కూడా పెంచామని పేర్కొంది. ఇప్పటికే అనేక దేశాల నుంచి కార్గోలద్వారా చమురుదేశానికి రానున్నట్లు తెలిపింది.

**'ఎల్పీజీ ఛార్జిలు వసూలుచేస్తే కఠిన చర్యలు'**

హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగదారుల నుంచి ఎల్పీజీ ఛార్జెస్ లేదా గ్యాస్ ఛార్జెస్ పేరిట అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రస్తుతం దేశంలో ఎల్పీజీ కొరత వేధిస్తున్న సంగతి తెలిసిందే. బహిరంగ మార్కెట్లో ఎల్పీజీ సిలిండర్ దొరకడం లేదు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లకు తీవ్ర కొరత ఏర్పడింది. అందులోనూ హోటళ్లు, రెస్టారెంట్ల వ్యాపారానికి ఇబ్బందిగా మారింది. దీంతో చాలా మంది ఎక్కువ ధర పెట్టి బ్లాక్‌లో సిలిండర్లు కొంటున్నారు. ఈ ధరను ఇప్పుడు హోటళ్లు, రెస్టారెంట్లు వినియోగదారులపై మోపుతున్నాయి. ఫుడ్ బిల్లులో ఐటమ్స్ ధరలు,



జీఎస్టీతోపాటు ఎల్పీజీ ఛార్జెస్ కూడా వసూలు చేస్తున్నాయి. కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లలో ఎల్పీజీ ఛార్జెస్, గ్యాస్ ఛార్జెస్, ఫ్యుయెల్ కాస్ట్ రికవరీ అంటూ అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నాయి. దీంతో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఇకపై ఇలా ఎల్పీజీ




ఛార్జీలు, ఫ్యుయెల్ ఛార్జీలు వసూలు చేయకూడదని రెస్టారెంట్లు, హోటళ్లను సీసీపీఏ (సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ) హెచ్చరించింది. వీటికి చట్టబద్ధమైన అనుమతి లేదని, అలా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. మెనూలో ఆహార పదార్థాలకు ఏ ధర ఉంటుందో అది మాత్రమే చెల్లించాలి. ట్యాక్సులు మాత్రం అదనం. ఒకవేళ వేరే ఛార్జీలు వసూలు చేస్తే వాటికి జరిమానా విధించే వీలుంది.

## పశ్చిమాసియా సంక్షోభంపై నేడు సిఎంలతో ప్రధాని మోడీ భేటీ

### గ్యాస్, చమురు సరఫరాపై చర్చించే అవకాశం



**న్యూఢిల్లీ, మార్చి 26:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో ప్రపంచ దేశాలు గ్యాస్, చమురు సరఫరా నిలిచిపోయింది. భారత్‌తో సహా పలు దేశాల్లో తీవ్ర ప్రభావం కనిపిస్తోంది. భారత్‌లో సైతం గ్యాస్, పెట్రోల్, డీజెల్ కొరత కనిపిస్తోంది. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం కానున్నారు. పశ్చిమాసియా పరిస్థితుల తోపాటు దేశంలో నెలకొన్న తాజా పరిస్థితుల పైనా సిఎంలతో నేరుగా ప్రధాని మోడీ మాట్లాడనున్నారు. రాష్ట్రాల స్థాయి సన్నద్ధత, ప్రతిస్పందన వ్యూహాలను సమీక్షించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రులతో సమావేశంకానున్నారు. 'టీమ్ ఇండియా' విధానం కింద సమన్వయం, ఉభయతారక అంశాలపై ఈ చర్చలో ప్రధానంగా దృష్టి సారించే అవకాశ ముంది.

అయితే ఈ సమావేశంలో ప్రధాని మోడీ ఏం మాట్లాడనున్నారనేది ఉత్కంఠగా మారింది. కాగా. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులతో దేశంలో ఇంధన కొరత నెలకొందని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని, దేశ ప్రజలు ఏ సవాలునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## పెట్రోల్ ధరలు పెంచిన 'నయారా'

### లీటర్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 పెంపు

### ప్రైవేటు చమురు సంస్థపై సోషల్ మీడియాలో విమర్శలు




**న్యూఢిల్లీ, మార్చి 26:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ దేశాల్లో చమురు మంట రగులుతోంది. దేశీయంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా కొరత నెలకొంది. దీంతో ప్రపంచ దేశాలతోపాటు దేశీయంగా కొన్ని రకాల పెట్రోల్ ధరలను ఇటీవల ప్రభుత్వరంగ చమురు సంస్థలు ధరలు పెంచాయి. తాజాగా, ప్రైవేటు చమురు సంస్థ 'నయారా ఎనర్జీ' పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. లీటర్ పెట్రోల్‌పై రూ.5లు, డీజిల్‌పై రూ.3 పెంచింది. తక్షణమే కొత్త ధరలు అమల్లోకి వచ్చాయని నయారా ఎనర్జీ వర్గాలు వెల్లడించాయి. నయారా సంవత్సరానికి 20 మిలియన్ టన్నుల సామర్థ్యంతో భారతదేశపు రెండవ అతిపెద్ద సింగిల్- సైట్ రిఫైనరీ అయిన వడినార్ ఆయిల్ రిఫైనరీని నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా 6,500కు పైగా పెట్రోల్ పంపులు ఉన్నాయి. గత యేడాది 4,50,000 టన్నుల పాలీప్రొపిలీన్‌ప్లాంట్‌తో పెట్రోకెమికల్స్ రంగంలోకి ప్రవేశించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో యుద్ధానికి ముందుబ్యారెల్‌కు 90 డాలర్లకు లభించిన ముడిచమురు, ఇప్పుడు 160 డాలర్లకు చేరింది. ఈ పరిణామాల క్రమంలో భారత్‌లోనూ పెట్రోల్, డీజెల్ ధరలు పెరిగాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ఆహార నాణ్యతపై ప్రయాణికుడి ఫిర్యాదు

## ఐఆర్‌సిటిసికి రూ.10 లక్షల జరిమానా



**పాట్నా, మార్చి 26:** ఒక ప్రయాణికుడి ఫిర్యాదు నేపథ్యంలో, రైల్వే మంత్రిత్వ శాఖ ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ)పై రూ. 10 లక్షల జరిమానా విధించింది. ఈనెల 15న పాట్నా టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో అందించిన ఆహార నాణ్యతపై ఒక ప్రయాణికుడు చేసిన ఫిర్యాదును తీవ్రంగా పరిగణించిన ఇండియన్ రైల్వేస్ ఐఆర్‌సీటీసీపై భారీ జరిమానా విధించింది. రితేశ్ కుమార్ ఈనెల 15న పాట్నా టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించారు. ఆ సమయంలో తమకు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు రావడంతో ఆయన మేనేజర్‌ను పిలిచి ఫిర్యాదు చేశారు. రైలు సిబ్బంది ఆ భోజనాన్ని పరిశీలించారు. రితేశ్ ఈ ఉదంతాన్ని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. దీనిపై రైల్వే మంత్రిత్వ శాఖ స్పందించింది. ఐఆర్‌సీటీసికి రూ.10 లక్షల జరిమానా విధించడంతో పాటు, సంబంధిత కేటరింగ్ సర్వీస్ ప్రొవైడర్‌పై రూ.50 లక్షల జరిమానా విధించింది. అలాగే కాంట్రాక్టును రద్దు చేసినట్లు తెలిపింది. ప్రయాణికుల భద్రత, నాణ్యతే తమ ప్రధాన ప్రాధాన్యతలని ఇండియన్ రైల్వేస్ స్పష్టం చేసింది. కాగా, ఇండియన్ రైల్వేస్ తన రైళ్లలో ప్రతి సంవత్సరం దాదాపు 58 కోట్ల భోజనాలను అందిస్తోందని, అధిక ఛార్జీలకు సంబంధించిన ఫిర్యాదులతో సహా, ఫిర్యాదులు సగటున 0.0008 శాతం మాత్రమే ఉన్నాయని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది.

## రాజ్‌బరి జిల్లా పద్మానదిలో పడిన బస్సు

## 16 మంది మృతి, 20 మంది ఆచూకీ గల్లంతు



**ఢాకా, మార్చి 26:** బంగ్లాదేశ్‌లోని రాజ్‌బరి జిల్లాలో బస్సు ప్రమాదం జరిగింది. పద్మా నదిలో బస్సు పడిన ఘటనలో 16 మంది మృతిచెందారు. సుమారు 20 మంది వరకు ఆచూకీ లేరని తెలుస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ ఫెరీ ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అదుపు తప్పి బస్సు ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బుధవారం సాయంత్రం 5.15 నిమిషాలకు ఈ ఘటన జరిగింది. క్రేన్లసహాయంతో బస్సును నది నుంచి బయటకు తీశారు. ఆ బస్సులో సుమారు 14 మృతదేహాలు ఉన్నట్లు గుర్తించారు. గజ ఈతగాళ్లు ఓ ఇద్దరు మహిళలను రక్షించారు. ప్రతికూల వాతావరణంలో దాదాపు ఆరు గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. మిలిటరీ, పోలీసు సహకారంతో అగ్నిమాపక, కోస్టుగార్డు డైవర్లు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఢాకాకు వెళ్తున్న ఆ బస్సులో సుమారు 40మంది ప్రయాణికులు ఉన్నట్లు భావిస్తున్నారు. దీంట్లో చాలా మంది పిల్లలు ఉన్నారు. ఈద్ సెలవులు ముగిసిన తర్వాత పిల్లలు మళ్లీరాజధానికి వెళ్తున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటన పట్ల విచారణ చేపట్టాలని ప్రధాని తారిక్ రెహ్మాన్ ఆదేశించారు. సుమారు 11 మంది ప్రయాణికులు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారని పోలీసులు చెప్పారు.

## మంటల్లో పశ్చిమాసియా

### ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ నేవీ కమాండర్ మృతి



**టెహ్రాన్, మార్చి 26:** ఇజ్రాయెల్‌తో యుద్ధంలో వరుసగా అగ్రనాయకత్వాన్ని కోల్పోతున్న ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్ ఎలైట్ నావెల్ ఫోర్స్ (నావికా దళం) చీఫ్ అలీరెజా తాంగ్సిరి మరణించాడు. తాము జరిపిన వైమానిక దాడుల్లో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇరాన్ నావికా దళానికి నాయకత్వం వహిస్తున్న టాప్ కమాండర్ అలీరెజాను పోర్ట్ సిటీ అయిన బందర్ అబ్బాస్ వద్ద హతమార్చినట్లు ప్రకటించింది. అలీరెజా ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీలోని నావికా దళ విభాగానికి నాయకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం హార్మూజ్ జలసంధి మూసి ఉన్న సంగతి తెలిసిందే. అసలు ఇరాన్ జలసంధి మూసివేత నిర్ణయం తీసుకోవడానికి గల కారణం అలీరెజానే. అతడు మరణించాడని ఇజ్రాయెల్ ప్రకటించినప్పటికీ, ఇరాన్ మాత్రం దీనిపై ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. 2018 నుంచి అలీరెజా నావికాదళానికి నేతృత్వం వహిస్తున్నాడు. ఆయనను సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ నియమించాడు. ఇరాన్ నావికా దళ సామర్థ్యం పెంచడంలో అతడు కీలక పాత్ర పోషించాడు.

### పేట్రియాట్ క్షిపణులతో అమెరికా దాడులు



**పారిస్, మార్చి 26:** ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ దళాలు దాడులకు కౌంటర్‌గా ఇరాన్ ప్రతిదాడులు ముమ్మరంచేసింది. ఆ దాడులను తిప్పికొట్టేందుకు అమెరికాతో పాటు గల్ఫ్ దేశాలు పాట్రియాట్ క్షిపణులను వాడుతున్నాయి. అయితే ఇరాన్‌తో యుద్ధం మొదలైన మొదటి అయిదు రోజుల్లోనే అమెరికాతో పాటు గల్ఫ్ దేశాలు సుమారు 800 పాట్రియాట్ ఇంటర్‌సెప్టార్ క్షిపణులను వాడినట్లు యురోపియన్ యూనియన్ రక్షణశాఖ మంత్రి ఆండ్రియస్ కుబిలియస్ తెలిపారు. ఇంటర్‌సెప్టార్లను అంతగా వాడారంటే ఆ సంఖ్యను ఉత్పత్తి చేయాలంటే అమెరికాకు ఒక్క ఏడాది కాలం పడుతుందని ఆయన అన్నారు. గణాంకాలను పరిశీలిస్తే ఈ అంశం స్పష్టంగా అర్థమవుతోందన్నారు. అమెరికా ప్రతి ఏడాది సగటును కేవలం 750 పాట్రియాట్ ఇంటర్‌సెప్టార్ క్షిపణులను మాత్రమే ఉత్పత్తి చేయగలదన్నారు.

### యుద్ధవిమానంపై ఇరాన్ దాడి..అంతాఫేక్: అమెరికా

**టెహ్రాన్,మార్చి 26:** అమెరికాకు చెందిన యుద్ధ విమానంపై దాడి చేశామని ఇరాన్ ప్రకటించి ఇందుకు సంబంధించి ఒక వీడియో విడుదల చేసింది. అదంతా ఫేక్ అని అమెరికా చెబుతోంది. తమ విమానం ఏదీ కూలలేదని అమెరికా అంటోంది. ఇరాన్ మీడియా కథనం ప్రకారం గల్ఫ్ దేశమైన ఒమన్ తీరంలో, చాబహార్ పోర్టు వద్ద అమెరికాకు చెందిన ఎఫ్18 యుద్ధ విమానంపై దాడి జరిగింది. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ ఈ దాడి చేసింది. తాము విజయవంతంగా అమెరికా యుద్ధ విమానాన్ని పేల్చేసామని ఇరాన్ ప్రకటించింది. తమ సోషల్ మీడియా ఖాతాలో ఒక వీడియోను కూడా విడుదల చేసింది. ఈ వీడియోలో ఒక యుద్ధ విమానం గాల్లో ఎగురుతుండగా, ఏవో మిస్సైల్స్ వచ్చి విమానాన్ని ఢీకొన్నాయి. ఈ సమయంలో విమానంలోంచి పైలట్ ప్యారాచూట్ సాయంతో కిందకు దూకేశాడు. అయితే, అమెరికా యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ నెలలోనే అమెరికాకు చెందిన ఎఫ్15 యుద్ధ విమానంతోపాటు, ఎఫ్35 అనే మరో స్టీల్త్ జెట్‌ను కూడా పేల్చేసింది. అయితే, ఈ పేలుళ్లను అమెరికా కొట్టిపారేసింది.

### తుర్కియే చమురు ట్యాంకర్‌పై డ్రోన్ దాడి



**ఇస్తాంబుల్, మార్చి 26:** తుర్కియేకి చెందిన భారీ చమురు ట్యాంకర్‌పై నల్ల సముద్రంలో డ్రోన్ దాడి జరగడం కలకలం రేపింది. ఇస్తాంబుల్ సమీపంలోని అత్యంత కీలకమైన బాస్పోరస్ జలసంధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సుమారు 10 లక్షల బ్యారెళ్ల ముడి చమురుతో ప్రయాణిస్తున్న ఎం/టి ఆల్టురా అనే నౌకను ఓ గుర్తుతెలియని డ్రోన్ ఢీకొట్టింది. డ్రోన్ ఢీకొన్న వెంటనే నౌకలో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన తుర్కియే రక్షణ దళాలు వేగంగా స్పందించి మంటలను ఆర్పివేశాయి. ఈ ఘటనలో ఎలాంటి చమురు లీకేజీ జరగలేదని అధికారులు తెలిపారు. ప్రపంచ వాణిజ్యం, చమురు రవాణాలో బాస్పోరస్ జలసంధి అత్యంత వ్యూహాత్మకమైన మార్గం. ఇక్కడ దాడి జరగడం అంతర్జాతీయ నౌకా యాన వర్గాల్లో ఆందోళన నింపింది. ఈ దాడికి ఇప్పటివరకు ఏ సంస్థా బాధ్యత ప్రకటించుకోలేదు.

### ఇరాన్ సుప్రీం లీడర్ పదవి ఆఫర్ చేస్తే వద్దన్నా: ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ దేశ సుప్రీం లీడర్ పదవిని తనకు ఆఫర్ చేశారని, అయితే తాను తిరస్కరించానని అన్నారు. దాదాపు నెల రోజులుగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయని మరోసారి పునరుద్ఘాటించారు. ట్రంప్ వాదనలను టెహ్రాన్ ఇదివరకే ఖండించిన విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ నిధుల సేకరణ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ వింత వాదనను తెరపైకి తెచ్చారు. 'ఇరాన్ దేశానికి అధిపతిగా ఉండే ఉద్యోగం కన్నా తక్కువగా కోరుకునే పదవి మరొకటి లేదు. వారు నన్ను తదుపరి సుప్రీం లీడర్‌గా చేయాలనుకుంటున్నారు. కానీ నేను వద్దు, ధన్యవాదాలు అని చెప్పేశాను అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గత నెలలో జరిగిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నాయకుడిగా ప్రకటించారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి మొజ్తబా బహిరంగంగా కనిపించలేదు. దాడుల్లో ఆయన గాయపడి ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌పై చేపట్టిన ఆపరేషన్‌ను సైనిక విధ్వంసంగా అభివర్ణించిన ట్రంప్, యుద్ధంలో అమెరికా ఘనవిజయం సాధించిందని మరోసారి ప్రకటించారు. మేము ఇరాన్ విషయంలో భారీ విజయం సాధిస్తున్నాం. వారు మాతో చర్చలు జరుపుతున్నారు. ఒప్పందం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆ విషయాన్ని బయటకు చెప్పడానికి భయపడుతున్నారు. సొంత ప్రజల చేతిలో లేదా మా చేతిలో చనిపోతామనే భయంతో వారున్నారని ట్రంప్ పేర్కొన్నారు.

## ఇరాన్ వాసులకు ఆస్ట్రేలియాలో నో ఎంట్రీ!

**కాన్‌బెర్రా, మార్చి 26:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రధాన నిర్ణయం తీసుకుంది. ఇరాన్ నుంచి తమ దేశానికి వచ్చే సందర్శకులపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు ఆస్ట్రేలియా ప్రకటించింది. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపింది. ఆస్ట్రేలియా హోంమంత్రిత్వ వ్యవహారాల శాఖ ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఇరాన్ పాస్‌పోర్ట్ కలిగిన వారు ఆస్ట్రేలియాలోకి ప్రవేశించడానికి అనుమతి లేదని అక్కడి



ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా ఇప్పటికే జారీచేసిన వీసాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ తన సైనిక కార్యకలాపాలను పెంచుతూ ప్రాంతీయ అస్థిరతకు కారణమవుతోందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆస్ట్రేలియా ప్రధాని పేర్కొన్నారు. అమెరికా, ఇతర మిత్రదేశాలతో కలిసి ఇరాన్‌పై అంతర్జాతీయ ఒత్తిడిని పెంచే వ్యూహంలో భాగంగానే ఆస్ట్రేలియా ఈ అడుగు వేసిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఆస్ట్రేలియా ప్రభుత్వం తీసుకున్న ఈ ఆకస్మిక నిర్ణయంతో అక్కడికి వెళ్లాలనుకుంటున్న ఇరాన్ విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపారవేత్తలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆస్ట్రేలియా చర్యపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ఇరాన్‌కు రష్యా డ్రోన్లు, మానవతాసాయం..

**టెహ్రాన్, మార్చి 26:** అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో భీకర యుద్ధం చేస్తున్న ఇరాన్‌కు రష్యా అండగా నిలుస్తోంది. కేవలం మాటలకే పరిమితం కాకుండా. రష్యా ఇప్పుడు ఇరాన్‌కు సైనిక, నిఘా సహాయాన్ని భారీగా పెంచినట్లు పాశ్చాత్య దేశాల ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. డ్రోన్లు, నిత్యావసరాలు రష్యా తన వద్ద ఉన్న డ్రోన్లను (ముఖ్యంగా ఇరాన్ డిజైన్లతో రష్యాలో తయారైన గెరాన్2వంటివి) దశలవారీగా ఇరాన్‌కు పంపిస్తోంది. ఈ నెలాఖరుకు ఈ రవాణా ప్రక్రియ పూర్తికానుంది. యుద్ధం కారణంగా ఇరాన్‌లో ఏర్పడిన ఆహారం, ఔషధాల కొరతను తీర్చడానికి కూడా రష్యా తన వంతుసాయం చేస్తోంది. ఇరాన్‌లోని బుషెహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సమీపంలో మంగళవారం క్షిపణి పడటంతో రష్యా అప్రమత్తమైంది. అక్కడ పనిచేస్తున్న 163 మంది రష్యా సిబ్బందిని (రోసాటమ్ ఉద్యోగులు) సురక్షితంగా ఇరాన్‌ఆర్మేనియా సరిహద్దుకు తరలించింది. ప్రస్తుతం అక్కడకేవలం పరికరాలను పర్యవేక్షించేందుకు కొంతమంది మాత్రమే మిగిలి ఉన్నారు. ఇరాన్ నాయకత్వంతో తమ సంప్రదింపులు నిరంతరం కొనసాగుతున్నాయని, రక్షణ రంగంలోసహకారముంటుందని స్పష్టం చేసింది.

## మెటా, యూట్యూబ్ సంస్థలకు అమెరికా కోర్టు భారీ జరిమానా



**లాస్ ఏంజిల్స్, మార్చి 26:** సోషల్ మీడియాకు యువత బానిసలు అవుతున్నట్లు నమోదు అయిన కేసులో మెటా, యూట్యూబ్ సంస్థలకు అమెరికా కోర్టు భారీ జరిమానా వేసింది. చిన్నతనం నుంచి సోషల్ మీడియాకు బానిసైనట్లు ఓ మహిళ దాఖలు చేసిన కేసులో లాస్ ఏంజిల్స్ జ్యూరీ అసాధారణ తీర్పును వెలువరించింది. ఆ అమ్మాయికి రెండు కంపెనీలు కలిసి సుమారు 6 మిలియన్ల డాలర్ల నష్టపరిహారాన్ని చెల్లించాలని జ్యూరీ తన ఆదేశాల్లో పేర్కొన్నది. సోషల్ మీడియా కంటెంట్ సిగరెట్ల తరహాలో యువతను బానిసలుగా మారుస్తున్నట్లు జ్యూరీ ఆరోపించింది. పిల్లలు, యువకులు సోషల్ మీడియా తప్ప మరో ప్రపంచాన్ని గ్రహించలేకపోతున్నట్లు జ్యూరీ చెప్పింది. సోషల్ మీడియా వల్ల వ్యక్తిగతంగా మనుషులు నష్టపోతున్నారని పేర్కొన్నది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ కంపెనీ యజమానులు.. పిల్లల సంరక్షణ మరిచి తమ సోషల్‌మీడియా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు జ్యూరీ వెల్లడించింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లు మాతృసంస్థ మెటా పరిధిలో ఉన్నాయి, యూట్యూబ్ మాత్రం గూగుల్ ఆధీనంలో ఉన్నది. ఈ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు అన్నీ యువతను ఆకర్షించే రీతిలో తమ ప్రోగ్రామింగ్‌ను తయారు చేసుకున్నట్లు జ్యూరీ పేర్కొన్నది. అడిక్షన్ కేసులో 20 ఏళ్ల అమ్మాయి మానసిక ఆరోగ్యాన్ని సోషల్ మీడియా దెబ్బతీసినట్లు జ్యూరీ వెల్లడించింది. కాలే అనే అమ్మాయికి 6 మిలియన్ల డాలర్లు చెల్లించాలని జ్యూరీ సభ్యులు ఆదేశించారు. ఇలాంటి మీడియా అడిక్షన్ కేసులు ప్రస్తుతం అమెరికా కోర్టుల్లో కొన్ని వందల సంఖ్యల్లో ఉన్నాయి. తాజా తీర్పుతో ఆ కేసులకు ఊతం ఇచ్చినట్లు అవుతుందని నిపుణులు అంటున్నారు. జ్యూరీ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నట్లు మెటా, గూగుల్ సంస్థలు పేర్కొన్నాయి. టీనేజీ యువత మానసిక ఆరోగ్యం చాలా సంక్లిష్టంగా ఉంటుందని, ఒకే ఒక్క యాప్‌తో అవన్నీ లింకు పెట్టడం సరికాదు అని ఆ సంస్థలు వాదించాయి. గూగుల్ ప్రతినిధి మాట్లాడుతూ యూట్యూబ్ గురించి తప్పుగా అర్థం చేసుకున్నారని, యూట్యూబ్ అనేది స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అని, అదేమీ సోషల్ మీడియా సైట్ కాదు అని పేర్కొన్నారు. కాలే అమ్మాయి కేసులో మెటా సంస్థ 70 శాతం, గూగుల్ సంస్థ 30 శాతం జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

## గాలిలోనే 7 గంటలు విమానం చక్కర్లు




**న్యూఢిల్లీ, మార్చి 26:** లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం మార్గమధ్యలో యూటర్న్ తీసుకున్నది. సాంకేతిక లోపం కారణంగా సౌదీ గగనతలంలో వెనక్కి మళ్లింది. ఏడు గంటలు ప్రయాణించిన ఆ విమానం తిరిగి ఢిల్లీకి చేరుకున్నది. ఎయిర్ ఇండియాకు చెందిన ఏ350 విమానం (ఏఐ 111) లండన్‌లోని హీత్రూ విమానాశ్రయానికి వెళ్లేందుకు గురువారం ఉదయం 6.13 గంటలకు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయ్యింది. సుమారు మూడు గంటల పాటు 3,300 కిలోమీటర్లు గాలిలో ప్రయాణించింది. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రభావితమైన సౌదీ అరేబియా గగనతలంపై ఉన్న ఎయిర్ ఇండియా విమానం మరో ఏడు గంటలు ప్రయాణించి లండన్ చేరుకోవాల్సి ఉన్నది. అయితే అనూహ్యంగా అది వెనక్కి మళ్లింది. విమానంలో సాంకేతిక సమస్యల కారణంగా గాలిలో యూ టర్న్ తీసుకున్నది. మరో మూడున్నర నుంచి నాలుగు గంటలపాటు వెనక్కి ప్రయాణించింది. మొత్తం ఏడు గంటల ప్రయాణం తర్వాత గురువారం మధ్యాహ్నం 1.20 గంటలకు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో తిరిగి ల్యాండ్ అయింది. మరోవైపు సౌదీ అరేబియా గగనతలంపై ప్రయాణిస్తున్న సమయంలో విమానంలో పెద్ద శబ్దాలు వినిపించినట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. దీంతో యూ టర్న్ తీసుకుని వెనక్కి వచ్చినట్లు పేర్కొంది. అనుకోని పరిస్థితి కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేసింది. వీలైనంత త్వరలో ప్రయాణికులు లండన్ చేరుకునేలా అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు వెల్లడించింది. అయితే ఢిల్లీకి తిరిగి రావడానికి ఎయిర్ ఇండియా విమానం సుదీర్ఘ మార్గాన్ని ఎందుకు ఎంచుకున్నదో అన్నది తెలియలేదు.



## శీష్‌మహల్‌కోసం కోట్లాది ప్రజాధనం దుబారా

### కేజ్రీవాల్‌పై డిప్యూటి సిఎం ధ్వజం

**న్యూఢిల్లీ, మార్చి 26:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రెహమాన్ డకైత్‌లా ప్రజల సొమ్మును దోచుకున్నారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారిక నివాసం (శీష్ మహల్) పునరుద్ధరణ పనుల కోసం భారీగా ఖర్చు చేశారని ఆరోపించింది. తనను తాను ఓ మహారాజులా భావించుకుంటూ కేజ్రీవాల్ శీష్ మహల్‌ను విలాసవంతంగా తీర్చిదిద్దుకున్నారని మండిపడింది. ఈ మేరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి పర్వేశ్ వర్మ మాట్లాడుతూ ఆప్ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ పై సంచలన ఆరోపణలుచేశారు. ఇటీవల వచ్చిన ధురంధర్ సినిమాలోని విలన్ రెహమాన్ డకైత్ ప్రజలను ఎలా దోచుకుంటాడో, కేజ్రీవాల్ కూడా తన విలాసవంతమైన భవనం కోసం ప్రజాధనాన్ని దోచుకున్నారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజలు ఆక్సిజన్, ఆసుపత్రి బెడ్ల కోసం ఇబ్బందులుపడుతుంటే కేజ్రీవాల్ మాత్రం కోట్ల రూపాయలతో తన ఇంటిని ఆధునికీకరించుకున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా, శీష్ మహల్ కోసం చేసిన ఖర్చుల వివరాలతో ఉన్న ఓ భారీ రసీదుల రోల్‌ను ఆయన సభలో ప్రదర్శించారు. రూ.36 లక్షల సోఫాలు, రూ.1.05 కోట్ల విలువైన టేబుళ్లు కొన్నారంటూ వివరాలు చదివి వినిపిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. కేవలం ఢిల్లీలోనేకాకుండా పంజాబ్ లోకూడా మరో శీష్‌మహల్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. సీఎం నివాస నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘించారని, అంచనా వ్యయంకన్నా 342 శాతం అధికంగా ఖర్చు చేశారని కాగ్ నివేదికపై ఈ చర్చ జరగడం గమనార్హం.

## రాహుల్ కంటే ప్రియాంక బెటర్: రిజిజు



**న్యూఢిల్లీ, మార్చి 26:** లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కంటే ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా మెరుగైన ఎంపిక అయి ఉండేవారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీకి ఇంకా రాజకీయ పరిణతి రాలేదని ఆయన విమర్శించారు. గురువారం ఢిల్లీలో జరిగిన 'టైమ్స్ నౌ సమ్మిట్ 2026'లో మాట్లాడుతూ రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యవహరించే తీరు, అంశాలను లేవనెత్తే విధానంలో విపక్ష నేతకు ఉండాల్సిన గంభీరత కనిపించడం లేదని రిజిజు అన్నారు. రాహుల్ గాంధీలో రాజకీయ పరిపక్వత లోపించిందని నేను భావిస్తున్నానని ఆయన అన్నారు. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడమే కాకుండా, నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడంలో విపక్ష నేత పాత్ర కీలకమని, కానీ రాహుల్ గాంధీలో అది కొరవడిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక గాంధీకి రాజకీయాలపై మంచి అవగాహన ఉందని, ప్రజలతో కలిసిపోయే నైపుణ్యం ఆమెకు ఎక్కువగా ఉందని రిజిజు అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఆమె విపక్ష నేతగా ఉండి ఉంటే, సభలో చర్చలు మరింత అర్థవంతంగా సాగి ఉండేవని అన్నారు. అయితే, రిజిజు వ్యాఖ్యల వెనుక రాజకీయ వ్యూహం ఉందని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. రాహుల్ గాంధీ ఇమేజ్‌ను దెబ్బతీయడంతో పాటు, గాంధీ కుటుంబంలో విభేదాలు సృష్టించేందుకే బీజేపీ నేతలు ఉద్దేశపూర్వకంగా ప్రియాంక పేరును తెరపైకి తెస్తున్నారని విమర్శిస్తున్నాయి. విపక్ష నేత విషయంలో రిజిజు చేసిన ఈ పోలిక జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.

27-3Pg6exHMNWJQE 10_27-3Pg6exHMNWJQE.qxd 26/Mar/26 10:41 PM Page 1



# తిరుమల సమాచారం

## నేడు శ్రీరామ నవమి ఆస్థానం



తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో శ్రీరామ నవమి ఆస్థానం నేడు వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా నేటి సాయంత్రం హనుమంత వాహన సేవ, రాత్రి 9-10 గంటల మధ్య బంగారు వాకిలిలో ఆస్థానం నిర్వహిస్తారు. మరుసటి రోజు సీతారాముల పట్టాభిషేక ఆస్థానం ఉంటుంది. ఇది చైత్ర శుద్ధ నవమి నాడు జరుపుకునే ప్రధాన ఉత్సవం. దీనికి ముందు సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు హనుమంత వాహన సేవ తిరుమలలో నిర్వహిస్తారు. ఆస్థానం సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామ జనన ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు.

పట్టాభిషేక ఆస్థానం: శ్రీరామనవమి మరుసటిరోజు శనివారం రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు తిరుమల ఆలయంలో పట్టాభిషేక ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామచంద్రుని పట్టాభిషేక ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు. ఇందుకోసం ఆలయాన్ని సర్వాంగసుందరంగా ఫల, పుష్పాలతో, వివిధ రకాల కూరగాయలతో అలంకరిస్తారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం



తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు తమవంతుగా విరాళాలు అందిస్తున్నారు. భూరీ విరాళాలిస్తున్న దాతలు పలు ట్రస్ట్‌లకు ఇస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ది చెన్నై షాపింగ్ మాల్ అధినేత మర్రి వెంకటరెడ్డి, మర్రి రిటైల్ లిమిటెడ్ సంస్థ పేరిట టిటిడి శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు కోటి రూపాయలు విరాళంగా అందించారు. టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.



## టిటిడి ట్రస్ట్‌లకు రూ.60 లక్షలు విరాళం

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పథకాలకు పలువురు దాతలు విరాళాలిచ్చారు. గురువారం ఉదయం పలువురు దాతలు తమవంతుగా విరాళాలను వివిధ పథకాలకు అందించారు. వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు పలువురు దాతలు రూ.60 లక్షలు విరాళంగా అందజేశారు. చెన్నైకు చెందిన రేవతి విశ్వనాథ్ రూ.40 లక్షలు విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన వి.శ్రీ భవేశ్ చౌదరి రూ.10,07,777 విరాళంగా అందించారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన పొనకల నాగేంద్ర రావు రూ.10 లక్షలు విరాళం డిడిలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు.



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి తెలియకుండా రుచిగా శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాల ట్రస్ట్‌కు దాత విరాళమిచ్చారు. గురువారం ఉదయంటిటిడి చైర్మన్ బిఆర్ నాయుడును కలిసి హైదరాబాద్‌కు చెందిన లియాన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత కంది ఆశోక్ కుమార్ విరాళం అందజేశారు.



## తిరుమలలో 30 నుండి శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 30 నుండి ఏప్రిల్ 1 తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. మార్చి 30వ తేదీన ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

రెండవరోజు మార్చి 31న శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామివారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు.

చివరిరోజు ఏప్రిల్ 01న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి "వసంతోత్సవ"మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు మూడురోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను, మార్చి 31న అష్టదళ పాద పద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది.

# బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష అందజేత
- వైకాపా జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



మార్కాపురం ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్ వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం టౌన్, మార్చి 25, ప్రభాతవార్త: మార్కాపురం వద్ద గురువారం తెల్లవారుఝామున జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వైకాపా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాదం సంఘటన తెలుసుకున్న వెంటనే ఆయన మార్కాపురం చేరుకుని ప్రమాద ఘటనా స్థలాన్ని సందర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. మృతులకు సంతాపం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. కర్నూలులో, మార్కాపురంలో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. ఈ ప్రమాదాల్లో గాయపడి కోలుకోలేని కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. మార్కాపురం వైద్యశాలలో సరియైన సౌకర్యాలు లేకపోవడంతో 20 మందికి పైగా క్షతగాత్రులను ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు. అదే మార్కాపురంలో మెడికల్ కళాశాల ఉంటే ఇటువంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. దూరదృష్టితోనే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభు త్వం వాటిని పట్టించుకోలేదన్నారు. మార్కాపురం వైద్యశాలలో అన్ని సౌకర్యా లుంటే క్షతగాత్రులను తరలించే పరిస్థితి ఉండేది కాదని ఆయన స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20లక్షల చొప్పున పరిహారం అందజేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. గాయ పడిన వారికి కూడా మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు ప్రభుత్వం సహాయమందించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టిచర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, మైనార్టీ నాయకులు షంషీర్ అలీబేగ్ పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి



విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో టిప్పర్, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత విషాదకరమని వైయస్ జగన్ అన్నారు. ఈ దారుణ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదం అత్యంత విషాదకరమైందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన అన్ని విధాల సహాయం అందించాలని కోరారు. గాయపడిన వారిని సమీపంలోని మెరుగైన ఆసుపత్రులకు తరలించి, ప్రత్యేక వైద్య బృందాలతో చికిత్స అందించాలన్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం ప్రకటించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటన రాష్ట్రాన్ని కలిచివేసిందని, ఇలాంటి దుర్ఘటనలు ఇకపై జరగకుండా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని వైయస్ జగన్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజధాని అమరావతిపై సమగ్ర విధానం రూపొందించాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్



విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్టబద్ధం చేయటం కోసం ఈనెల 28వ తేదీన అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరుగుతున్న సందర్భంగా రాజధానిపై సమగ్ర విధానం రూపొందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు. గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని రాజధానికి చట్టబద్ధత కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆలస్యమైంది. కేంద్రం ఇప్పటికే 12 సంవత్సరాలు జాప్యం చేసింది. ఇప్పుడైనా తీర్మానం అవసరమే. 2014లో రాజధానిపై ప్రత్యేకంగా కేంద్రీకరించినా ఒక్క అడుగు కూడా ముందుకు కదలని కారణంగా చివరకు దాని అస్తిత్వమే ప్రమాదంలో పడిన అనుభవం నుండి రాష్ట్ర ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలి. ఆచరణ సాధ్యం కాని మెగా ప్రాజెక్టులు, మాస్టర్ ప్లాన్లు చేపట్టి చివరికి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం, ఆ భారాన్నంతా ప్రజలపై మోపటం సమ్మతం కాదు. రాష్ట్ర విభజన అనంతరం రాజధానిని నిర్మించే బాధ్యత కేంద్రంపై ఉన్నది. కానీ కేంద్రం ఆ బాధ్యత నుండి తప్పుకొని అప్పులు ఇప్పించేందుకు మాత్రమే పరిమితమవుతున్నది. అందువల్ల అసెంబ్లీలో ప్రత్యేక నిధుల కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. అలాగే గతంలో అసెంబ్లీ ఆమోదించిన 29 గ్రామాలనే క్యాపిటల్‌గా వేగంగా ఒకే దశలో రాజధానిని నిర్మించాలి. దాన్నే రాజధానిగా చట్టబద్ధం చేయాలి. అమరావతి చుట్టూ అభివృద్ధి అయ్యే మిగతా ప్రాజెక్టులన్నీ రాజధాని చట్ట పరిధి నుంచి విడగొట్టాలి. ఇప్పటికే భూ సమీకరణ కింద రైతుల నుండి తీసుకున్న భూములన్నిటికీ చట్ట ప్రకారం ప్లాట్లు, పెన్షన్లు, ఇతర వాగ్దానాలు అమలు చేయడంపై కేంద్రీకరించాలి. ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ శాసనసభ్యులు కూడా ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరై గతంలో తాము చేసిన పొరపాటును దిద్దుకొని ఈ తీర్మానాన్ని బలపరచాలని సిపిఎం కోరుతున్నదన్నారు. అమరావతి అభివృద్ధితోపాటు రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యతగా నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలి. విభజన చట్టంలోని హామీలన్నీ త్వరితగతిన అమలు చేయాలి. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం భరించాలని అనే అంశాలను అమరావతికి చట్టబద్ధత కోసం చేసే తీర్మానంలో పరిగణనలోనికి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి చేసింది.

# ఇంటర్ సెకండియర్ కొత్త సిలబస్ లీక్ కేసు నమోదు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఇంటర్ సెకండ్ ఇయర్ కొత్త సిలబస్ లీక్ వ్యవహారంలో కేసు నమోదైంది. తెలుగు సంస్కృత అకాడమీ డిప్యూట్ డైరక్టర్ కోటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్‌లో ప్రభుత్వం కొత్త సిలబస్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. తెలుగు అకాడమీ, ఇంటర్ బోర్డు నుంచి సిలబస్ విడుదల చేయకముందే సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులో న్యూ సిలబస్ పిడిఎఫ్ క్లిప్పింగ్స్ ప్రత్యక్షమయ్యాయి. కొత్తగా ప్రవేశపెడుతున్న సెకండ్ ఇయర్ కెమిస్ట్రీ, ఫిజిక్స్ సిలబస్ లీక్ అవడంపై విజిఎస్ పబ్లిషర్స్‌కు తెలుగు అకాడమీ నోటీసులు ఇచ్చింది. కొత్త సిలబస్ బుక్స్ ప్రింటింగ్‌కు ముందే కెమిస్ట్రీ, ఫిజిక్స్ సిలబస్ పిడిఎఫ్‌లు లీకయినట్లు గుర్తించింది. దీంతో తెలుగు, సంస్కృత అకాడమీ డిప్యూటి డైరక్టర్ కంప్లైంట్ చేయడంతో సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పాఠ్యపుస్తకాలు ముద్రించకముందే పిడిఎఫ్‌లు సామాజిక మాధ్యమాల్లో రావడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. విజిఎస్‌కు ఇచ్చిన వర్క్ఆర్డర్‌ను రద్దు చేయాలని తెలుగు, సంస్కృత అకాడమీ డైరెక్టర్ రంజిత్ బాషాను ఆదేశించింది. విజిఎస్ వద్ద నుంచే పిడిఎఫ్‌లు లీకైనట్లు తేలడంతో ఆ సంస్థపై క్రిమినల్ కేసు పెట్టాలని పేర్కొంది.



ఒంగోలుకు తరలించిన క్షతగాత్రులను పరామర్శించి భరోసా ఇస్తున్న జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి

# బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం

## ఒంగోలు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి

ఒంగోలు, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి: మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని ఒంగోలు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి భరోసా ఇచ్చారు. మార్కాపురం ప్రభుత్వ వైద్యశాల నుంచి మెరుగైన వైద్య సేవల కోసం ఒంగోలు జిల్లా వైద్యశాలకు తరలించిన క్షతగాత్రులను జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు పూర్తిగా కోలుకునేవరకు ప్రభుత్వం మెరుగైన వైద్యసేవలందిస్తుందన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ దుర్ఘటన బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడంతో పాటు అన్ని విధాలా ఆదుకునేలా చర్యలు చేపట్టిందన్నారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకునేవరకు ప్రభుత్వం సహాయమందిస్తుందన్నారు. బాధితులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అందరూ త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. క్షతగాత్రులను పరామర్శించిన వారిలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, జిల్లా అధికారులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ముమ్మర వాహన తనిఖీలు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నివారించడం, అక్రమ రవాణాను అడ్డుకోవడం, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఆదేశాల మేరకు జరుగుతున్న తనిఖీల సందర్భంగా అన్ని రకాల వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి, పొల్యూషన్ మరియు ఇన్సూరెన్స్ వంటి కీలక పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై, ముఖ్యంగా హెల్మెట్ ధరించని వాహనదారులపై భారీగా చలాన్లు విధించారు.

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి, వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు కఠిన కేసులు నమోదు చేశారు. గంజాయి, మద్యం మరియు ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా జరగకుండా వాహనాల డిక్కీలను, అనుమానాస్పద వ్యక్తుల బ్యాగులను తనిఖీ చేశారు. ప్రజల రక్షణే పోలీసుల ప్రాధాన్యత అని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ గారు కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం

# వేసవి సెలవుల్లోనే ప్రణాళికలు!

- తక్కువ సమయంలోనే గోవిందుని దర్శనభాగ్యం
- ఏఐ అమలులో వేగంగా అడుగులు



తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: "ఏడుకొండల వాడా గోవిందా... ఆపదమొక్కులవాడా గోవిందా.. నామంతో తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది సామాన్యభక్తులకు తక్కువ సమయంలో సంతృప్తికరంగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఈ విషయంగా ఇప్పటికే భక్తుల నుండి ముఖాముఖిగా సిఎం చంద్రబాబునాయుడుకు విన్నవించిన మేరకు త్వరలోనే ఈ దిశగా అడుగులేయనున్నారు . టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు సారథ్యంలోని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, పాలకమండలి ఏఐ(కృత్రిమ మేధ) టెక్నాలజీ అమలు చేస్తున్నారు. ఈవిధానంలో తొలుత భక్తుడి ముఖగుర్తింపు రికార్డు చేసిన తరువాత ఓ కియోస్క్ నుండి బార్‌కోడ్ రశీదు టోకెన్ వస్తుంది. అందులో భక్తుడి వివరాలు, దర్శనం సమయం ఉంటుంది. నిర్దేశిత సమయానికి భక్తులు క్యూలైన్‌లో ప్రవేశిస్తే ముఖ గుర్తింపు ఆధారంగా స్వయంచాలికమైన (ఆటోమేటిక్‌గా) గేటు తెరచుకుంటుంది. ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలన చేసిన టిటిడి ఇప్పుడు సిఎం సూచనలతో మరింత త్వరగా అమలుచేయనుంది. సామాన్యభక్తులకు వీలైనంత వరకు ఐదారుగంటల్లోనే ఆ దేవదేవుని దర్శనం చేయించాలని అధికారుల ఆలోచన. సాధారణ రోజుల్లోనే తిరుమలకు 90వేలమంది వరకు భక్తులు వస్తున్నారు. వీరిలో 40వేల మందిపైగా భక్తులు ఆన్‌లైన్‌లో దర్శనాలు, ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు, కాలినడక భక్తులు ఇలా ఉన్నారు. వీరంతా నిర్దేశిత సమయానికి క్యూలైన్లోకి ప్రవేశిస్తే నాలుగుగంటల్లోపే ఆనందనిలయంలోనికి చేరుకుని ఏ దివ్యమంగళరూపాన్ని దర్శించుకుంటున్నారు. భక్తులు మహాలఘులో ఆ శ్రీవారిని సంతృప్తికరంగా దర్శనం చేసుకుంటుండటం విశేషం. ఆలయంలోపల కూడా భక్తులను లాగడం గానీ, ముందుకు తోయడంగానీ అలాంటి రగడ లేదు. రోజువారీగా మరింత సంతోషంగా స్వామివారిని చూసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానమ్ పాలకమండలి చూస్తోంది. ఆలయంలోపల టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు, సంతోషకర దర్శనం చేయించడంలో పాలకమండలి, అదఇకారులు సఫలీకృతులయ్యారు. భక్తులు సంతోషంగా, తృప్తిగా అన్నప్రసాదాలు స్వీకరించేలా తయారీ విధానంలో నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చారు.

ఇక రానున్న రోజుల్లో ఇష్టదైవమ్ శ్రీవారిని సామాన్యభక్తులు వీలైనంత సులభంగా, సంతోషంగా చేసుకునేలా చూడాలనేది అధికారుల యాక్షన్ ప్లాన్. క్యూలైన్లలో సామాన్యభక్తులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్లలో నిరంతరాయంగా నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు, పాలు, టీ, తాగునీరు అందించేలా చూస్తున్నారు. వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ దేశం నలుమూలల రాష్ట్రాల నుండి వచ్చే స్వామివారి సేవకులకు ఏమేరకు సంతోష దర్శనమ్ చేయించగలుగుతామనే దిశగా ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆలోచన చేస్తున్నారు. భక్తుల్లో తాను సేవకుడిగా పనిచేస్తానని ఆయన పనితీరు మారింది.

## ప్రేమ వివాహం... భర్తతో ఇష్టపూర్వకంగా జీవించడం

# అక్రమ నిర్బంధం కిందకు రాదు

## హైకోర్టు విస్పష్ట తీర్పు



విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రేమ వివాహం చేసుకుని భర్తతో ఇష్టపూర్వకంగా జీవించడం అక్రమ నిర్బంధం కిందకు రాదని హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. మేజరయిన యువతికి ఎవరితో ఉండాలో స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే హక్కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి విషయాల్లో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసినా వర్తించదని తేల్చిచెప్పింది. తమ కుమార్తెను ఓ వ్యక్తి అక్రమంగా నిర్బంధించారని తల్లిదండ్రులు కోర్టులో నివేదించారు. ఆ యువతిని కోర్టు ముందు హాజరుపరిచేలా ఆదేశించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. ఎవరితో ఉండాలో నిర్ణయం తీసుకునే హక్కు ఆ యువతికి ఉంటుందని తెలిపింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ తుహిన్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. గుంటూరు జిల్లా పెద్దగొట్టిపాడు గ్రామానికి చెందిన బి.ఆనందబాబు కూలి పనులు చెసుకునే వారు. ఆయనకు ఇంజనీరింగ్ రెండో ఏడాది చదువుతున్న ఓ కుమార్తె ఉంది. తమ కుమార్తెను అక్రమంగా తమ అనుమతి లేకుండా నిర్బంధించాడంటూ పల్నాడు జిల్లా యడ్లపాడు మండలానికి చెందిన ఓ యువతి తల్లిదండ్రులు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ఆ యువతిని కోర్టులో హాజరుపరిచేలా పోలీసులను ఆదేశించింది. దీంతో పోలీసులు ఆ యువతిని కోర్టులో హాజరుపరిచారు. ఈ విషయంపై యువతిని వివరాలు అడగగా తాను మేజర్ అని తెలిపింది. తన తల్లిదండ్రులు కోర్టులో వేసిన పిటిషన్ ఆధారంగా న్యాయవాదులు పలు ప్రశ్నలు వేశారు ఆనంద్‌బాబు అనే వ్యక్తి తనను బలవంతంగా తీసుకువెళ్లిపోయారా అని ప్రశ్నించారు. దానికి ఆ యువతి లేదని సమాధానం ఇచ్చింది. ఆనందబాబుతో తాను ప్రేమలో ఉన్నందున కలిసి జీవించాలి నిర్ణయించుకున్నానని యువతి స్పష్టం చేసింది. అందుకోసం అతన్ని పెళ్లి చేసుకోడానికి ఇష్టపూర్వకంగా తానే వెళ్లానన్నారు. ఇద్దరమూ చర్చిలో పెళ్లి చేసుకున్నామన్నారు. తాను పూర్తిగా ఇష్టపడే ఆనందబాబుతో జీవిస్తున్నానని తెలిపింది. యువతి సమాధానాలు విన్న తల్లిదండ్రులు కుమార్తెతో మాట్లాడాలని భావించారు. దాంతో కోర్టు అనుమతి తీసుకుని కుమార్తెతో మాట్లాడారు. అయినా యువతి తన భర్తతో జీవించాలనే నిర్ణయం తీసుకున్నట్లు కోర్టుకు నివేదించింది. అయితే యువతి మైనర్‌గా ఉన్నప్పుడు ఆనందబాబు గర్భవతిని చేశాడని, అలా జరిగిన వెంటనే ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేసినా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇరువురి నుంచి వాదనలు విన్న ధర్మాసనం తన తుది నిర్ణయాన్ని వెల్లడించింది. ఎవరితో కలిసి ఉండాలనే నిర్ణయం మేజర్ అయిన యువతికి తీసుకునే హక్కు ఉంటుందని, దానిని ఎవరూ తప్పుబట్టేందుకు లేదని కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించింది. అలానే ఇలాంటి విషయాల్లో హెబియస్ కార్పస్ పిటిషన్ పని చేయదని తేల్చి చెప్పింది. యువతి మైనర్‌గా ఉన్నప్పుడు జరిగిన విషయంపై అభ్యంతరం ఉంటే చట్టప్రకారం ఇతర మార్గాలను అనుసరించాలని సూచించింది. అలాగే యువతి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.

27-3Pg7exHMNWJQE 11_27-3Pg7exHMNWJQE.qxd 26/Mar/26 10:56 PM Page 1



# రాజధాని అమరావతి రెండవ దశ మాస్టర్ ప్లాన్ బాధ్యత సింగపూర్ కంపెనీకే!

## - మాస్టర్ ప్లాన్‌తో పాటు, ఆర్థిక ప్రణాళికనూ ఒకేసారి సిద్ధం చేయాలని క్రడా నిర్ణయం



అమరావతిలో క్రడా భవనం

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రెండవ దశ మాస్టర్ ప్లాన్‌ను సంసిద్ధం చేస్తోంది. ఈ దిశలో కార్యచరణ చేపట్టింది. 2వ దశ మాస్టర్ ప్లాన్ రూపకల్పన బాధ్యతను సింగపూర్‌కి చెందిన సుర్బానా జురాంగ్ సంస్థకుబాధ్యతను రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(సీఆర్‌డీఏ) అప్పగించింది.6 నెలల్లో 2వ దశ మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేయాలని సీఆర్‌డీఏ గడువు విధించింది. రాజధాని అమరావతి 2వ దశకు మాస్టర్ ప్లాన్‌తో పాటు, ఆర్థిక ప్రణాళికనూ ఒకేసారి సిద్ధం చేయాలని సీఆర్‌డీఏ నిర్ణయిం చింది. అమరావతి విస్తరణ ప్రణాళికలో భాగంగా 2వ దశలో మొత్తం 709 చదరపు కి.మీ. ప్రాంతానికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తుంది. ఈ పరిధిలో మొత్తం 50 గ్రామాలు ఉన్నాయి. వాటిలో కేవలం 7 గ్రామాల్లో ఇప్పటికే భూ సమీకరణ నోటిఫికేషన్ జారీ చేశారు. మిగతా ప్రాంతంలో వచ్చే ప్రాజెక్టుల్ని బట్టి ఎక్కడ అవసరమైతే అక్కడ భూ సమీకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాకపోతే రాజధాని మాస్టర్‌ప్లాన్‌ను మాత్రం మొత్తం 709 చదరపు కి.మీ. ప్రాంతానికి ముందుగానే రూపొందించాలని భావిస్తున్నారు.ఇటీవల గ్లోబల్ టెండర్లు పిలిచిన సీఆర్‌డీఏ మాస్టర్‌ప్లాన్ రూపకల్పన బాధ్యతను సుర్బానా జురాంగ్ సంస్థకు, మౌలిక వసతుల రూపకల్పన బాధ్యతలు ఆర్వీ అసోసియేట్స్‌కు, ఆర్థిక ప్రణాళిక బాధ్యత నైట్‌ఫ్రాంక్ కన్సల్టెన్సీ సంస్థకు అప్పగించింది. రాజధాని తొలి దశకు మాస్టర్ ప్లాన్‌ను సుర్బానా జురాంగ్, తొలి దశ మౌలిక వసతుల ప్రణాళికను ఆర్వీ అసోసియేట్స్ సంస్థలే రూపకల్పన చేశాయి. మౌలిక వసతుల ప్రణాళిక రూపకల్పనకు ఆర్వీ అసోసియేట్స్‌ని కన్సల్టెన్సీ సంస్థగా ఎంపిక చేసింది. రాజధాని 2వ దశ ఆర్థిక ప్రణాళిక బాధ్యతను నైట్ ఫ్రాంక్ కన్సల్టెన్సీకి అప్పగించింది. అమరావతి భౌగోళిక స్వరూపం, ఇక్కడి పరిస్థితుల పై ఆ 2 సంస్థలకు కూడా పూర్తి అవగాహన ఉండటం 2వ దశ మాస్టర్‌ప్లాన్‌ని వేగంగా, సమగ్రంగా రూపొందించేందుకు దోహదం చేస్తుంది అని సీఆర్‌డీఏ (క్రడా)భావిస్తోంది. తొలి దశలో రాజధాని అమరావతికి 217 చదరపు కి.మీ. ప్రాంతానికి సుర్బానా జురాంగ్ సంస్థ మాస్టర్‌ప్లాన్ రూపొందించింది 2015 మే 25న రాజధాని మాస్టర్‌ప్లాన్‌ను, 2015 జులై 20న సీడ్ కేపిటల్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను సుర్బానా జురాంగ్ రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. మళ్లీ 11 ఏళ్ల తర్వాత రాజధాని 2వ దశకు మాస్టర్‌ప్లాన్ రూపొందించింది.ఏ ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలు, ప్రాజెక్టులు, డెవలప్మెంట్ నోడ్‌లు ఏర్పాటు చేయాలి వంటి స్పేషియల్ ప్లానింగ్‌తో పాటు, ట్రంక్ రోడ్లు, రవాణా, తాగునీరు, మురుగునీటి పారుదల వ్యవస్థ, విద్యుత్ సదుపాయం వంటి మౌలిక వసతుల ప్రణాళికలను సిద్ధం చేస్తారు. ప్రస్తుతం భూ సమీకరణ చేస్తున్న 7 గ్రామాలకు వివరణాత్మక మాస్టర్‌ప్లాన్, మిగతా 43 గ్రామాలకు సంబంధించిన ఇండికేటివ్ ప్లాన్‌ని సుర్బానా జురాంగ్ రూపకల్పన చేస్తుంది. రాజధాని 2వ దశలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ వంటివి ఏర్పాటు చేయనున్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు అనేక ప్రాజెక్టులకు తగ్గట్టు ఇప్పుడే మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. రాజధాని అమరావతిని రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ప్రాజెక్టుగా రూపొందించింది. ప్రస్తుతం వివిధ సంస్థల నుంచి రుణాలు తీసుకొచ్చి రాజధానిని నిర్మిస్తున్నా భవిష్యత్తులో రాజధానిలో ప్రభుత్వం వద్ద మిగిలే భూముల్ని విక్రయించడం, వివిధ పన్నులు, వనరుల ద్వారా సమకూరే నిధులతో రుణాలు తీర్చాలన్నదే లక్ష్యం. రాజధాని 2వ దశకు కూడా అదే సూత్రాన్ని అమలు చేయనున్నారు. రాజధాని విస్తరణకు అవసరం అయ్యే మూలధన వ్యయం, దానికి అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణ ప్రణాళికను రూపొందించే బాధ్యతను నైట్ ఫ్రాంక్ సంస్థకు అప్పగించారు. భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు స్థలాలు కేటాయించగా సీఆర్‌డీఏకి వచ్చే భూముల్ని విక్రయించడం, జాయింట్ డెవలప్‌మెంట్, దీర్ఘకాలిక లీజు వంటి నమూనాల ద్వారా ఆర్థిక వనరుల సమీకరణకు ప్రణాళిక సిద్ధం చేయనున్నారు. ప్రస్తుత రాజధానిని ఆనుకుని ఉత్తరాన కృష్ణా నది నుంచి దక్షిణాన అవుటర్ రింగ్ రోడ్డు వరకు, తూర్పున చెన్నై- కోల్‌కతా నేషనల్ హైవే వరకు ఉన్న ప్రాంతానికి మాస్టర్‌ప్లాన్ తయారు చేస్తున్నారు. రాజధాని 2వ దశలో ప్రస్తుతం భూసమీకరణ చేస్తున్న 7 గ్రామాల్లో ప్రభుత్వ, దేవాదాయ భూములు, చెరువులు, కుంటలు వంటివి అన్నీ కలిపి మొత్తం 20,494 ఎకరాలున్నాయి. మిగతా 43గ్రామాల్లో 1,54,853 ఎకరాల విస్తీర్ణం ఉంది. మొత్తంగా 2వ దశలో 1,75,347 ఎకరాలకు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తారు. రాజధాని అమరావతి తొలి దశ మాస్టర్ ప్లాన్‌ని నవ నగరాల కాన్సెప్ట్‌తో రూపకల్పన చేశారు. వాక్ టు వర్క్ అన్న నినాదంతో హరిత, నీలి నగరంగా అమరావతిని సిద్ధం చేస్తున్నారు. మొత్తం రాజధాని ప్రాంతంలో 30 శాతం పైగా ప్రాంతంలో హరిత వనాలు, జలాశయాలు, కాలువలు కూడా అభివృద్ధి చేస్తున్నారు. కొత్తగా విస్తరించే ప్రాంతాలు అన్నీ తొలి దశతో అనుసంధానించేలా అదే స్థాయిలో మౌలిక వసతులు కల్పించేలా ప్లాన్ రూపొందించనున్నారు.



# ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ బిల్లు ప్రపంచంలో ఇండియాను అగ్రగామిగా చేస్తుంది

## - చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: భారత ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశ పెట్టిన "ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ బిల్లు" ఇండియాను ప్రపంచంలో అగ్రగామిగా నిలబెడుతుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. మునుపటి వ్యవస్థలోని ప్రధాన లోపాలను పరిష్కరిస్తుందన్నారు. భారతీయ, విదేశీ కోర్టుల మధ్య సమన్వయాన్ని, విదేశీ చర్యల గుర్తింపును అనుమతిస్తుందనీ తెలిపారాయన. అంతేకాకుండా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కోడ్ ఆలస్యాన్ని తగ్గిస్తుందనీ, సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందనీ చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ వివరించారు. కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశ పెట్టిన ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ 2025 బిల్లును స్వాగతించడంతో పాటు మద్దతు తెలిపారు. సంస్కరణలకు మారుపేరు ఎన్‌డియే సర్కార్ అంటూ కొనియాడారు. ఈ బిల్లు ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వంలో భవిష్యత్తు ఆలోచన చేసే ప్రభుత్వానికి ప్రతిబింబమన్నారు.

# పాల కోసం ఏడుస్తోందని బిడ్డను చంపేసింది!

## తిరుపతి జిల్లా ఎన్‌ఆర్ అగ్రహారంలో విషాద ఘటన



మృతి చెందిన పసిబిడ్డ జోషియా

సత్యవేడు, మార్చి 26 ప్రభాత వార్త: తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఎన్‌ఆర్ అగ్రహారం గ్రామంలో ఓ కసాయి తల్లి ఐదు నెలల తన కన్న బిడ్డ జోషియాను గొంతు నులిమి చంపిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఆకలితో తల్లి పాల కోసం ఏడుస్తున్న పాపను బుజ్జగించాల్సిన కన్నతల్లి కోపానికి గురై కర్కసంగా చంపి కాటికి చేర్చింది. మానసిక స్థితి సరిగా లేనటు వంటి హేమావతి నిత్యం అధిక కోపానికి గురైనప్పుడల్లా ఇంట్లో సామాన్లను పగులగొడుతూ పిచ్చి పిచ్చిగా వ్యవహరించేది. ఈసారి అదే కోపంతో ఏడుస్తున్న తన బిడ్డను అతి కిరాతకంగా చంపేసింది. సత్యవేడు సీఐ మురళీనాయుడు ఇచ్చిన సమాచారం మేరకు గురువారం ఉదయం సత్యవేడు మండలం ఎన్‌ఆర్ అగ్రహారం గ్రామంలో అద్దె గదిలో కాపురం ఉంటున్న వెంకటేశులు(32) తన ఐదు నెలల ఆడబిడ్డ జోషియాను తన భార్య, బిడ్డ కన్న తల్లి హేమావతి(28) చంపినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఐ మురళీ నాయుడు, ఎస్ఐ సాయినాథ్‌చౌదరి లావణ్య బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమాచారం ఇవ్వడంతో క్రైమ్ బ్రాంచి ఫోరెన్సిక్ ల్యాబ్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి ఆధారాలు సేకరించారు. ఈ విచారణలో సత్యవేడు మండలం ఎన్‌ఆర్ అగ్రహారం గ్రామంలో వెంకటేశ్వరులు, హేమావతి దంపతులు అద్దె గదుల్లో ఐదు నెలలుగా నివసిస్తున్నారు. వీరికి ఐదు సంవత్సరాల కుమారుడు రుతిక్, ఐదు నెలల జోషియా ఇరువురు పిల్లలు, వీరితో పాటు ఇంట్లో వెంకటేశులు తండ్రి బాలయ్య ఉండేవారు. వివాహమైనప్పటి నుంచి హేమావతికి మానసిక స్థితి సరిగా లేకపోవడంతో నిత్యం కోపానికి గురై ఇంట్లో సామాగ్రిని పగులగొడుతూ ఉండేది. వెంకటేశులు సత్యవేడు పట్టణంలోని ఇటుక తయారీ పరిశ్రమలో సూపర్‌వైజర్‌గా పని చేసేవాడు. తండ్రి బాలయ్య కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం 6 గంటలకు వెంకటేశులు అతని తండ్రి బాలయ్య పని నిమిత్తం వెళ్లారు. పని చేస్తున్న వెంకటేశులకు తన భార్య వద్ద నుంచి ఫోన్ వచ్చింది. ఫోన్‌లో తన భార్య హేమావతి తన కన్న బిడ్డ ఐదు నెలల జోషియా ఏడుస్తుండడంతో కోపానికి గురైన తాను చంపేసినట్లు తెలపడంతో అక్కడికక్కడే ఆవేదనకు గురై కుప్పకూలాడు. వెంటనే ఇంటికి చేరుకుని చూడగా అప్పటికే మరణించిన తన ఐదు నెలల పసిబిడ్డను చూసి కన్నీరు మున్నీరయ్యాడు. తదనంతరం కుటుంబస్తుల సహాయంతో పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తన భార్యపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఐదు నెలల పసికందుకు కన్నతల్లి చంపడంతో బంధువులు, స్థానికులు నిర్ఘాంతానికి గురయ్యారు. రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జోషియా మృతదేహాన్ని సత్యవేడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ హత్య కేసుపై మరింత సమగ్ర విచారణ చేసి హంతకురాలు హేమావతిని కస్టడీకి తీసుకుని కోర్టులో హాజరు పరచనున్నట్లు సిఐ తెలిపారు.

# ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్ఎ అనుమతిపై సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

## రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి సవిత, కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు



అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లా ఆశాదీపం ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఎ అనుమతికి విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్ బాబుకు, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబులు కృతజ్ఞతలు తెలియజేశారు. అమరావతిలో గురువారం వారిద్దరిని వేర్వేరుగా కలుసుకుని జిల్లా ప్రజానీకం తరపున ఎమ్మెల్యేలు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దృష్టికి సమస్య తీవ్రతను తీసుకెళ్లడం, అనంతరం మంత్రి నారా లోకేష్ బాబు పదేపదే పర్యవేక్షణ చేయటం వల్లే అనుమతులు లభించాయని కొనియాడారు. మీరు చేసిన గట్టి ప్రయత్న ఫలితమే ఈ రోజు కరువు పీడిత ప్రాంతాలకు ఆర్డిటి సేవలు కొనసాగించటానికి అవకాశం లభించిందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా లాంటి వెనుకబడిన ప్రాంతంలో ఐదు దశాబ్దాలుగా లక్షలాది మంది పేదల జీవితాల్లో ఈ సంస్థ వెలుగులు నింపుతోందని వివరించారు. ఇది కేవలం ఒక సంస్థ సమస్య కాదని, జిల్లాలోని లక్షలాది మంది నిరుపేదల జీవన విధానంలో ఓ భాగంగా తాము భావిస్తున్నామని వెల్లడించారు. నిబంధనల అడ్డంకి కారణంగా 2021లోనే ఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్ ఆగిపోయినా ఆనాటి వైకాపా పాలకులు ఏమాత్రం ఈ విషయంపై దృష్టి పెట్టలేదని తెలియజేశారు. వారి నిర్లక్ష్యం కారణంగా సేవలు కొనసాగించలేని పరిస్థితి ఆర్డిటి సంస్థకు వచ్చిందని తెలిపారు. అనుమతుల జాప్యం వల్ల సంస్థ ద్వారా అందుతున్న ఉచిత వైద్యం, విద్య, క్రీడా, గ్రామీణ అభివృద్ధి రంగాలు పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందని వివరించారు. ఈ పరిస్థితుల్లో 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొన్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో ఉన్న క్లిష్టమైన ఎఫ్.సి.ఆర్.ఎ నిబంధనలను అధిగమించి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించటానికి తమరు తీసుకొన్న ప్రత్యేక శ్రద్ధ, పట్టుదలను ప్రజలు ఏనాటికి మర్చిపోరన్నారు. అనంతపురం జిల్లా ప్రజల పట్ల, ముఖ్యంగా బలహీన వర్గాల పట్ల మీకున్న అపారమైన ప్రేమకు ఈ విజయం ఒక నిలువుటద్దమని వివరించారు. మీ నాయకత్వంలో జిల్లా మరింత పురోగతి సాధిస్తుందని తామంతా గట్టిగా విశ్వసిస్తున్నామని మరోసారి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడ్డ తరగతుల శాఖ మంత్రి సవితమ్మ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు పాలన

## - ఏది చేస్తారో అదే మేనిఫెస్టోలో పెడతారు - సంక్షేమ పథకాలకు సిఎం పార్టీలు చూడరు

## - చంద్రబాబును విశ్వసించే పెట్టుబడులు - సిఎం సతీమణి నారా భువనేశ్వరి



కుప్పం, మార్చి 26 ప్రభాతవార్త: ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన: సిఎం చంద్రబాబు దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే స్ఫూర్తితో ఎన్టీఆర్ తెదేపాను స్థాపించారన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం తెచ్చారన్నారు. మహిళలకు ఆస్తిహక్కు , రిజర్వేషన్లు కల్పించారన్నారు. తిరుపతిలో పద్మావతి మహిళా వర్సిటీ స్థాపించారని పేర్కొన్నారు. రాష్ట్ర ంలోని ప్రజలకు సంక్షేమ పథకాల అమలుకోసం సిఎం చంద్రబాబు పార్టీలు చూడరని సిఎం సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురం, రామకుప్పం మండలాల్లో పర్యటించారు.శాంతిపురంలో అన్న క్యాంటీన్‌ప్రారంభించారు. గుండిశెట్టిపల్లి, గోవిందపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన ఐటిడిపి నేత రవి, ఆనంద మేస్త్రి కుటుంబాలను పరామర్శించారు. రామకుప్పం, మణీంద్రం గ్రామాల్లో దివంగత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్ కరించారు. రామకుప్పంలో కిలోమీటరు దూరం మేర మండుటెండలో నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. ఈసందర్భంగా రామకుప్పం, బళ్ల గ్రామాల్లో ప్రజలనుద్దేశించి ప్రస ంగించారు. సిఎం చంద్రబాబు ఏది చేస్తారో అదే మేనిఫెస్టోలో పెడతారని ఓట్ల కోసం హామీలు ఇవ్వరని పేర్కొన్నారు. ప్రజలు సిఎం చంద్రబాబు రాష్ట్రంలోని మహిళల కోసం దీపం 2 పథకంతో పాటు స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల అభు ్యన్నతికి చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి తల్లికివందనం పథకం అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ఇప్పటికే 230 అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. మరో 70 అన్న క్యాంటీన్లు కూడా ప్రారంభిస్తారని గ్రామాల్లో కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు.

**పేదలకు టిడ్కో, పక్కా ఇళ్లు:** రాష్ట్రంలో అరు ్హలైన పేదలకు టిడ్కో ఇళ్లతో పాటు పక్కా ఇళ్లను కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తుందని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబు విశ్వసించే పెట్టుబడులు వస్తున్నాయనా ్నరు. వైజాగ్‌కు అమెరికాలోని గూగుల్ సంస్థను లక్ష కోట్ల పెట్టుబడులతో తీసుకువచ్చారన్నారు. అదేవిధంగా అనకాపల్లి జిల్లాకు ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ పరిశ్రమ సైతం వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రజల కోసం సిఎం చంద్రబాబు నిరంతరం ఆలోచన చేస్తుంటారని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టును సైతం తీసుకువచ్చారన్నారు.

రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా చూడాలని సిఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో మరో ముగ్గురు జిల్లా బహిష్కరణ

## శాంతిభద్రతలకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు: కలెక్టర్ ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్

కర్నూలు, మార్చి 26, ప్రభాతవార్త: జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై జిల్లా బహిష్కరణ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు. కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు మండలం పి.రుద్రవరం గ్రామానికి చెందిన మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు, కుర్వ మధు అలియాస్ పుందుకూర మధు, మిట్టగేరి కుర్వ మధుసూధన్ అలియాస్ మధు అనే ముగ్గురిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, గతంలో తీవ్రమైన నేరాలు, ముఖ్యంగా హత్య కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే అవకాశం ఉన్నందున చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే వీరు పలు కేసుల్లో నిందితులుగా ఉండి, అనేకసార్లు రిమాండ్‌కు వెళ్లినా ప్రవర్తనలో మార్పు రాలేదని అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రతిపాదనల మేరకు క్రిమినల్ రికార్డులను సమగ్రంగా పరిశీలించి జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు చెడు నడత కలిగిన 8 మందిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

**ఆ 8 మంది వివరాలు:** వడ్డే రామాంజనేయులు పటాన్ ఇమ్రాన్ ఖాన్ వడ్డే తులసి కుమార్ వడ్డే రేవంత్ కుమార్ వడ్డే శివ కుమార్ మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు కుర్వ మధు అలియాస్ పుందుకూర మధు మిట్టగేరి కుర్వ మధుసూధన్ అలియాస్ మధు జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. అరాచక చర్యలకు పాల్పడే వారిపై జిల్లా బహిష్కరణతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు సహకరించాలని సూచించారు.

# అపహరించాడు... అంతమొందించాడు!

## - ఏడేళ్ల చిన్నారిని చిదిమేసిన కిరాతకుడు - అనంతపురం జిల్లా యాడికిలో ఘటన



హత్యకు గురైన ముక్కుపచ్చలారని వేంచంద్ర(7)



కుందనకోట గుట్టల్లో నుంచి వేంచంద్ర మృతదేహాన్ని తెస్తున్న బంధువులు



నిందితుడు సర్వేష్

తాడిపత్రి, మార్చి 26 ప్రభాతవార్త: మానవత్వం మంటగలిసిన ఆ మానవ మృగాన్ని చూసి అడవి మృగాలు కూడా సిగ్గుతో తల దించుకుంటాయి. అభం శుభం తెలియని ఏడేళ్ల చిన్నారిని అపహరించి, కొండగుట్టల్లోకి ఎత్తుకెళ్లి, రాళ్లతో కొట్టి చంపి తన కిరాతకత్వాన్ని చాటుకున్న ఓ కిరాతకుని ఉదంతం అనంతపురం జిల్లా యాడికి మండలం కోనుప్పలపాడులో గురువారం వెలుగు చూసింది. సినీ ఫక్కీలో జరిగిన చిన్నారి అపహరణ..హత్య స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు కోనుప్పలపాడు గ్రామానికి చెందిన గోవిందుకు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు వేంచంద్ర ఉన్నారు. వేంచంద్ర యాడికిలోని వాగ్ధేవి ఉన్నత పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. పెద్దకూతురు లలిత గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న నిట్టూరుకు చెందిన సర్వేష్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ నేపథ్యంలో బుధవారం సర్వేష్ ముఖానికి ముసుగు వేసుకొని ద్విచక్ర వాహనంలో వచ్చి కోనుప్పలపాడులో వేంచంద్ర పాఠశాల నుంచి వచ్చే బస్సు కోసం వేచి చూస్తున్నాడు. ఈ దృశ్యం కోనుప్పలపాడులో సిగరెట్, శీతలపానీయం తీసుకున్న ఓ దుకాణంలోని సిసి కెమెరాలో రికార్డు కావడం విశేషం. పాఠశాల బస్సు దిగగానే వేంచంద్రకు డబ్బులిచ్చి కురుకురేలు తీసుకొని వచ్చి తన ద్విచక్ర వాహనం ఎక్కమనడంతో బావే కదా అనే నమ్మకంతో సర్వేష్ క్రూరత్వం తెలియక వాహనం ఎక్కాడు. బస్సు పోయినా తన కుమారుడు ఇంటికి రాకపోయే సరికి చిన్నారి తల్లి కాంతమ్మ ఆరా తీసింది. అక్కడే ఉన్న చిన్నారులు ముసుగేసుకున్న వ్యక్తి వాహనంలో ఎక్కి వెళ్లాడని చెప్పారు. అనుమానమొచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. చిన్నారి అపహరణ విషయం దావానంలా జిల్లా అంతటా వ్యాపించింది. ఎస్పీ జగదీష్ పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తీవ్ర గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు విచారిస్తున్న గ్రామస్థుల గుంపులో ఏమీ తెలియని అమాయకుని మాదిరిగా తన బావ మరిది కనిపించలేదని జనంతో పాటు ఫిర్యాదు చేశాడు. అనుమానం వచ్చిన పోలీసులు సర్వేష్‌ను తమ వాహనంలో ఎక్కించుకొని గాలింపు చర్యలు చేపట్టారు.

### కుందనకోట చుట్టూ కలకలం..!

పోలీసులు చేపట్టిన గాలింపు చర్యల్లో భాగంగా కుందనకోటలో నిందితుడు వాడిన, సిసి పుటేజిలో కనిపించిన ద్విచక్రవాహనం లభ్యమైంది. సర్వేష్‌ను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని తమదైన శైలిలో విచారణ చేపట్టిన పోలీసులు చిన్నారి వేంచంద్ర ఆచూకీ చూపమని కుందనకోట పరిసర ప్రాంతానికి తీసుకొని వెళ్లారు. చీకటి పడటం, పోలీసులు కొద్దిగా అప్రమత్తతగా లేకపోవడంతో సర్వేష్ జారవిడుచుకొని పారిపోయాడు. పోలీసులు ఒకవైపు చిన్నారి ఆచూకీ కోసం, మరోవైపు నిందితుడిగా భావిస్తున్న సర్వేష్ కోసం మరింత ముమ్మరంగా గాలించారు. సర్వేష్ అటు తిరిగి ఇటు తిరిగి స్వగ్రామమైన నిట్టూరుకు చేరుకొని అతని చిన్నాన్న ఇంటిలో సేద తీరుతుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. సర్వేష్‌ను తీసుకొని తిరిగి కుందనకోట కొండగుట్టలోకి తీసుకొని పోయి చిన్నారి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి నిందితుడు చూపించిన ప్రాంతానికి వెళ్లగా రాళ్ల మధ్యన విగత జీవిగా పడి ఉన్న వేంచంద్ర కనిపించాడు. దీంతో పోలీసులు, చిన్నారి కుటుంబ సభ్యులు, బంధువులు హతాశులయ్యారు. రాళ్లను తొలగించి, మృతదేహాన్ని వెలికి తీసి కొండ మీద నుంచి బయటకి తెచ్చేలోగా వందలాది మంది జనం అక్కడికి చేరుకున్నారు. నిందితుడిని అక్కడికక్కడే కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున జనం కేకలు వేశారు. జనాన్ని అదుపు చేయడానికి పెద్ద ఎత్తున పోలీసులు సంఘటనా స్థలంలో మొహరించారు. అక్కడి నుంచి చిన్నారి మృతదేహాన్ని తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడని సమాచారం.

### చిన్నారి హత్యకు కారణమేంటి..?

తమకిష్టం లేకపోయినా తమ కూతురినిచ్చి అతనితో వివాహం జరిపించామని, కట్నం కింద ఇవ్వాల్సిన బంగారు కూడా తీసుకొని వెళ్లమని ఇటీవల పండుగకు తమ ఇంటికి వచ్చిన అల్లుడుతో చెప్పామని చిన్నారి తల్లి కాంతమ్మ మీడియాతో చెప్పింది. ఇటీవల పండుగకు వచ్చిన తన బావ సర్వేష్ పళ్లెంలోని మాంసాహారంలో తన కుమారుడు వేంచంద్ర వేలు పెట్టాడని మా పెద్ద కూతురైన తన భార్యతో చాలా నీచంగా మాట్లాడాడని ఆమె తెలిపింది. మా కుటుంబ సభ్యులందరినీ చంపేస్తానని తెలిసిన వారితో వ్యాఖ్యానించినట్లు మా చెవిన పడిందని, నా కొడుకును వాడు ఎలా చంపాడో పోలీసులు కూడా అతన్ని అలా చంపాలని ఆమె డిమాండ్ చేశారు.





# ఆ తల్లికి ఏ కష్టమొచ్చిందో

## - ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య యత్నం

## - నలుగురి పరిస్థితి విషమం

## కడప జిల్లా ప్రొద్దుటూరులో విషాదం

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 26, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు పట్టణంలోని ఈశ్వర్‌నగర్‌లో గురువారం ముగ్గురు పిల్లలకు విషమిచ్చి అనంతరం తల్లి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. ఈశ్వర్‌రెడ్డినగర్‌లో నివాసం ఉంటున్న భువనేశ్వరి తన ముగ్గురు పిల్లలు అయిన సుష్మ(13), నికిత(11), గణ(9)లతో పాటు తన అత్త అయిన తిరుపతమ్మతో కలిసి జీవిస్తున్నారు. ఏడాది కిందట తన భర్త అయిన వెంకట కృష్ణ పిల్లలను, భార్యను వదిలి వెళ్లిపోవడం జరిగింది. అయితే అత్త అయిన తిరుపతమ్మ తన కోడలు భువనేశ్వరిపై అనుమానంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చేవని ఈ నేపథ్యంలో భువనేశ్వరి మనస్తాపం చెంది స్కూలు నుంచి వచ్చిన ముగ్గురు పిల్లలకు కూల్ డ్రింక్‌లో పురుగుల మందు కలిపి ఇచ్చి అనంతరం ఆమె సేవించడం జరిగింది. మధ్యాహ్నం పూలు విక్రయించుకొని వచ్చిన తన అత్త తిరుపతమ్మ అపస్మార స్థితిలో ఉన్న ముగ్గురిని స్థానికుల సాయంతో ఆసుపత్రికి తరలించారు. పరిస్థిత విషమించడంతో కడప రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

27-03pg10exHMNWJQECBV 12 ONG_27-03pg10exHMNWJQECBV.qxd 26/Mar/26 11:52 PM Page 1



# అపుడు కలిసికట్టుగా ఇపుడు విడివిడిగా

# ఐపిఎల్ ట్రోఫీ ఎత్తేదెవరు?

ఆట



కాసుల క్రికెట్ ఐపీఎల్ జాతరకు మరో 36 గంటల్లో తెరలేవనుంది. పది జట్లు పోటీపడుతున్న ఐపీఎల్ 2026 క్రికెట్ అభిమానులకు పండగే.ఆటగాళ్లు క్రికెట్ ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించడానికి సిద్ధమయ్యారు. ఈ వేసవంతా సిక్స్‌లు, ఫోర్ల వర్షంలో తడిసి ముద్దవనున్నారు.ఈ ఐపీఎల్‌ను వేదికగా చేసుకుని ఎవరికి వారు టీమిండియాలోకి దూసుకురావాలని ఉవ్విళ్లూరుతున్నారు. అయితే టీమిండియాకు టీ20 ప్రపంచకప్ అందించిన వీరులు ఇక్క చెప్పక్కర్లేదు. ఇటీవలే ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో మెరుపులతో క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించిన టీమిండియా వీరులు... ఈ ఐపీఎల్‌లో మరోమారు కనువిందు చేసేందుకు రెడీ అయ్యారు. అయితే ఒక్క జట్టుగా ఉన్న ఆటగాళ్లు... ఈ ఐపీఎల్‌లో తలా ఓ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఏ జట్టుకు ఎడ్జ్ ఉంటుందన్న ఉత్కంఠ నెలకొంది.

(వార్త క్రీడా విభాగం)

టీమిండియాను ప్రపంచ విజేతగా నిలిపిన 15 మంది ఆటగాళ్లు ఐపీఎల్‌లోనూ అదే జోరు కొనసాగించడానికి రెడీయ్యారు. ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసి భారత్‌ను మరోసారి విశ్వవిజేతగా నిలిపారు. ఆ విజయోత్సాహం ఇంకా తగ్గకముందే, సరిగ్గా మూడు వారాల వ్యవధిలోనే ఐపీఎల్ సందడి మొదలుకాబోతోంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య పోరుతో ఐపీఎల్ 2026కు తెరలేవనుంది.

### ముంబై జట్టులో నలుగురు

భారత్‌ను ఛాంపియన్‌గా నిలిపిన మన ప్రపంచ విజేతలు ఈసారి ఐపీఎల్‌లో ఏ జట్టు తరఫున ఆడుతున్నారన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. భారత ఆటగాళ్లలో దాదాపు అందరూ తమ పాత జట్లకే పరిమితమయ్యారు. ముంబై ఇండియన్స్ తరపున కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ, జస్ప్రీత్ బుమ్రా తమ సత్తా చాటనున్నారు. టీమిండియాకు కెప్టెన్‌గా గ్రాండ్ విక్టరీ అందించిన సూర్యకుమార్ యాదవ్ ఈసారి ప్లేయర్‌గా, అందునా హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో బరిలోకి దిగుతున్నాడు. ఈ విధంగా తుది జట్టులోని 11 మందిలో నలుగురు ముంబై ఇండియన్స్‌లోనే ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో మెరుపులు మెరిపించిన తిలక్ వర్మ, సూపర్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, యార్కర్ల కింగ్ జస్ప్రీత్ బుమ్రా ముంబై ఇండియన్స్ జట్టులో కీలక ఆటగాళ్లు. టీమిండియా తరహాలో ముంబై ఇండియన్స్‌కు ఆరో ఐపీఎల్ ట్రోఫీ అందించాలని ఉవ్విళ్లూరుతున్నారు.

### సీఎస్‌కేలో సంజూ ప్లస్

మరో హాట్ ఫేవరేట్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో సంజూ శాంసన్‌తో పాటు శివం దూబే ఉన్నారు. నాకౌట్ మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా దుమ్ము రేపిన సంజూ శామ్సన్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అతని నుంచి మెరుపు ఆరంభాలను సీఎస్‌కే అభిమానులు ఆశిస్తున్నారు. సూపర్ ఫామ్‌లో ఉన్న సంజూ శాంసన్‌ను కట్టడి చేయడానికి అన్ని జట్లు ఇప్పటికే ప్లాన్స్‌లో తలమునకలయ్యాయి. ఇక మ్యాచ్ ఫినిషర్ శివందూబే అదే జోరు ఐపీఎల్‌లో కొనసాగిస్తే చెన్నైకు తిరుగుండదు. డెత్ ఓవర్లలో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలే.

### అభిషేక్, ఇషాన్ రైజింగ్

ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే టీమిండియా డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ ఆజట్టుకు ప్రధాన బలంగా మారనున్నారు. ఫైనల్ మ్యాచ్‌తో అభిషేక్ శర్మ టచ్‌లోకి రావడం సన్ రైజర్స్‌కు బూస్టింగ్. తొలి బంతి నుంచే బ్యాట్ ఝుళిపించ గలిగే అభిషేక్ క్రీజ్‌లో ఉన్నంతసేపు పరుగుల తుఫానే. ఇక ఇషాన్ కూడా సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ ఇద్దరితో సన్ రైజర్స్ టాప్ ఆర్డర్ మిగతా జట్లకంటే చాలా పటిష్టంగా ఉంది. సన్ రైజర్స్ టాప్ లేపితేనే మిగతా జట్లకు అవకాశం అనేలాగా ఉంది.

### కేకేఆర్, గుజరాత్‌లో ఇద్దరు

కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున రింకూ సింగ్, వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగుతున్నారు. కేకేఆర్‌కు వైస్ కెప్టెన్‌గానూ ఉన్న రింకూ సింగ్ స్లాగ్ ఓవర్లలో వేగంగా పరుగులు సాధించగల దిట్ట. టాప్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థి స్కోరును కట్టడి చేయగలుగుతారు. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టులో వాషింగ్టన్ సుందర్, మొహమ్మద్ సిరాజ్ ఉన్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ తమ స్పిన్ మ్యాజిక్ చూపించనుండగా, పంజాబ్ కింగ్స్ జట్టులో అర్షదీప్ సింగ్ ఏకైక వరల్డ్ కప్ విజేతగా నిలిచారు.

### టీమ్ మారిన ఒకే ఒక్కడు

టీమిండియాలోని 15 మంది ఆటగాళ్లలో 14 మంది పాత జట్లలోనే కొనసాగుతుండగా... సంజూ సంజూ శాంసన్ మాత్రమే జట్టును మార్చాడు. గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ఆడిన సంజూ ఈసారి చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరడం ఈ సీజన్ లోనే పెద్ద సెన్సేషన్. ఆయన స్థానంలో రవీంద్ర జడేజా, సామ్ కరన్ రాజస్థాన్ రాయల్స్ జట్టులోకి వచ్చారు.

### కెప్టెన్లుగా ముగ్గురు

ఇక టీమిండియాను విజేతగా నిలిపిన జట్టులోని ముగ్గురు వివిధ ఐపీఎల్ జట్లను ముందుండి నడపనున్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, ఇషాన్ కిషన్ ఈసారి ఐపీఎల్‌లో కెప్టెన్లుగా కనిపించనున్నారు. హార్దిక్ పాండ్యా ముంబైఇండియన్స్‌ను నడిపిస్తుండగా, అక్షర్ పటేల్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇక ఇషాన్ కిషన్ విషయానికొస్తే.. సన్‌రైజర్స్ హైదరాబాద్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ గాయం కారణంగా తొలి కొన్ని మ్యాచ్‌లకు దూరం కావడంతో, తాత్కాలిక కెప్టెన్‌గా ఇషాన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ముగ్గురు ప్రపంచ విజేతలు సారథులుగా వ్యవహరించడం ఈ సీజన్ కు మరింత వన్నె తెచ్చింది.

ఐపీఎల్ 2026 తొలి మ్యాచ్‌లోనే ఇద్దరు వరల్డ్ కప్ హీరోలు తలపడబోతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ మైదానంలోకి దిగనున్నారు. మరో వైపు ఆర్సీబీ తరపున విరాట్ కోహ్లీ కూడా మైదానంలో ఉండటంతో తొలి రోజే ఫ్యాన్స్‌కు ఫుల్ ఎంటర్ టైన్‌మెంట్ ఖాయం. ప్రపంచ ఛాంపియన్ల మధ్య జరిగే ఈ లీగ్ పోరుపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## పూర్తి షెడ్యూల్ ఆగయా

ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించి పూర్తిస్థాయి షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. ఇంతకుముందు తొలి దశలో కేవలం 20 మ్యాచులకు మాత్రమే వేదికలు, తేదీలను ఖరారు చేయగా... ఇప్పుడు రెండో దశలో 50 మ్యాచులకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీంతో మొత్తం 70 లీగ్ మ్యాచులకూ షెడ్యూల్ ప్రకటించినట్లైంది. అయితే, ప్లే ఆఫ్స్ వేదికలను ఇంకా ఖరారు చేయలేదు. మార్చి 28 నుంచి మే 24 వరకూ జరగనున్న లీగ్ స్టేజ్ మ్యాచ్‌ల వివరాలను ప్రకటించింది. బెంగళూరు వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్‌తో 19వ ఎడిషన్ ప్రారంభం కానుంది. లీగ్ స్టేజ్ కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌తో ముగియనుంది. ఈ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికల తేదీలను దృష్టిలో ఉంచుకొని ఐపీఎల్ షెడ్యూల్‌ను రెండు దశల్లో విడుదల చేశారు. కాగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండో విడత ప్రకటించిన షెడ్యూల్‌లో 10 మ్యాచ్‌లు ఆడనుంది. తొలి విడత నాలుగు మ్యాచ్‌లతో కలుపుకొని సన్‌రైజర్స్ ఈ సీజన్ లీగ్ దశ మొత్తంలో 14 మ్యాచ్‌లు ఆడుతుంది.

క్యాచుల విషయంపై ఇప్పటికే పది జట్ల సారథులకు బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. క్లాజ్ 33.3 ప్రకారం బంతిపై ఫీల్డర్‌కు పూర్తి నియంత్రణ వచ్చినట్లు అంపైర్లు భావిస్తేనే ఔట్ ఇవ్వడం జరుగుతుందని బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకోసం గత టీ20 ప్రపంచ కప్‌లో కాస్త చర్చకు దారితీసిన క్యాచుల వీడియోలను ప్రదర్శించింది.



## టీమిండియా హోం షెడ్యూల్ ఖరారు

**ముంబై:** 202627 సీజన్‌కు సంబంధించి టీమిండియా హోం షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. ఈ సీజన్‌లో వెస్టిండీస్, శ్రీలంక, జింబాబ్వే, ఆస్ట్రేలియా జట్లు భారత్‌లో పర్యటించనున్నాయి.17వేదికల్లో మొత్తం 9 వన్డేలు, 8టీ20లు, 5టెస్ట్‌లు జరుగుతాయి. ఈ సీజన్ సెప్టెంబర్ 27న వెస్టిండీస్ పర్యటనతో మొదలవుతుంది. మూడు వన్డేలు త్రివేండ్రం, గౌహతి, న్యూ చండీగఢ్‌లో...5 టీ20లు లక్నో, రాంచీ, ఇండోర్, హైదరాబాద్, బెంగళూరులో జరుగుతాయి. డిసెంబర్‌లో శ్రీలంక జట్టు భారత్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటలో మూడు వన్డేలు ఢిల్లీ, బెంగళూరు, అహ్మదాబాద్‌లో జరుగనుండగా.. మూడు టీ20లు రాజ్‌కోట్, కటక్, పూణేలో షెడ్యూల్ అయ్యాయి. వచ్చే ఏడాది (2027) జనవరిలో జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు ఉంటాయి. ఇవి కోల్‌కతా, హైదరాబాద్, ముంబైలో జరగుతాయి. ఈ హోం సీజన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన భాగం ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ. ఐదు టెస్టుల ఈ సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టు జనవరిలో భారత్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ 21వ తేదీ నుంచి నాగ్‌పూర్ వేదికగా జరుగుతుంది. తరువాతి మ్యాచ్‌లు చెన్నై, గౌహతి, రాంచీ, అహ్మదాబాద్‌లో జరుగుతాయి.

నెలరోజులకు పైగా టీ20 నప్రపంచకప్ క్రికెట్ అభిమానులను అలరించగా, ఇపుడు రెండు నెలలకు పైగా ఐపీఎల్ క్రికెట్ ఫీవర్ నెలకొంది. ఆతర్వాత హోం సీజన్‌తో టీమిండియా బిజీగా ఉండనుంది.

## భారత్ షూటింగ్‌జట్టులో కైనన్ చెనాయ్

**టాంజియర్ :** మొరాకోలోని టాంజియర్‌లో ప్రారంభమైన షాట్‌గన్ ప్రపంచకప్‌లలో నేడు. స్కీట్ ఈవెంట్‌లో పోటీలు ఆరంభమవుతాయి. భారత్ నుంచి 12 మంది షూటర్లు బరిలోకి దిగుతున్నారు. ఈ టోర్నీతో అంతర్జాతీయ షూటింగ్ సీజన్ ప్రారంభమైనట్లయింది. హైదరాబాద్ షూటర్, రియో ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన కైనన్ చెనాయ్, అతని భార్య రాజేశ్వరి కుమారి వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కలిసి బరిలోకి దిగుతున్నారు. ఈ షూటింగ్ జోడీకి ఇటీవలే వివాహమైంది. 35 ఏళ్ల కైనన్ 2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో టీమ్ ట్రాప్ ఈవెంట్‌లో స్వర్ణం, వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచాడు. 34 ఏళ్ల రాజేశ్వరి 2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో టీమ్ ట్రాప్ ఈవెంట్‌లో రజత పతకం సాధించింది.

**భారత షూటింగ్ జట్టు:** పృథ్వీరాజ్ తొండైమన్, కైనన్ చెనాయ్, భౌనీశ్ మెందిరత్తా, కీర్తి గుప్తా, రాజేశ్వరి,అప్లోవత్ (ట్రాప్). మాన్ సింగ్, జ్యోతిరాదిత్య సింగ్, పరంపాల్ సింగ్, యశస్వి రాథోడ్, దర్శన రాథోడ్, మహేశ్వరి(స్కీట్). కైనన్ చెనాయ్‌-రాజేశ్వరి కుమారి, పృథ్వీరాజ్ తొండైమన్‌-కీర్తి గుప్తా (మిక్స్‌డ్ టీమ్).

## బాస్మతి ఎగుమతులకు వార్ ఎఫెక్ట్



**న్యూఢిల్లీ, మార్చి 26:** పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భారత్ బాస్మతీ రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏటా దేశానికి భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిపెట్టే సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ఈ పరిశ్రమ, ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. యుద్ధం కారణంగా పశ్చిమాసియాకు వెళ్లే సముద్ర మార్గాలు అత్యంత ప్రమాదకరంగా మారడంతో ఎగుమతులు దాదాపుగా నిలిచిపోయాయి. దీంతో సుమారు 10 లక్షల టన్నుల బాస్మతీ బియ్యం భారత ఓడ రేవుల్లోనే పేరుకుపోయింది. దీనికి తోడు, షిప్పింగ్ కంపెనీలు వార్‌రిస్క్ సర్ ఛార్జ్ పేరుతో అదనపు ఛార్జీలు వసూలు చేస్తుండటంతో రవాణా ఖర్చులు రెట్టింపయ్యాయి. ఇది ఎగుమతిదారులపై పెను భారంగా మారింది. మరోవైపు, ఇప్పటికే ఎగుమతి చేసిన సరుకులకు సంబంధించి చెల్లింపులు కూడా ఆగిపోయాయి.ఇరాన్ వంటి దేశాల నుంచి రూ.2 కోట్ల నుంచి రూ.25వేల కోట్ల వరకు బకాయిలు నిలిచిపోయినట్లు అంచనా. అక్కడి బ్యాంకింగ్ వ్యవస్థలు సరిగ్గా పనిచేయకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ పరిణామాల ప్రభావంతో దేశీయ మార్కెట్లలో బాస్మతీ ధర క్వింటాల్‌కు రూ.800 వరకు పడిపోయింది.ఇది పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తోంది. భారత్ నుంచి ఎగుమతయ్యే మొత్తం బాస్మతీలో 70-75 శాతం సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యూఏఈ వంటి దేశాలకే వెళ్తుంది.ఈ అనిశ్చితి ఇలాగే కొనసాగితే, భారత మార్కెట్‌ను పాకిస్థాన్ వంటి పోటీ దేశాలు కైవసం చేసుకునే ప్రమాదం ఉందని ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భారత్ ఆర్థికవృద్ధి 7.6%

### ఓఇసిడి అంచనా



**ముంబయి, మార్చి 26:** ఆర్థికసహకారం అభివృద్ధిసంస్థ (ఓఇసిడి) భారత్ జిడిపి వృద్ధిరేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.6శాతంగా అంచనా వేసింది. 2026-27 సంవత్సరంలో 6.1శాతంగా ఉంటుందని తెలిపింది. సంస్థ తన తాత్కాలిక ఆర్థిక ముఖచిత్ర నివేదికలో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, మానవాళి, ఆర్థిక వ్యయాలు ఈ దేశాలపై విపరీతభారం చూపించాయని అంచనావేసింది. అంతే కాకుండా ప్రపంచ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులను కూడా మార్చివేసిందన్నారు. హర్ముజ్ జలసంధి నిలిపివేయడంతో షిప్‌మెంట్స్ అన్నీ ఆగిపోవడంతో చమురు ఆర్థికవ్యవస్థ దెబ్బతిన్నది.

చమురుధరలు చుక్కలనంటే విధంగా పెరిగిపోయాయి. దీనివల్ల ఇంధనం, ఇతర కీలక ఉత్పత్తులు వస్తువులు అంటే ఎరువులు, రసాయనాలపై భారీ విఘాతం కలిగింది. ఇక అమెరికా సుంకాలు తగ్గింపుతో భారత్ వృద్ధికి కొంత మద్దతు లభించింది. అయితే గ్యాస్ క్రమబద్ధీకరణ లేక తకక్కువ సరఫరా కారణంగా కొంత ఉత్పత్తి కార్యకలాపాలు దెబ్బతిని ఆర్థిక మద్దతు కొంత మందగించిందని ఓఇసిడి అంచనా వేసింది. 2025-26లో 7.6శాతంనుంచి 2026-27లో 6.1శాతం, 2027-28లో 6.4శాతంగా ఉంటుందని అంచనావేసింది. ఆహార, ఇంధన ధరల వల్లనే కొన్ని షాకులు వచ్చాయని అంచనావేసిన ఓయిసిడి అంతర్జాతీయ ముడిచమురు ధరలు కీలక ప్రభావం చూపించాయని వెల్లడించింది. దీనితో ద్రవ్యోల్బణం రెండుశాతం పెరిగి 5.1శాతం, 2026-27లో 4.1 శాతం, 2027-28లో కూడా 4.1శాతంగా ఉంటుందని ఓఇసిడి అంచనావేసింది. ద్రవ్యోల్బణ నియంత్రణకు సెంట్రల్ బ్యాంకు ఎంపిసి విధాన సమీక్ష మార్పులుంటాయని వెల్లడించింది. ఇక ప్రపంచ జిడిపి వృద్ధి 2.9శాతంగా ఉంటుందని 2027 నాటికి 3శాతానికి చేరుకోవచ్చని అంచనావేసింది.

## బ్యాంకులకు వరుస సెలవులు

**ముంబయి, మార్చి 26:** భారత్‌లో అనేక నగరాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాలకు రానున్న కొన్నిరోజుల్లో విఘాతం కలుగుతుంది. రిజర్వుబ్యాంకు విడుదలచేసిన శెలవుల జాబితానుచూస్తే బ్యాంకులు ఈనెల 26,28,29,31 తేదీల్లో శెలవుల్లో ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో ఈనెల 27వ తేదీ కూడా సెలవులో ఉంటాయి. చైత్రనవరాత్రి తొమ్మిదోరోజు ప్రజలు శ్రీరాముడి జయంతిని జరుపుకుంటారు. ఈ రోజుల్లోనే ప్రజలు ర్యాలీలు తీసి దేవాలయాలు దర్శిస్తారు. ఉత్తర భారతంలో ఈరోజు అనేక సంస్థలకు సెలవుగా ప్రకటిస్తారు. ఇక ద్రిక్ పంచాంగం ప్రకారం రామనమిని 26వ తేదీన 27వ తేదీ రెండురోజుల్లోను జరుపుకుంటున్నారు. నవమి తిథి గురువారం 11.48కి ప్రారంభం అయి శుక్రవారం 10.06 గంటలకు ముగుస్తుంది. కొన్నిప్రాంతాల్లో 26వ తేదీ మరికొన్ని ప్రాంతాల్లో 27వ తేదీ జరుపుకుంటున్నారు. వివరాలకు కస్టమర్లు ఆయా బ్యాంకుశాఖలను సంప్రదించాలని చెపుతున్నారు. గుజరాత్, కర్ణాటక, చండీఘర్, రాజస్థాన్, యుపి, బెంగాల్, మహారాష్ట్రజార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో రామనవమి సెలవు 26వ తేదీనే ఉంది. మధ్యప్రదేశ్, ఒడిశా, సిక్కిమ్, తెలంగాణబీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల్లో 27వ తేదీ సెలవుగా ఉంది.ఇక బ్యాంకులకు నాలుగో శనివారం,ఆదివారాలు అంటే 28,29 తేదీల్లో యధావిధిగా సెలవులు వస్తాయి. ఈనెల 31వ తేదీ మంగళ వారం మహావీర్‌జయంతికి సెలవు లున్నాయి. మహావీర్‌జయంతికి 12 రాష్ట్రాల్లో బ్యాంకులు సెలవులు ప్రకటించాయి.

## మెటాలో 700 మందికి ఉద్వాసన



**న్యూఢిల్లీ, మార్చి 26:** కార్పొరేట్ రంగంలోనికి కృత్రిమ మేధ రావడంతో టెక్ రంగంలోని ఉద్యోగులకు లేఆఫ్‌లు విపరీతం గా పెరిగాయి. ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా కూడా 700 మందిని ఉద్యోగాలనుంచి తొలగించింది. ఈ లేఆఫ్‌లకు కొన్ని గంటలముందే టాప్ ఉన్నతాధికారులకు కంపెనీ కొత్త స్టాక్ ఆప్షన్లప్రకటించింది. రియాల్టీ ల్యాబ్స్, సేల్స్, రిక్రూటింగ్, ఫేస్‌బుక్ విబాగాలనుంచి 700 మందికిపైగా ఉద్యోగులకు మెటా ఉద్వాసన చెప్పింది. రియాల్టీ ల్యాబ్స్ డివిజన్‌లోకంపెనీ లేఆఫ్‌లు ఈఏడాదిలో రెండోసారి. ఈ ఏడాదిజనవరిలోకూడా ఈ విభాగంనుంచి 1000 మందికి మెటా లేఆఫ్ ప్రకటించింది. పెట్టుబడులు ఓవైపు పెంచుకుంటూనే ఎఐ కారణంగా ఉద్యోగుల ంఖ్యలోకోతపెడుతోంది.

సుమారుగా 16 వేలమందికి ఈ ఏడాది లే ఆఫ్‌లు ఇవ్వాలని నిర్ణయించింది. లేఆఫ్‌లు ఎదుర్కొన్నవారిలో కొందరికి కంపెనీలోనే ఇతర విబాగాల్లో ఆఫర్‌చేసింది. టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు కొత్తప్రోత్సాహకాలు కల్పించింది. లేఆఫ్‌లప్రకటనకు ఒకరోజు ముందే తమ కీలక ఎగ్జిక్యూటివ్‌లకు కొత్త స్టాక్ ఆప్షన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించింది. సీనియర్ ఉద్యోగులకు వచ్చే ఐదేళ్లలో వేతన పరిహారం సుమారు 921 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.8600 కోట్లు వరకూ పెరుగుతుందని అంచనా. ఎఐ యుగంలో నైపుణ్యాలుకలిగిన ఉద్యోగులు సంస్థను వీడకుండా ఉండేందుకు ఈప్రోత్సాహకాలుప్రకటించింది.

## నీరవ్‌మోడీకి లండన్ హైకోర్టు షాక్

**లండన్, మార్చి 26:** పంజాబ్‌నేషనల్‌బ్యాంకును రూ.14 వేలకోట్ల మేర మోసగించారన్న అభియోగాలపై ప్రస్తుతం లండన్‌కోర్టులో విచారణ ఎదుర్కొంటున్న ఆభరణాల వ్యాపారి నీరవ్‌మోడీకి కోర్టు షాక్ ఇచ్చింది. తనను భారత్‌కు అప్పగించాలన్న పిటిషన్లు, కోర్టు నిర్ణయాలను పునర్విచారణచేయాలని ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను యుకె హైకోర్టు తిరస్కరించింది. వెస్ట్‌మినిస్టర్ కోర్టులో ఆయన దాఖలు చేసిన ఈ పిటిషన్ వాస్తవానికి వచ్చేనెలలో బెంచ్‌మీదికి రావాలి. జస్టిస్ కింగ్స్ బెంచ్ డివిజన్ ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ న్యాయవాది ఈ పిటిషన్‌పై పటిష్టమైన వాదనలు వినిపించారు. అంతేకాకుండా భారత్‌నుంచి వెళ్లిన సిబిఐ టీమ్ కూడా ఆయనకు సహకరించింది.భండారి తీర్పును అనుసరించి తనపై వచ్చిన నేరస్తుల అప్పగింత భారత్‌కు అప్పగింత ఉత్తర్వులపై పునర్విచారణచేయాలని నిందితుడి తరపు న్యాయవాది డిమాండ్‌చేసారు. పిటిషన్‌ను పునఃవిచారణ చేసేందుకు అందుకు తగిన పరిస్థితులు లేవని జడ్జి అభిప్రాయపడ్డారు. పిఎన్బీ కుంభకోణంనుంచి కూడా సిబిఐ 2018 నుంచి నీరవ్‌మోడీని భారత్‌కు రప్పించి విచారించాలని చూస్తోంది. ఇందుకు సంబంధించి 2019లోనే నీరవ్‌ను యుకెలో అరెస్టుచేసారు. అంతకుముందే కోర్టులు ఆయన్ను భారత్‌కు అప్పగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేవని భారత్‌నుంచి వచ్చిన హామీలకు అనుగుణంగా నీరవ్‌ను భారత్‌కు అప్పగించవచ్చని తేల్చి చెప్పింది.

## ఆప్టిమమ్ హెల్త్‌కేర్‌పై ఇన్ఫోసిస్ ఫోకస్




**ముంబయి, మార్చి 26:** హెల్త్‌కేర్ ఐటి, డిజిటల్ వ్యవస్థల్లో కీలకంగా ఉన్న ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటి సంస్థను కొనుగోలుకు ఇన్ఫోసిస్ ఒపనపందం చేసుకుంది. మొత్తం 465 మిలియన్ డాలర్లుగా ఈ కొనుగోలు విలువ ఉంది.అంటే భారత కరెన్సీలో రూ.4376కోట్లకు ఈకంపెనీని ఇన్ఫోసిస్ కొనుగోలుచేయనున్నది.వచ్చే సంవత్సరం తొలిత్రైమాసికంలోనే ఈ డీల్‌ను ముగించేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వపరంగా అనుమతులకోసం దరఖాస్తులుచేసింది. ఆసుపత్రులు, హెల్త్‌కేర్ వ్యవస్థల్లో ఐటి డిజిటల్‌విభాగాలపై ఇన్ఫోసిస్ ఫోకస్ పెంచిందనడానికి ఈ డీల్ ఒక ఉదాహరణగా నిలిచింది. ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటి ప్రత్యేకించి ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు, సలహాలు,అమలు విభాగాల్లో కీలకంగా టెక్నాలజీని వినియోగిస్తుంది. ఇన్ఫోసిస్‌పరంగాప్రస్తుతం క్లౌడ్, ఎఐ, మౌలికవనరుల సాయంతో క్షేత్రస్థాయిలో హెల్త్‌కేర్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని చూస్తోంది. ఇందుకోసం ఇపుడు ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటిని తమ పరంచేసుకుంటే ఆసుపత్రులు, హెల్త్‌కేర్ ఐటి వ్యవస్థల్లో మరింతగా పటిష్టం కావచ్చని ఇన్ఫోసిస్ అంచనా. ప్రత్యేకించి అమెరికా వంటి గ్లోబల్ మార్కెట్లపై ఫోకస్ పెంచే వీలుంటుంది. ఐటి సేవలరంగాల్లో ఇపుడు హేల్త్‌కేర్ విభాగానికి అత్యధిక ప్రాధాన్యత లభిస్తోంది. వృద్ధజనాభా పెరుగుతుండటం, ప్రభుత్వపరంగా వస్తున్న మార్పులతో డిజిటల్ హెల్త్‌రికార్డుల సృష్టివైపు కార్పొరేట్ ఆసుపత్రుల విభాగాలు దృష్టిసారించాయి.




## విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ బైబాక్!

**ముంబయి, మార్చి 26:** కంపెనీలు అనుసరించే బైబాక్ విధానంలో పన్నుల వ్యవస్థ కూడా వచ్చేనెల ఒకటవ తేదీనుంచి మారుతోంది. వాటాదారులకు చేసే చెల్లింపుల్లో ఇకపై పన్నుల్లోకూడా మార్పులున్నాయి. ప్రస్తుతం విప్రో బైబాక్‌కు వస్తోంది. ఇప్పటివరకూ వాటాల బైబాక్‌లలో ఇన్వెస్టర్ల చేతుల్లో డివిడెండ్ ఆదాయంగా పరిగణించేవారు. 35శాతం వరకూ పన్నులు ఉండేవి. అత్యధిక పన్ను శ్లాబ్‌లో ఉండేవారు. ఇపుడు సవరించిన వ్యవస్థల్లో బైబాక్‌లు మూలధన లబ్ధి పన్ను వ్యవస్థలోకి వస్తోంది.

దీనివల్ల 12.5శాతం పన్నురేటుతోపాటు 12శాతం సర్‌ఛార్జి పడుతుంది. బైబాక్ కార్యకలాపాల్లో మందగమనం నెలకొనడంతోనే కేంద్రం ఈ పన్నుల వ్యవస్థ మార్పును తెచినచంది. 2025లో షేర్‌బైబాక్‌లు 79శాతం క్షీణించాయి. అంతకుముందు 2024లో కేవలం 47 మాత్రమే జరిగాయి. వాస్తవానికి ఐటి మేజర్ కంపెనీల్లో ఎలాంటి బైబాక్ కార్యకలాపాలు లేవు. పన్నుల వ్యవస్థలో తెస్తున్న మార్పుల వల్ల కార్పొరేట్ చెల్లింపుల వ్యూహంలో కొంతమేర కీలక మార్పులు తెస్తున్నాయి. భారీ క్యాప్ ఐటి కంపెనీల్లో ఈ షేర్‌బైబాక్ వ్యవస్థ మూలదన కేటాయింపునకు కీలక వనరుగా ఉంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రోలు బైబాక్‌లకు వెళ్లాలని భావించాయి.

ఈ మూడు కంపెనీలు సమిష్టిగా వేలాది కోట్లు వాటాదారులకు గడచిన దశాబ్దకాలంలో చెల్లింపులుచేసాయి. ప్రైమ్‌డేటా గణాంకాల ప్రకారం టిసిఎస్ ఐదు బైబ్యాక్‌లలో రూ.83 వేల కోట్లు, ఇన్ఫోసిస్ ఐదు బైబాక్‌లలో 57,760 కోట్లు, విప్రో ఐదు బైబాక్‌లలో రూ. 45,500 కోట్లు, టెక్ మహీంద్ర రూ.1956 కోట్లు షేర్‌బైబాక్‌కింద చెల్లింపులు చేసాయి. ఇపుడు ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్‌కూడా ఇదే దారిలో వెళుతున్నాయి. విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ బైబాక్ యోచనలో ఉన్నఆయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps